సత్యం, సమర్థత, విశ్వసనీయత

WWW.SAKSHYAM.COM

# సాక్ష్యం

తెలుగు దినపత్రిక

సంపుటి: 17 | సంచిక: 15

పేజీలు: 08 | వెల: రూ.2:00

హైదరాబాద్ | ఆదివారం 11 జనవరి 2026


Published from Hyderabad, Vijayawada.

## ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు

- రోజురోజుకి మరింత దిగజారిన పరిస్థితులు!
- 180 నగరాల్లో నిరసనలు, వందల మంది మృతి!
- ఇంటర్నెట్ నిషేధం, విమానాలు రద్దు!
- ఇరాన్ అటార్నీ జనరల్ హెచ్చరికలు జారీ



టెహ్రాన్,జనవరి10(సాక్ష్యం): ఇరాన్‌లో పరిస్థితులు రోజురోజుకు చేయిజారిపోతున్నాయి. ప్రభుత్వ వ్యతిరేక నిరసనలతో దేశమంతా భగ్గుమంటోంది. మిగతా 3 లో..





## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

అమెరికా విదేశాంగ శాఖ కీలక నిర్ణయం

వాషింగ్టన్,జనవరి 10(సాక్ష్యం): అమెరికా ప్రభుత్వం తాజాగా కీలక నిర్ణయం తీసుకుంది. వీసాల ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజులు పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ తాజాగా వెల్లడించింది. కొత్త రేట్స్ మార్చ్ 1 మిగతా 2 లో..



## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 స్పెషల్ ట్రైన్స్

హైదరాబాద్,జనవరి 10(సాక్ష్యం): ఈ ఏడాది సంక్రాంతి రద్దీ దృష్ట్యా సౌత్ సెంట్రల్ రైల్వే మరిన్ని ప్రత్యేక రైళ్లు నడపనుంది. హైదరాబాద్-విజయవాడ మధ్య మరో 10 సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ వివరాలను మిగతా 2 లో..



## రాష్ట్ర వ్యాప్తంగా చలి పంజా

సింగిల్ డిజిట్ లో ఉష్ణోగ్రతలు నమోదు

14 జిల్లాల్లో అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు

మరో మూడు రోజులు ఇదే పరిస్థితి

హైదరాబాద్,జనవరి10(సాక్ష్యం): తెలంగాణలో చలి తీవ్రత మళ్లీ పెరిగింది. రెండు మూడు రోజులుగా రాత్రి టెంపరేచర్లు సింగిల్ డిజిట్‌లో నమోదవుతున్నాయి. మిగతా 2 లో..



# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

- తెలంగాణలోని ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయండి
- ట్రిపుల్ ఆర్ ప్రాజెక్టును సత్వరం చేపట్టేలా చూడండి
- హైదరాబాద్‌లో ఐఐఎం ఏర్పాటుకు సహకరించండి
- మూసీ రివర్ ఫ్రంట్‌కు ఆర్థిక చేయూతను ఇవ్వండి
- ప్రీ బడ్జెట్ సమావేశంలో కేంద్రానికి భట్టి వినతి
- బడ్జెట్ సన్నాహక సమావేశంలో పాల్గొన్న భట్టి





న్యూఢిల్లీ,జనవరి10(సాక్ష్యం): తెలంగాణలోని ప్రధాన ప్రాజెక్టులకు ఆర్థిక సాయం చేయాలని.. కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కోరారు. శనివారం న్యూఢిల్లీలోని అశోకా హోటల్లో ప్రి బ్జడెట్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి.. ఈ మేరకు కేంద్రమంత్రికి విజ్ఞప్తి చేశారు. బడ్జెట్ ముందస్తు సమావేశంలో భట్టి విక్రమార్క మాట్లాడిన ఆయనతెరాష్ట్రాలతో బడ్జెట్ ముందస్తు సంప్రదింపులు జరుపుతున్న కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మల సీతారామన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఒక దేశం కేంద్ర-రాష్ట్రాల సమన్వయం ద్వారానే పురోగమిస్తుంది. కేంద్ర బ్జడెట్ తయారీలో రాష్ట్రాలను భాగస్వామ్యం చేయడం ముఖ్యమైన చొరవ. ఇది సహకార సమాఖ్య స్ఫూర్తిని బలోపేతం చేస్తుంది. అభివృద్ధి చెందిన భారతదేశం లక్ష్యాన్ని సాధించడంలో సహాయపడుతుందని నమ్ముతున్నానని భట్టి అన్నారు. 2047 నాటికి దేశాన్ని 30 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలనే భారత ప్రభుత్వ లక్ష్యాన్ని అభినందిస్తున్నట్లు వెల్లడించారు. ప్రస్తుతం దేశ మిగతా 2 లో..

# భూభారతి రిజిస్ట్రేషన్‌లో అక్రమాలు

భారీ కుంభకోణానికి పాల్పడుతున్న ముఠా

- స్టాంప్ డ్యూటీ ఆదాయం ప్రైవేటు వ్యక్తుల పరం
- చలాన్లు ఎడిట్ చేసి మోసాలు అక్రమార్కులు
- టెక్నికల్ లోపాలను వాడుకుని కోట్లకు పడగ
- భూభారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై కేసు నమోదు..
- సీఎస్ సహా పలువురికి లోకాయుక్త కీలక ఆదేశాలు





హైదరాబాద్,జనవరి10(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలో సంచలనం సృష్టించిన భూభారతి రిజిస్ట్రేషన్ అక్రమాలపై లోకాయుక్త సీరియస్‌గా స్పందించింది. ఈ కుంభకోణానికి సంబంధించి మీడియాలో వచ్చిన కథనాల ఆధారంగా లోకాయుక్త సుమోటోగా కేసు నమోదు చేసి, సమగ్ర విచారణకు ఆదేశించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (జూ), రెవెన్యూ భూ పరిపాలన శాఖ చీఫ్ కమిషనర్, స్టాంపులు రిజిస్ట్రేషన్ల శాఖ కమిషనర్, ఐజీ, మీ-సేవా కమిషనర్, జనగామ జిల్లా రిజిస్ట్రార్‌లకు నోటీసులు జారీ చేసింది. దీనిపై పూర్తి స్థాయి నివేదిక సమర్పించాలని లోకాయుక్త ఆదేశాలు జారీ చేసింది. ఈ అక్రమాల తీరు పరిశీలిస్తే, మిగతా 2 లో..

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

దగ్గర నుంచి రివాల్వర్‌తో కాల్చిన దుండగులు

న్యూఢిల్లీ,జనవరి 10(సాక్ష్యం): ఒక పక్క బంగ్లాదేశ్ లో హిందువులపై దాడులతో ఆందోళన వ్యక్తమవుతుంటే.. ఇప్పుడు పాకిస్తాన్ లో కూడా హిందువును మిగతా 3 లో..

## మంత్రి, ఐఏఎస్ ప్రేమాయణం అంటూ ప్రచారం

- సివిల్ సర్వీస్ అధికారుల సంఘం తీవ్ర ఆగ్రహం
- న్యాయపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరిక
- వారి కుటుంబాలు ఎంతగా బాధపడతాయో తెలియదా
- కొడుకు చనిపోవడంతోనే నేను సగం చచ్చిపోయా
- మీడియా కథనాలపై మంత్రి కోమటిరెడ్డి అసహనం



హైదరాబాద్,జనవరి10(సాక్ష్యం): తెలంగాణ రాజకీయాల్లో, అధికార వర్గాల్లో తీవ్ర దుమారం రేపుతున్న ఓ టీవీ వార్తా కథనంపై అటు ఐఏఎస్ అధికారుల సంఘం, ఇటు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తీవ్రంగా స్పందించారు. ఒక రాష్ట్ర మంత్రికి , ఒక మహిళా ఐఏఎస్ అధికారికి మధ్య ప్రేమాయణం సాగుతోందంటూ ప్రముఖ వార్తా సంస్థ ప్రసారం చేసిన కథనంపై తెలంగాణ ఐఏఎస్ అధికారుల సంఘం తీవ్రస్థాయిలో మండిపడింది. ఈ మేరకు సంఘం ఒక బహిరంగ లేఖను విడుదల చేస్తూ, సదరు వార్తా సంస్థ యాజమాన్యం తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేసింది. ఎంతో కష్టపడి సివిల్ సర్వీసెస్‌కు మిగతా 3 లో..

## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

- హైదరాబాద- విజయవాడ మధ్య వాహనాలు బారులు
- ప్రత్యామ్నాయ రూట్లలో వెల్లాలని పోలీసుల సూచన
- సికింద్రాబాద్‌లో సంక్రాంతి పండగ రద్దీ



హైదరాబాద్,జనవరి10(సాక్ష్యం): సంక్రాంతి పండగకు సొంతూళ్లకు వెళ్లేవారితో హైదరాబాద్-విజయవాడ హైవేపై వాహనాల రద్దీ పెరిగింది. వరుసగా రెండో రోజు శనివారం ఉదయం హైవేపై దారి పొడవునా వాహనాలు బారులు తీరాయి. చౌటుప్పల్, పంతంగి టోల్ ఎ÷-లాజా వద్ద వాహనాల రద్దీ పెరిగింది. మరోవైపు వాహనదారులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లాలని పోలీసులు సూచిస్తున్నారు. భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవాలని.. గుంటూరు, ఒంగోలు వైపు వెళ్లేవారు సాగర్ హైవే మీదుగా వెళ్లాలని సూచించారు. సంక్రాంతి సెలవులు ప్రారంభం కావడంతో ఎంజీబీఎస్, జేబీఎస్‌లో రద్దీ పెరిగింది. దిల్‌సుఖ్‌నగర్, ఎల్బీనగర్, ఉప్పల్, మిగతా 3 లో..



వైద్యులు సామాజిక బాధ్యత

# మరవ వద్దు

సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలి

ఫెలోస్ ఇండియా కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్,జనవరి10(సాక్ష్యం): ప్రజలు, సమాజంపై వైద్యులు తమ బాధ్యతను ఎప్పటికీ మరచిపోవద్దని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వైద్యులు సాంకేతిక పరిజ్ఞానాన్ని అప్‌గ్రేడ్ చేసుకోవాలని.. అయితే, ప్రజల నాడి పట్టుకోవడం మరిచిపోవద్దని సీఎం సూచించారు. హైదరాబాద్ హెచ్ఐసీసీలో ఇంటర్నేషనల్ కార్డియాలజీ రీసెర్చ్ అండ్ ట్రైనింగ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఫెలోస్ ఇండియా కార్యక్రమానికి సీఎం రేవంత్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మిగతా 3 లో..

## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

- చరిత్ర పాఠాల నుంచి ప్రేరణ పొందాలి
- మన స్వాతంత్ర్య యోధుల ధీరత్వం పుణికి పుచ్చుకోవాలి
- వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్‌లో అజిత్ ధోవల్



న్యూఢిల్లీ,జనవరి 10(సాక్ష్యం): మన దేశ చరిత్ర నుంచి పాఠాలు నేర్చుకోవాలని యువతకు జాతీయ భద్రతా సలహాదారు అజిత్ దబోల్ సూచించారు. ప్రతీకారం మంచిది కాదని.. దానిని ప్రేరణ శక్తిగా మార్చుకోవాలని పిలుపునిచ్చారు. మిగతా 3 లో..



## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

హైదరాబాద్,జనవరి 10(సాక్ష్యం) :రానున్న మున్సిపల్ ఎన్నికల్లో పట్టణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి బుద్ధి చెప్పడం ఖాయమని భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్ ఏ ముఖం పెట్టుకొని ఓట్లు అడుగుతుందన్నారు. రానున్న పురపాలక ఎన్నికల్లో ప్రజలు కాంగ్రెస్ పార్టీకి మిగతా 2 లో..

# సంపాదకీయం

## పాశర్లపూడి నుంచి నేటిదాకా..!

గోదావరి పరవళ్లు, పచ్చటి ప్రకృతి అందాలతో అలరారే కోనసీమలో చమురు, సహజవాయు నిక్షేపాల అన్వేషణకు కొన్ని దశాబ్దాల క్రితం ఒఎన్‌జిసి అడుగుపెట్టింది. అప్పటి నుంచి ఆ ప్రాంత ప్రజలు నిప్పుల కొలిమిని గుండెలపై మోస్తున్నారు. పొలాల్లో, ఇళ్లమధ్య, కాళ్ల కింద ఆయిల్, గ్యాస్ పైపులైన్లతో భయం భయంగా బతుకీడుస్తున్నారు. ముప్పై ఏళ్ల క్రితం 1995 జనవరిలో ఎగసిన పాసర్లపూడి బ్లోఅవుట్‌ను అదుపు చేయడానికి 65 రోజులు పట్టింది. ఇది ప్రపంచంలోనే అతిపెద్ద రెండవ బ్లోఅవుట్. ఆరు వేల కుటుంబాలు సహాయ శిబిరాలలో తలదాచుకోవాల్సి వచ్చింది. పంట నష్టం, పర్యావరణ నష్టం అపారం. అంతకుముందు 1993లో కొమరాడలో 28 రోజులు, 1997లో దేవరపల్లిలో రెండు రోజులు, 2020లో ఉప్పూడిలో మూడు రోజులు బ్లోఅవుట్‌లు కొనసాగాయి. ఉప్పూడి విస్ఫోటనానికి కోల్‌కతాకు చెందిన పిఎఫ్‌హెచ్ అనే ప్రైవేటు సంస్థ డ్రిల్లింగ్ కారణమని తేల్చారు. 2014 జూన్ 27న మామిడికుదురు మండలం నగరంలో గెయిల్‌కు చెందిన మెయిన్ పైప్‌లైన్ నుంచి గ్యాస్ లీకై 22 మంది చనిపోయారు. కాలం చెల్లిన పైప్‌లైన్లు, పరికరాలు, నిర్వహణాలోపం, ప్రైవేటు దోపిడీ వలన తరచు ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ప్రమాదాలు జరిగినప్పుడు హడావిడి పడటం కాకుండా శాశ్వత భద్రతా చర్యలు చేపట్టడం ఉత్తమం. కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం, ఒఎన్‌జిసి, ఇత్యాది వ్యవస్థలు ఆ పని చేసి ప్రజలకు ప్రమాదాల భయాల నుంచి విముక్తి కల్పించాలి. 1995లో చెలరేగిన పాశర్లపూడి బ్లో అవుట్ మరిచిపోలేని చేదు జ్ఞాపకంగా నిలిచి పోయింది. దాని గురించి ఇప్పుడు ప్రస్తావనకు వచ్చినా కోనసీమ వాసులు ఉలిక్కిపడుతుంటారు. ఈ ఘటన జరిగి 26ఏళ్లు పూర్తయ్యాయి. ఈ తరానికి ఆనాటి ఘటన తెలియకపోవచ్చు. సాంకేతికత పెద్దగా అందుబాటులో లేని ఆ సమయంలో దానిని ఆర్పేందుకు నానా యాతన పడ్డారు. ఇప్పుడు మరో మ్లో ఔట్ కడా ఆర్పడానికి వారమైనా చల్లారలేదు. అది1995 సంవత్సరం.. జనవరి నెల.. 8 తారీఖు. ఆకుపచ్చటి దుప్పటి పరుచుకున్నట్లు కనిపించే తూర్పుగోదావరి జిల్లా కోనసీమలోని మామిడికుదురు మండలం పాశర్లపూడి గ్రామం అది. ప్రజలంతా ఉదయాన్నే నిద్రలేచి ఎవరి పనుల్లో వారు నిమగ్నమై ఉన్నారు. అంతే ఒక్కసారిగా సంభవించిన భారీ శబ్దంతో అందరూ ఉలిక్కిపడ్డారు. ఆ శబ్దం ఏంటా అనే తేరుకునేలోగానే ఆకాశాన్ని తాకుతున్నట్లుగా ఓ మంట పైకెగసింది. వెంటనే సైరన్ మోగడంతో చుట్టుపక్కల ప్రాంతాల ప్రజలు భయంతో వణికిపోయారు. చమురు అన్వేషణలో భాగంగా పాశర్లపూడి 19సెక్టార్ వద్ద ఓఎన్‌జీసీ సంస్థ జరుపుతున్న డ్రిల్లింగ్ పనుల్లో జరిగిన పొరపాటు వల్ల గ్యాస్ బయటికి లీకై మంటలు అంటుకున్నాయి. అంత మంట తాకిడికి సమీపంలోని కొబ్బరిచెట్లన్నీ క్షణాల్లోనే మాడి మసైపోయాయి. అప్పటివరకు చిన్న గ్యాస్ లీకులే చూసిన కోనసీమ ప్రజలు ఈ భయానక దృశ్యాన్ని చూసి అల్లాడిపోయారు. బ్లో అవుట్ నుంచి వచ్చే వేడి వల్ల చుట్టుపక్కల ప్రాంతాల్లోని చెట్లన్నీ క్రమంగా చనిపోయి మోడులుగా మిగిలాయి. రాత్రివేళ్లలో కొన్ని కిలోమీటర్ల వరకు పరిధి వరకు ఈ మంట కనిపించేది. ఈ బ్లో అవుట్ ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బ్లో అవుట్‌గా రికార్డులకెక్కింది. ఆనాడు దేశంలోనే ఎందరో నిపుణులు బ్లో అవుట్‌ను ఆర్పేందుకు ప్రయత్నించి విఫలమయ్యారు. ఎన్నో ప్రయత్నాల తర్వాత విదేశాలకు చెందిన కొందరు నిపుణులు సహకారంతో 65 రోజుల తర్వాత బ్లో అవుట్‌ను ఆర్పగలిగారు. జనవరి 8న సంభవించిన ఈ బ్లో అవుట్ మార్చి 15న అదుపులోకి రావడంతో ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఈ దృశ్యాన్ని చూసేందుకు గోదావరి జిల్లా వాసులతో పాటు ఇతర జిల్లాలు, వేరే రాష్ట్రాల నుంచి కూడా ప్రజలు తండోపతండాలు తరలివచ్చేశారు. దీంతో రెండు నెలల పాటు పాశర్లపూడి పేరు దేశవ్యాప్తంగా మార్మోగుతూనే ఉంది. తాజాగా కోనసీమ జిల్లా మలికిపురం మండలం ఇసుమండలో ఆయిల్ అండ్ నేచురల్ గ్యాస్ కార్పొరేషన్ బావిలో సోమవారం సంభవించిన బ్లోఅవుట్ కోనసీమ వాసులతోపాటు యావత్ రాష్ట్రాన్ని కలవరపాటుకు గురి చేసింది. ప్రాణనష్టం లేకపోవడం పెద్ద ఊరట అయినా ఆర్పడం మా÷-తరం సవాల్‌గా మారింది. బ్లోఅవుట్ ఉధృతి తగ్గినప్పటికీ మూడు రోజులైనా కొనసాగుతుండటం ఆందోళన కలిగిస్తుంది. మంటలను అరికట్టేందుకు చర్యలు చేపట్టిన ఒఎన్‌జిసి అధికారులు, పూర్తిగా అదుపుకావడానికి మరికొన్ని రోజులు పడుతుందని చెబుతున్నారు. సాంకేతికత అందుబాటులోకి వచ్చినా ఇది మాత్రం అందకుండా పోతోంది. గ్యాస్, క్రూడ్ ఆయిల్ 30 మీటర్ల ఎత్తుకు ఉబికొచ్చి భారీ పేలుడు సంభవించి మంటలు వ్యాపించాయి. ప్రస్తుతం 10-15 మీటర్ల ఎత్తు వరకు మంటలు ఎగసిపడుతున్నాయి. అందువల్ల పూర్తిగా పరిస్థితి అదుపులోకి వచ్చే వరకు కోనసీమ వాసుల కంటిపై నిద్ర ఉండదు. బ్లోఅవుట్ భయానికి మూడు గ్రామాల ప్రజలు బతుకుజీవుడా అని సురక్షిత ప్రాంతాలకు పరుగులు తీశారు. విస్ఫోటనం ధాటికి వందలాది కొబ్బరి చెట్లు, వరి నారుమళ్లు, ఇతర పంటలకు భారీ నష్టం వాటిల్లింది. బాధితులకు సముచిత స్థాయిలో నష్ట పరిహారం చెల్లించాలి. ఒఎన్‌జిసి 2,600 మీటర్ల లోతు వరకు ఆయిల్, గ్యాస్ నిక్షేపాలను వెలికి తీస్తుంది. తాజాగా ప్రమాదం జరిగిన మోరీ బావి-5ను ఒఎన్‌జిసి 1993లో డ్రిల్లింగ్ చేసింది. ఈ బావిలో పీడనం అధికంగా ఉండటం వలన మరింత లోతుకు తవ్వకాలు ప్రమాదకరమని భావించి నిలిపేసింది. తిరిగి 2024లో ప్రెజర్ తక్కువుందని చెప్పి గుజరాత్‌కు చెందిన డీప్ అనే ప్రైవేటు సంస్థకు డ్రిల్లింగ్ నిమిత్తం ఒఎన్‌జిసి కాంట్రాక్టుకు ఇచ్చింది. విస్ఫోటనం జరిగిన రోజున 2,600 మీటర్ల లోతులో ఒక లేయర్‌లో ఎక్స్‌ప్లరేషన్‌కు ప్రయత్నించారు. ప్రజల మాన ప్రాణాలు కాపాడాల్సిన రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ సైతం ప్రమాదానికి అసలు కారణాలపై ఇప్పటి వరకు తెలుసుకోలేక పోయారు. ప్రమాదంపై సమగ్ర విచారణ జరిగితేనే నిజాలు బయట పడతాయి. భవిష్యత్తులో ఇటువంటివి పునరావృతం కాకుండా నివారించడానికి ఆస్కారం ఉంటుంది.

## మాజీ ఐపిఎస్ భార్యకు టోకరా

హైదరాబాద్,జనవరి 10(సాక్ష్యం): పెట్టుబడుల పేరుతో మాజీ ఐపీఎస్ అధికారి భార్యకు సైబర్ నేరగాళ్లు వలవేసి, దాదాపు రూ.2.58 కోట్లు కొల్లగొట్టారు.స్టాక్‌మార్కెట్ ట్రేడింగ్‌లో చిట్కాలు చెబుతామంటూ తొలుత వాట్సప్ సందేశం పంపించారు. ఆమెకు అవగాహన లేకపోకవడంతో.. తన భర్త నెంబరును ఆ వాట్సప్ గ్రూప్‌లో యాడ్ చేయించారు. స్టాక్స్‌లో 500శాతం లాభాలు వస్తాయని, ఇది సెబీ సర్టిఫైడ్ వెబ్‌సైట్ అని నమ్మించారు. వాట్సప్‌లో నకిలీ సెబీ సర్టిఫికెట్లు పంపించారు. దీంతో సైబర్ నేరగాళ్ల ప్రకటనలు నమ్మి డిసెంబర్ 24 నుంచి ఈ నెల 5వరకు మాజీ ఐపీఎస్ భార్య లావాదేవీలు నిర్వహించారు. మొత్తం 19 లావాదేవీల్లో రూ.2.58 కోట్లు పెట్టుబడి పెట్టించారు. ఇన్వెస్ట్‌మెంట్ ఆపడంతో మళ్లీ పెట్టుబడి పెట్టాలని ఒత్తిడి చేశారు. పెట్టుబడి పెట్టకుంటే ఇప్పటి వరకు పెట్టిన డబ్బు పోతుందని ఆమెను బెదిరించారు.

# రాష్ట్రాభివృద్ధికి సహకరించండి

మొదటిపేజీ తరువాయి..

జీడీపీలో తెలంగాణ వాటా 5.1 శాతం. మా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మేము తెలంగాణ రైజింగ్ 2047 విజన్‌ను ఆవిష్కరించాము. దీని ద్వారా తెలంగాణను ప్రస్తుతం ఉన్న 200 బిలియన్ డాలర్ల నుండి 2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా మార్చాలని ప్రయత్నిస్తున్నాం. తద్వారా దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. మౌలిక సదుపాయాల కల్పన కోసం తెలంగాణలో పెట్టుబడి రేటును ప్రస్తుత 37 శాతం నుంచి 50 శాతానికి పెంచాల్సి ఉంది. రాష్ట్రాల ద్రవ్య లోటు పరిమితిని ఏడాదికి కనీసం 4 శాతానికి పెంచాలి.రాష్ట్రాలకు ఇస్తున్న 50 ఏళ్ల వడ్డీ లేని రుణాలను గ్రాంట్లుగా మార్చాలని, ఆ సహాయాన్ని రెట్టింపు చేయాలని కోరుతున్నాము. విద్య, ఆరోగ్య రంగాల కోసం సేకరించే వనరులను ఎఫ్‌బిఆర్‌ఎం పరిమితుల నుంచి మినహాయించాలి. తెలంగాణలో ప్రస్తుతం 1000కి పైగా కులాల వారీగా రెసిడెన్షియల్ పాఠశాలలు ఉన్నాయి. మా ప్రభుత్వం 119 నియోజకవర్గాల్లో ఆధునిక వసతులతో కూడిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను ఏర్పాటు చేస్తోంది. ఇక్కడ అన్ని వర్గాల పిల్లలు కలిసి చదువుకుంటారు. అనేక సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రులు, మెడికల్ కాలేజీలను కూడా ఏర్పాటు చేస్తున్నాము. కేంద్రం తన మొత్తం వ్యయంలో 20 శాతం కంటే ఎక్కువ రాష్ట్ర, ఉమ్మడి జాబితా అంశాలపై ఖర్చు చేస్తోంది. ఇందులో 25 శాతం తగ్గించి, ఆ రూ.2.21 లక్షల కోట్లను నేరుగా రాష్ట్రాలకు బదిలీ చేయాలని సూచిస్తున్నాము. ప్రస్తుతం సెస్‌లు, సర్‌ఛార్జీల వాటా కేంద్ర పన్ను రాబడిలో 20 శాతానికి చేరింది. దీని వల్ల 15వ ఆర్థిక సంఘం 41 శాతం పన్ను బదిలీని సిఫార్సు చేసినప్పటికీ.. రాష్ట్రాలకు కేవలం 30 శాతం మాత్రమే అందుతోంది. దాదాపు రూ1,55,000 కోట్ల సర్ ఛార్జీలను మౌలిక సదుపాయాల నిధికి మళ్లించాలి. లేదా వాటిని ప్రాథమిక పన్ను రేట్లలో కలిపి రాష్ట్రాలకు వాటా ఇవ్వాలి. తెలంగాణలో ప్రాంతీయ రింగ్ రోడ్ ప్రాజెక్టును తక్షణమే మంజూరు చేయాలని కోరుతున్నాము. హైదరాబాద్ మెట్రో ఫేజ్ 2: దీనికి సంబంధించి త్వరగా నిర్ణయం తీసుకుని అనుమతులు ఇవ్వాలి. హైదరాబాద్‌లో ఐఐఎంఏర్పాటును ప్రకటించాలి. మిగిలిన జిల్లాల్లో కేంద్రీయ, జవహర్ నవోదయ విద్యాలయాలను ఏర్పాటు చేయాలి. పెద్దపల్లి, వరంగల్, ఆదిలాబాద్, కొత్తగూడెంలో విమానాశ్రయాలను మంజూరు చేయాలి.పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంని జాతీయ ప్రాజెక్టుగా గుర్తించాలి. మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్‌మెంట్ కోసం రూ14,100 కోట్లు, రేడియల్ రోడ్ల కోసం రూ45,000 కోట్లు, హైదరాబాద్ మురుగునీటి పారుదల ప్రణాళిక కోసం రూ17,212 కోట్లు కేటాయించాలన్నారు. సహకార సమాఖ్య స్ఫూర్తితో మా అభ్యర్థనలను సానుకూలంగా పరిశీలిస్తారని ఆశిస్తున్నాము.. అని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క స్పష్టం చేశారు.

# భూభారతి రిజిస్ట్రేషన్‌లో అక్రమాలు




మొదటిపేజీ తరువాయి..

భూభారతి పోర్టల్‌ను అడ్డాగా చేసుకుని ఒక ముఠా భారీ కుంభకోణానికి పాల్పడుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రిజిస్ట్రేషన్ సమయంలో చెల్లించాల్సిన స్టాంప్ డ్యూటీ చార్జీలను ప్రభుత్వానికి చేరకుండా ఈ ముఠా కాజేస్తోంది. థర్డ్ పార్టీ అప్లికేషన్ల సహాయంతో అసలు చలాన్ మొత్తాన్ని ఎడిట్ చేస్తూ, తక్కువ మొత్తాన్ని చూపిస్తూ భారీగా సొమ్ము చేసుకుంటున్నారు. జనగామలో ఒకే రోజు 10 చలాన్లకు సంబంధించి దాదాపు 8,55,577 రూపాయలను (8 లక్షల 55 వేల 5 వందల 77 రూపాయలు) పక్కదారి పట్టించినట్లు ప్రాథమిక విచారణలో తేలింది.ఈ వ్యవహారంపై అనుమానం వచ్చిన ఉన్నతాధికారులు లోతైన విచారణకు ఆదేశించగా, జనగామ తహసిల్దార్ ఫిర్యాదుతో పోలీసులు రంగంలోకి దిగారు. యాదాద్రికి చెందిన ఒక ఇంటర్నెట్ సెంటర్ నిర్వాహకుడు చలాన్లను ఎడిట్ చేసి, పేమెంట్ జరిగినట్లుగా నకిలీ పత్రాలు సృష్టిస్తున్నట్లు గుర్తించారు. అయితే, సాంకేతిక పరిజ్ఞానం ఉన్న సిబ్బంది సహకారం లేకుండా ఈ స్థాయి మోసం సాధ్యం కాదని అధికారులు భావిస్తున్నారు. ఈ క్రమంలో సీసీఎల్ఏ టెక్నికల్ టీమ్ పాత్రపై కూడా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. గత ప్రభుత్వ హయాంలో ప్రవేశపెట్టిన ధరణి స్లాట్ బుకింగ్/రిజిస్ట్రేషన్ సాఫ్ట్‌వేర్‌లో ఉన్న భద్రతా లోపాలను కేటుగాళ్లు ఆసరాగా చేసుకుంటున్నారు. చలాన్ వెరిఫికేషన్ సిస్టమ్ సరిగ్గా పనిచేయకపోవడం వల్ల ఈ అక్రమాలు జరుగుతున్నట్లు భావిస్తున్నారు. తెలంగాణ ప్రభుత్వ ఆదాయానికి గండి: ఇలాంటి అక్రమాల వల్ల రాష్ట్ర ఖజానాకు అందాల్సిన కోట్లాది రూపాయల స్టాంప్ డ్యూటీ ఆదాయం ప్రైవేటు వ్యక్తుల పరమవుతోంది. ఇప్పటికే ధరణి పోర్టల్‌లోని లోపాలపై ప్రస్తుత తెలంగాణ ప్రభుత్వం సమీక్ష నిర్వహిస్తుండగా, ఇప్పుడు భూభారతి అక్రమాలు బయటపడటం రెవెన్యూ శాఖలో కలకలం రేపుతోంది. సర్వే, స్టాంపులు, రెవెన్యూ శాఖలకు సంబంధించి భూముల సమాచారమంతా ఒకేచోట తెలుసుకునేలా మార్చి నాటికి కొత్త భూభారతి పోర్టల్‌ను అందుబాటులోకి తెస్తున్నట్లు ఇటీవల రెవెన్యూశాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఇటీవల ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ, వ్యవసాయేతర, దేవాదాయ, అటవీ, వక్ఫ్ తదితర భూముల వివరాలన్నీ ఈ పోర్టల్‌లో పరిశీలించవచ్చని తెలిపారు. రెవెన్యూ శాఖ అందుబాటులోకి తీసుకురానున్న పూర్తిస్థాయి భూ భారతి పోర్టల్ తెలంగాణ ప్రజలకు ఇక బహుళ ప్రయోజనకారిగా మారబోతుందన్నారు. ఇందుకు సంబంధించిన కార్యాచరణ ఇప్పటికే దాదాపు కొలిక్కి రాగా, కొన్నిరోజులు ప్రయోగాత్మకంగా పరిశీలించనున్నట్లుగా సమాచారం. కొత్త పోర్టల్ అందుబాటులో వచ్చినట్లయితే పలు రకాల సేవలు ఒకే చోట లభ్యం కానున్నాయి. దీనివల్ల ప్రజలకు సమయం ఆదా కానుంది.

## రెండు సంవత్సరాలుగా పట్టణాలను సంక్షోభం నెట్టిన కాంగ్రెస్

మొదటిపేజీ తరువాయి..

గట్టిగా బుద్ధి చెబుతారని.. పట్టణ ప్రాంతాల ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ పైన తీవ్రమైన ఆగ్రహంతో ఉన్నారని కేటీఆర్ అన్నారు. మున్సిపల్ ఎన్నికలకు పార్టీని సన్నద్ధం చేసే కార్యక్రమంలో భాగంగా శనివారం హైదరాబాద్‌లో నిజామాబాద్, ఖమ్మం జిల్లా నేతలతో కేటీఆర్ సన్నాహక సమావేశం నిర్వహించారు. నిజామాబాద్, ఖమ్మం ఉమ్మడి జిల్లాల నేతల సమావేశంలో పార్టీ నేతలకు పురపాలక ఎన్నికలకు సంబంధించిన వివిధ అంశాల పైన కేటీఆర్ దిశా నిర్దేశర చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రెండు సంవత్సరాలుగా ఒక్క రూపాయి కూడా ఏ పట్టణానికి చెల్లించని ఏకైక ప్రభుత్వంగా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం నిలిచిపోతుందన్నారు. కాంగ్రెస్ రెండు సంవత్సరాల పాలనలో పట్టణాల్లో పరిపాలన పూర్తిగా పడకేసిందని పారిశుద్ధ్య నుంచి మొదలుకొని ప్రతి అంశంలో పట్టణ ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. గత ప్రభుత్వం కేటాయించిన అభివృద్ధి కార్యక్రమాలకు మరోసారి శిలాఫలకాలు వేయడం తప్పించి?ఈ కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పని ఒకటి లేదని కేటీఆర్ అన్నారు. గత ప్రభుత్వం ప్రారంభించిన అనేక మౌలిక వసతుల ప్రాజెక్టులు, రోడ్లు, కమ్యూనిటీ హాల్, మోడల్ మార్కెట్ల వంటి ప్రతి ఒక్క కార్యక్రమానికి నిధులు ఆపివేయడంతో అన్ని కార్యక్రమాలు అర్ధాంతరంగా ఆగిపోయాయని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఒకవైపు గ్రామీణ ఆర్థిక వ్యవస్థను వ్యవసాయనం గాని సంక్షోభంలోకి నెడుతూ.. మరోవైపు పట్టణాలను పడుకోబెట్టి ఏ ముఖం పెట్టుకొని కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడుగుతుందన్నారు. ఈ రెండు సంవత్సరాల్లో ఆయా పట్టణాలకు చేసిన అభివృద్ధి కార్యక్రమాలను? ఇచ్చిన నిధులను వివరించి ఓట్లు అడగాలని కాంగ్రెస్ పార్టీ నేతలకు కేటీఆర్ సవాలు చేశారు. మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి పార్టీ తరపున చేసుకోవాల్సిన ఏర్పాట్లను ప్రజల ముందు ఉంచాల్సిన వివిధ అంశాలను కేటీఆర్ ఈ సందర్భంగా పార్టీ నేతలకు తెలియజేశారు. రెండు జిల్లాలకు సంబంధించిన ప్రతి మున్సిపాలిటీలోని క్షేత్రస్థాయి పరిస్థితులపై క్షుణ్ణంగా సమీక్ష నిర్వహించారు. పంచాయతీరాజ్ ఎన్నికల్లో అధికార పార్టీ అరాచకాలను, అధికార దుర్వినియోగాన్ని తట్టుకొని మంచి ఫలితాలు సాధించామని.. ఇదే స్ఫూర్తితో మున్సిపల్ ఎన్నికల్లోనూ మరింత మెరుగైన ఫలితాలు సాధించాలని సూచించారు.జిల్లా పార్టీ అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, పార్టీ సీనియర్ నాయకులు హాజరైన ఈ సమావేశంలో పార్టీ సీనియర్ నేత, శాసనసభ డిప్యూటీ ఎ÷-లోర్ లీడర్ హరీష్ రావు పలు అంశాలపైన నేతలకు దిశా నిర్దేశర చేశారు.

కలిసికట్టుగా సమిష్టిగా కొట్లాడి ఎన్నికల్లో మంచి విజయం సాధించాలని హరీష్ రావు సూచించారు. ఈ సందర్భంగా పురపాలక ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం పైన పలు అంశాలను హరీష్ రావు నేతలకు వివరించారు.ఈ సమావేశాల సందర్భంగా ఆయా జిల్లాల నేతలు క్షేత్రస్థాయిలో ఉన్న పరిస్థితులను పార్టీ సీనియర్ నేతలకు వివరించారు. ప్రభుత్వం పైన క్షేత్రస్థాయిలో తీవ్రమైన వ్యతిరేకత ఉన్నదని పార్టీకి అనుకూల వాతావరణ ఉన్నదని తెలిపారు. మున్సిపల్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ఆయా జిల్లాల ప్రజా ప్రతినిధులు, ముఖ్య నేతలు హాజరయ్యారు.



## హెచ్-1 వీసా ప్రాసెసింగ్ ఫీజులు పెంపు

మొదటిపేజీ తరువాయి..

నుంచి అమల్లోకి వస్తాయని తెలిపింది. హెచ్-1బీ, ఎల్-1 సహా పలు రకాల వీసా దరఖాస్తుల ప్రాసెసింగ్‌ను వేగవంతం చేసేందుకు అమెరికా ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును చార్జ్ చేస్తుంటుంది. హెచ్-1బీ లాంటి వీసాల విషయంలో గతంలో 2,805 డాలర్లుగా ఉన్న ప్రీమియం ఫీజు ప్రస్తుతం 2,965కి పెరిగింది. విదేశీ ఉద్యోగుల వీసా దరఖాస్తు పరిశీలనను వేగవంతం చేసేందుకు అమెరికా సంస్థలు ఈ ఫీజును చెల్లిస్తుంటాయి. ఇక ఎఫ్-1, జే-1వంటి వీసాల ప్రీమియం ఫీజు కూడా 1,965 డాలర్ల నుంచి 2,075 డాలర్లకు పెరిగింది. 2023 జూన్ నుంచి 2025 జూన్ మధ్య కాలంలో పెరిగిన ద్రవ్యోల్బణాన్ని పరిగణనలోకి తీసుకుని ప్రీమియం ప్రాసెసింగ్ ఫీజును పెంచినట్టు పౌరసత్వ, వలస సేవల శాఖ పేర్కొంది. జాబ్స్ మారే వారు, వీసాలను రెన్యూవల్ చేసుకునే విదేశస్తులపై ఈ పెంపు భారం పడనుంది. ఫీజు పెంపుతో వచ్చే అదనపు నిధులతో తమ కార్యకలాపాలను మరింత సరళతరం చేసేందుకు వినియోగిస్తామని ప్రభుత్వం తెలిపింది. వీసా దరఖాస్తుల బ్యాక్‌లాగ్స్ తగ్గడంతో పాటు వీసా దరఖాస్తుల పరిశీలన ఇతర సేవలు మరింత వేగవంతం అవుతాయని చెప్పింది. వీసా సేవలకు పెరుగుతున్న డిమాండ్‌కు అనుగుణంగా ధరలు సరిదిద్దడమే తమ లక్ష్యమని కూడా వెల్లడించింది. వలసల కట్టడికి ఇప్పటికే అమెరికా ప్రభుత్వం వివిధ మార్గాలను అనుసరిస్తున్న నేపథ్యంలో ఈ పరిణామం ప్రాధాన్యం సంతరించుకుంది. వీసా నిబంధనలు ఉల్లంఘిస్తే చిక్కులు తప్పవని ఇటీవల భారతీయ ఎంబసీ ఎక్స్ వేదికగా హెచ్చరించిన విషయం తెలిసిందే.

## రాష్ట్ర వ్యాప్తంగా చలి పంజా

మొదటిపేజీ తరువాయి..

రాత్రి14 జిల్లాల్లో సింగిల్ డిజిట్ టెంపరేచర్లు నమోదయ్యాయి. అత్యల్పంగా సంగారెడ్డి జిల్లా కోహీర్ లో 5.6 డిగ్రీల టెంపరేచర్ రికార్డయింది. అటు ఆసిఫాబాద్ జిల్లా గిన్నెదారిలో 6 డిగ్రీలు, హైదారాబాద్ నజఖ లో 7.4 డిగ్రీల చొప్పున కనిష్ట ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. మరో ఏడు జిల్లాల్లో 9 ఉంచి 9.8 డిగ్రీల మధ్య రాత్రి ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. ఇంకో 19 జిల్లాల్లో 10 నుంచి 12.4 డిగ్రీల మధ్య రికార్డయ్యాయి. ఇందులో 12 జిల్లాల్లో 10 డిగ్రీల రేంజ్‌లోనే టెంపరేచర్లు నమోదయ్యాయి. మరో రెండు రోజుల పాటు చలి తీవ్రత మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణశాఖ హెచ్చరించింది. సంక్రాంతి వరకు చలి తీవ్రత కొనసాగుతుందని, ఉదయం, సాయంత్రం వేళల్లో పొగమంచు ప్రభావం కొనసాగుతుందని వాతావరణ కేంద్రం తెలిపింది.టెంపరేచర్ హఠాత్తుగా వచ్చిన మార్పుల వల్ల ప్రజల రోగనిరోధక శక్తి క్రమేపి తగ్గిపోతుంది. దీనివల్ల అంటువ్యాధులు వేగంగా వ్యాప్తి చెందుతున్నాయి. ముఖ్యంగా జలుబు, దగ్గు, గొంతు నొప్పి, ఆస్తమా వంటి సమస్యలు ఉన్నవారికి ఈ వింటర్ అత్యంత క్లిష్టంగా మారిందనే చెప్పాలి. గాలి ద్వారా వ్యాపించే వైరస్‌లు చల్లని వాతావరణంలో ఎక్కువ కాలం జీవించి ఉండటం వల్ల ఫ్లూ జ్వరాలు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయి. ముఖ్యంగా చిన్న పిల్లలు, వృద్ధులు ఈ వాతావరణంలో మార్పులు కారణంగా త్వరగా అస్వస్థతకు గురవుతున్నారు.

## సంక్రాంతి రద్దీకి మరిన్ని రైళ్లు

మొదటిపేజీ తరువాయి..

దక్షిణ మధ్య రైల్వే కొంచెంసేపటి క్రితం ప్రకటించింది. చైర్ కార్, జనరల్ బోగీలతో నడిచే ప్రత్యేక రైళ్లను ఏర్పాటు చేసినట్లు తెలిపింది. చైర్ కార్ బోగీల్లో ముందస్తు రిజర్వేషన్ చేసుకునే సదుపాయం కల్పించారు. రిజర్వేషన్ చేసుకోని వారి కోసం రైలులో సగానికి పైగా జనరల్ బోగీల ఏర్పాటు చేయడం విశేషం. పండగకు ముందు, తర్వాతి రోజుల్లో ఈ ప్రత్యేక రైళ్లు వివిధ మార్గాల్లో రాకపోకలు సాగిస్తాయి. ఈనెల 11, 12, 13, 18, 19 తేదీల్లో ఉదయం 6.10 గంటలకు హైదరాబాద్ నుంచి విజయవాడకు సంక్రాంతి ప్రత్యేక రైళ్లు ఈనెల 10, 11, 12, 17, 19 తేదీల్లో మధ్యాహ్నం 2.40 గంటలకు విజయవాడ నుంచి సంక్రాంతి పండుగ వేళ ఇప్పటికే నడుస్తున్న 150కిపైగా అదనపు ట్రైన్స్‌కు ఇవి అదనం. అయితే, ఇవాళ ప్రకటించిన ప్రత్యేక రైలు .. కేవలం విజయవాడ వరకు మాత్రమే నడుపుతున్నారు. ఇప్పటికే నడుస్తున్న సంక్రాంతి స్పెషల్ ట్రైన్స్ మాత్రం నర్సాపురం, కాకినాడ, శ్రీకాకుళం, విజయనగరం, విశాఖ, మచిలీపట్నం, నాందేడ్ వరకూ నడుస్తున్నాయి.ప్రత్యేక రైళ్ల నిర్వహణ విషయంలోనూ దక్షిణ మధ్య రైల్వే శాఖ జాగ్రత్తలు తీసుకుంది. చాలా ట్రైన్స్‌ను చర్లపల్లి నుంచి బయల్దేరేలా షెడ్యూల్ చేసింది. దీంతో పునర్నిర్మాణంలో ఉన్న సికింద్రాబాద్ రైల్వే స్టేషన్‌పై భారం పడకుండా జాగ్రత్త పడింది. ఒక్క చర్లపల్లి రైల్వేస్టేషన్ నుంచే కాకుండా కొన్ని రైళ్లు బేగంపేట్, హైటెక్ సిటీ, లింగంపల్లి నుంచీ ఎక్కేలా ఎ÷-లాన్ చేసింది. ఇదిలా ఉంటే, సంక్రాంతి పండుగను ఆనందంగా తమ సొంత ఊర్లలో జరుపుకునేందుకు నగరవాసులు భారీ సంఖ్యలో పల్లెలకు క్యూకడుతున్నారు. దీంతో టోల్ ఎ÷-లాజాలు, విజయవాడ వైపు వెళ్లే రోడ్లు ట్రాఫిక్ తో కిటకిటలాడుతున్నాయి.ఎవరైనా ఈ సిరప్ నియోగిస్తుంటే తక్షణమే నిలిపేయాలని టీజీసీఏ సూచనలు చేసింది.

## ఆత్మ విశ్వాసమే విజయానికి సోపానం

మొదటిపేజీ తరువాయి..

కేవలం మన సరిహద్దుల వద్దే కాకుండా.. దేశంపై గతంలో జరిగిన అణచివేతకు ప్రతీకారం తీర్చుకోవాలని అన్నారు. ఇందుకోసం దేశ సైనిక, ఆర్థిక, సామాజిక భద్రతను బలోపేతం చేసుకోవాల్సి ఉంటుందన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా పోరాడిన మహాత్మాగాంధీ, సుభాష్ చంద్రబోస్, భగత్ సింగ్ వంటి స్వాతంత్ర్య సమరయోధుల ధీరత్వాన్ని పుణికి పుచ్చుకోవాలన్నారు. చరిత్రలో ఇతర దేశాలు మనపై దాడులు చేసి ఆలయాలు, గ్రామాలను ధ్వంసం చేసినప్పటికీ మన పూర్వీకులు మాత్రం ఏ దేశ ప్రజలకూ ఎటువంటి హాని చేయలేదని అజిత్ డోభాల్ పేర్కొన్నారు. వారి నుంచి పాఠాలు నేర్చుకొని మనం కూడా ఇతరులను ఇబ్బందిపెట్టకుండా ప్రగతిశీల సమాజం వైపు అడుగులు వేయాలని సూచించారు. ఏ దేశమైనా అభివృద్ధి బాటలో నడవాలంటే సరైన నాయకత్వం అవసరమని పేర్కొన్నారు. ఢిల్లీలో శనివారంనాడు జరిగిన 'వికసిత్ భారత్ యంగ్ లీడర్స్ డైలాగ్' కార్యక్రమంలో యువతను ఉద్దేశించి అజిత్ డోభాల్ మాట్లాడారు. నాయకత్వం గొప్పదనాన్ని తెలుపుతూ.. 'ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు భయపడను.. కానీ సింహం నేతృత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతాను' అని ఫ్రాన్స్ చక్రవర్తి నెపోలియన్ అన్న మాటలను గుర్తు చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో భారత్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. కేవలం పదేళ్లలో ఎన్డీఏ ప్రభుత్వం అన్ని రంగాల్లో దేశాన్ని ముందుకు నడిపిందన్నారు. మరికొన్నేళ్లలో భారత్ అభివృద్ధి చెందిన దేశాల వరుసలో నిలుస్తుందని విశ్వాసం వ్యక్తంచేశారు. దేశాభివృద్ధి, ప్రజల సంక్షేమం వంటి విషయాల్లో ప్రధాని మోదీ నిబద్ధత, కృషి, నాయకత్వ భావాలు, అంకితభావం అందరికీ స్ఫూర్తిదాయకమన్నారు. మీరు అదృష్టవంతులు, ఇండిపెండెంట్ ఇండియాలో మీరు పుట్టారు. భారతదేశం వలసవాదుల గుప్పిట్లో ఉన్నప్పుడు నేను పుట్టాను' అని 81 ఏళ్ల డోభాల్ అన్నారు. దేశవ్యాప్తంగా 3,000 మంది యువ ప్రతినిధులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. భగత్‌సింగ్‌ను ఉరి తీశారని, సుభాష్ చంద్రబోస్ తన జీవితాంతం కష్టపడ్డారని, స్వాతంత్ర్య సముపార్జన కోసం మహాత్మాగాంధీ సత్యాగ్రహం చేశారని డోభాల్ అన్నారు. ప్రపంచంలో జరిగిన దాడులు, యుద్ధాలకు కొన్ని దేశాలు తమ ఇష్టారీతిగా బలప్రయోగానికి దిగడమే కారణమని అన్నారు. 'మీరు శక్తిమంతులైతేనే స్వేచ్ఛగా మనగలుగుతారు. ఆత్మవిశ్వాసం లేకుండా ఎంత శక్తి ఉన్నా, ఆయుధ సంపత్తి ఉన్నా వృథా. అలాంటి గొప్ప నాయకులు మనకు ఉండటం మనం చేసుకున్న అదృష్టం' అని డోభాల్ అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేరును నేరుగా ప్రస్తావించకుండా.. ఆయన పట్టుదల, అంకితభావం, క్రమశిక్షణ మన అందరికీ స్ఫూర్తి అని డోభాల్ అన్నారు. నాయకత్వం గొప్పతనాన్ని వివరిస్తూ నెపోలియన్ అన్న మాటలను ఆయన గుర్తుచేశారు. ఒక గొర్రె నేతృత్వంలోని వెయ్యి సింహాలకు కూడా తాను భయపడనని, కానీ ఒక సింహం నాయకత్వంలోని వెయ్యి గొర్రెలకు భయపడతానని నెపోలియన్ చెప్పేవారని అన్నారు. మనది ప్రగతిశీల సమాజమని, మనం ఇతరుల నాగరికత, ఆలయాలపై దాడులు చేయమని అన్నారు. భారతదేశంపై గతంలో జరిగిన దాడులను ప్రస్తావిస్తూ, ఈ దాడుల్లో లెక్కకుమించి ప్రజలు ప్రాణాలు కోల్పోయారని, వేలాది ఆలయాలు ధ్వంసమయ్యాయని, గ్రామాలను దోచుకున్నారనీ, మన నాగరికతను అణిచివేశారని అన్నారు. చరిత్ర మనకు సవాళ్లు విసురుతోందన్నారు. అయితే ఇందుకు తగిన్న ÷ర్ ఇవాళ్టి యువతలో ఉందన్నారు. ప్రతీకారం అనేది మంచి పదం కానప్పటికీ, అది శక్తిమంతమైనదని అన్నారు. దేశం కోసం మనం ప్రతీకారం తీర్చుకోవాలి, అందుకోసం విలువలతో కూడిన సమున్నత భారతదేశాన్ని పునర్నిర్మించుకోవాలని దిశానిర్దేశం చేశారు.

## పాక్‌లోనూ హిందూ యువకుడి హత్య

మొదటిపేజీ తరువాయి..

కాల్చి చంపారు. గతవారం పాకిస్తాన్ లో కైలాష్ కోహ్లి (25) అనే యువకుడిని దుండగులు అతి సమీపంనుంచి కాల్చి చంపారు. ఈ ఘటన పాకిస్తాన్లోని, సింధ్ ప్రావిన్స్, బదిన్ జిల్లా తల్హార్ తహసిల్ పరిధిలో జనవరి 4న జరిగింది. పోలీసులు, మీడియా కథనం ప్రకారం.. హిందువైన కైలాష్ స్థానికంగా వ్యవసాయం చేస్తూ ఉండేవాడు. అతడు సామాజిక ఉద్యమాల్లో చురుగ్గా ఉండేవాడు. అక్కడి హిందువులపై జరుగుతున్న అన్యాయాన్ని ప్రశ్నిస్తూ.. గళమెత్తేవాడు. దీంతో అతడికి స్థానిక నాయకుడిగా గుర్తింపు ఉంది. ఈ క్రమంలోనే అతడిని ఈ నెల 4న గుర్తు తెలియని వ్యక్తులు అతి సమీపం నుంచి కాల్చి చంపారు. బుల్లెట్లు అతడి ఛాతీలో దిగడంతో కైలాష్ అక్కడికక్కడే మరణించాడు. అతడి హత్య జరిగినప్పటి నుంచి అక్కడి హిందువుల్లో ఆగ్రహం కట్టలు తెంచుకుంది. ఇటీవల మరింత ఉధృతంగా ఆందోళన చేస్తున్నారు. బదిన్ ప్రాంతంలోని రోడ్లను ఆందోళనకారుల బ్లాక్ చేశారు.

## వరుసగా రెండోరోజూ పెరిగిన రద్దీ

మొదటిపేజీ తరువాయి..

తార్నాక కూడళ్లు సందడిగా మారాయి. రద్దీకి అనుగుణంగా ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడుపుతోంది. మరోవైపు రైల్వేస్టేషన్లలో కూడా రద్దీ పెరిగింది. ప్రతి ఆదివారం చౌటుప్పల్‌లో సంత జరుగుతుంది. ఆ రోజు చౌటుప్పల్‌లో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతుంది. ఈ ట్రాఫిక్ బాధలు తప్పాలంటే ఇలా కొత్త మార్గాల్లో వెళ్లడం ఉత్తమం అని పోలీసులు సూచించారు. శుక్రవారం సాయంత్రం నుంచే హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ మొదలైంది. వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడకుండా పోలీసులు పటిష్ఠ చర్యలు చేపడుతున్నారు. హైవేపై వెళ్లే వాహనాలకు అంతరాయం కలగకుండా యాదాద్రి భువనగిరి జిల్లా చౌటుప్పల్ పట్టణంలో నారాయణపురం రోడ్డును పోలీసులు మూసివేశారు. వాహనదారులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు చేపట్టినట్లు టోల్‌ప్లాజా నిర్వాహకులు తెలిపారు. సాధారణంగా దిల్‌సుఖ్‌నగర్ నుంచి చౌటుప్పల్‌కు ఒక గంటలో చేరుకోవచ్చు కానీ.. నిరుడు 'భోగి'



ముందు రోజు 3 నుంచి 4 గంటల సమయం పట్టింది. అంతకు 2 రోజుల ముందు కూడా చాలా సమయం పట్టింది. శనివారం నుంచి సంక్రాంతి సెలవులు ప్రారంభమవుతుండటంతో హైదరాబాద్–విజయవాడ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ భారీగా పెరిగింది. మరోవైపు జాతీయ రహదారిపై అండర్‌పాస్ వంతెన, సర్వీసు రోడ్డు పనులు నడుస్తున్నాయి. ఈ నేపథ్యంలో హైదరాబాద్ నుంచి సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే ప్రయాణికులు ట్రాఫిక్‌లో చిక్కుకొని ఇబ్బందులు పడే బదులు ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లడం మేలని పోలీసులు సూచిస్తున్నారు. హైదరాబాద్ నుంచి గుంటూరు, మాచర్ల, అద్దంకి, ఒంగోలు, నెల్లూరు వైపు వెళ్లే ప్రయాణికులు నార్కట్‌పల్లి వరకు వెళ్లి అద్దంకి జాతీయ రహదారిపై నుంచి వెళ్తుంటారు. వీరు విజయవాడ హైవే మీదుగా వస్తే హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్, చౌటుప్పల్, పంతంగి టోల్‌ఎ÷–లాజా వద్ద రద్దీలో చిక్కుకొనే అవకాశం ఉంటుంది. పదుల కిలోమీటర్లు దూరం పెరిగినా హైదరాబాద్–నాగార్జునసాగర్ హైవే మీదుగా వెళ్తే ప్రయాణం సాఫీగా సాగిపోతుంది. ఓఆర్ఆర్ మీదుగా వెళ్లాలనుకునేవారు బొంగుళూరు గేట్ వద్ద ఎగ్జిట్ తీసుకొని.. నాగార్జునసాగర్ హైవేపైకి వెళ్తే సరిపోతుంది. ఖమ్మం, విజయవాడ వైపు వెళ్లే ప్రయాణికులు భువనగిరి, రామన్నపేట మీదుగా చిట్యాలకు చేరుకోవచ్చు. నార్కట్‌పల్లి దాటితే వీరికి ట్రాఫిక్ తిప్పలు తప్పినట్లే. హైదరాబాద్ నుంచి భువనగిరి వైపు వెళ్లేందుకు ఓఆర్ఆర్ పైకి వెళ్లి ఘట్‌కేసర్‌లో ఎగ్జిట్ తీసుకొని.. వరంగల్ హైవేలోకి ప్రవేశించొచ్చు. సికింద్రాబాద్, తార్నాక, ఉప్పల్ మీదుగా కూడా నేరుగా భువనగిరికి చేరుకోవచ్చు. సంక్రాంతి పండుగ నేపథ్యంలో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ప్రయాణికులతో కోలాహలంగా మారింది. సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వారి సంఖ్య పెరగడంతో రైల్వే స్టేషన్ ప్రాంగణమంతా ప్రయాణికులతో కిటకిటలాడుతోంది. దీంతో రైల్వే అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేసి ప్రయాణికులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకుంటున్నారు. పెద్ద సంఖ్యలో ప్రయాణికులు రైళ్ల ద్వారా స్వగ్రామాలకు బయలుదేరారు. సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పునర్నిర్మాణ పనులు జరుగుతున్న ప్పటికీ.. ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు రైల్వే అధికారులు తెలిపారు. విద్యా సంస్థలకు సెలవులు ప్రకటించడంతో విద్యార్థులు, మహిళలు, చిన్నారులు పండుగ జరుపుకొనేందుకు పల్లెబాట పట్టారు. అలాగే బస్టాండ్‌లో కూడా రద్దీ కనిపించింది. బస్సుల కోసం సామాన్యులు పరుగులు తీసారు.

### వైద్యులు సామాజిక బాధ్యత

# మరవ వద్దు

మొదటిపేజీ తరువాయి..

గుండె జబ్బులను నివారించే మిషన్‌లో అందరూ భాగస్వాములు కావాలన్నారు. ప్రజారోగ్య సంరక్షణకు రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తెలిపారు. ప్రభుత్వ పాలసీలు మెరుగుపరచడానికి వైద్యులతో కలిసి పనిచేసేందుకు సిద్ధమని.. సూచనలు ఇవ్వాలని సీఎం పేర్కొన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు.. వైద్యులు స్వచ్ఛందంగా సీపీఆర్ నేర్పిస్తే చాలా మంది ప్రాణాలు కాపాడగలరని సీఎం అభిప్రాయపడ్డారు. తాను వైద్యుడిని కాకపోయినప్పటికీ.. సామాజిక రుగ్మతలకు చికిత్స చేసే డాక్టర్‌నని సీఎం వ్యాఖ్యానించారు. ప్రజల ప్రాణాలను కాపాడేందుకు ప్రభుత్వం, వైద్యులు కలిసి పనిచేద్దామని సీఎం అన్నారు. నాణ్యమైన ఆరోగ్య సంరక్షణ కోసం అందరూ కృషి చేయాలని కోరారు. లైఫ్ సైన్సెస్, ఫార్మా, హెల్త్ కేర్ అనుబంధ రంగాల్లో ఆవిష్కరణల కేంద్రంగా హైదరాబాద్ వేగంగా అభివృద్ధి చెందుతోందన్నారు. ఆరోగ్య సంరక్షణలో ప్రపంచంలోనే అత్యుత్తమంగా తెలంగాణ ఉండాలని సీఎం ఆకాంక్షించారు.

# ఉద్యోగులకు ప్రమాద బీమా

హైదరాబాద్,జనవరి 10(సాక్ష్యం): తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ ఉద్యోగుల కుటుంబాల్లో వెలుగులు నింపేలా రాష్ట్ర ప్రభుత్వం ఒక భారీ నిర్ణయాన్ని ప్రకటించింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం, ప్రభుత్వ ఉద్యోగులందరికీ రూ. 1.02 కోట్ల ప్రమాద బీమా సౌకర్యాన్ని అందుబాటులోకి తీసుకువస్తోంది. ఈ నిర్ణయం వల్ల రాష్ట్రవ్యాప్తంగా సుమారు 5.14 లక్షల మంది ప్రభుత్వ ఉద్యోగులకు , వారి కుటుంబాలకు నేరుగా ప్రయోజనం చేకూరనుంది. ఒక ప్రకటనలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు ఈ కీలక వివరాలను వెల్లడించారు. ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ , అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటికీ చేరవేసే క్రమంలో రాత్రింబవళ్లు శ్రమిస్తున్న ఉద్యోగులను ప్రభుత్వం తమ కుటుంబ సభ్యులుగా భావిస్తుందని, అందుకే వారి భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు. ఈ భారీ బీమా పథకాన్ని అమలు చేసేందుకు రాష్ట్రంలోని ప్రముఖ బ్యాంకర్లతో ప్రభుత్వం ఇప్పటికే విస్తృతస్థాయిలో సంప్రదింపులు జరిపిందని, ప్రక్రియ దాదాపు ముగింపు దశకు చేరుకుందని డిప్యూటీ సీఎం వివరించారు. రాష్ట్రం ఎన్ని ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ, ఉద్యోగుల సంక్షేమమే ధ్యేయంగా గత ప్రభుత్వం వదిలివెళ్లిన బకాయిలను సైతం ప్రతి నెలా క్రమం తప్పకుండా దశలవారీగా విడుదల చేస్తున్నామని ఆయన గుర్తు చేశారు. ఉద్యోగుల ప్రయోజనాల పట్ల ప్రభుత్వానికి ఉన్న చిత్తశుద్ధికి ఈ ప్రమాద బీమా పథకమే నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. కేవలం నిర్ణయాలు తీసుకోవడమే కాకుండా, వాటిని అమలు చేయడంలో ప్రభుత్వం చూపుతున్న వేగం ఉద్యోగ వర్గాల్లో హర్షాన్ని కలిగిస్తోంది. గతంలోనే సింగరేణి, ట్రాన్స్‌కో, జెన్కో, ఎస్పీడీసీఎల్ , ఎన్పీడీసీఎల్ వంటి కీలక సంస్థల్లో పనిచేస్తున్న ఉద్యోగులకు కోటి రూపాయలకు పైగా ప్రమాద బీమాను ప్రభుత్వం విజయవంతంగా అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ చొరవతో ఇప్పటికే సింగరేణిలో పనిచేస్తున్న 38,000 మంది రెగ్యులర్ ఉద్యోగులతో పాటు, విద్యుత్ సంస్థల్లోని 71,387 మంది ఉద్యోగులకు రక్షణ కవచం లభించింది.

# ఇరాన్‌లో ప్రభుత్వ వ్యతిరేక ఆందోళనలు

మొదటిపేజీ తరువాయి..

దీంతో దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ సేవలు నిలిపివేశారు. కనీసం టెలిఫోన్ కాల్స్ చేసుకుని మాట్లాడే పరిస్థితి కూడా లేదు. కాల్స్‌పై కూడ నిషేధం విధించారు. అసోసియేటెడ్ ప్రెస్ నివేదిక ప్రకారం, గత నెలలో ప్రారంభమైన ఈ ప్రదర్శనల్లో ఇప్పటివరకు కనీసం వందల మంది మరణించారు. ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనలపై శుక్రవారం ప్రభుత్వ మీడియా కీలక ప్రకటన చేసింది. హింసను ప్రేరేపించినందుకు అమెరికా , ఇజ్రాయెల్ ఉగ్రవాద ఏజెంట్లుగా ఆరోపించింది. సుప్రీం లీడర్ అయతుల్లా అలీ ఖమేనీ అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌ను తీవ్రంగా విమర్శిస్తూ, ఆయన ఓ అహంకారి అని అభివర్ణించారు. ఆయన చేతులు ఇరానియన్ల రక్తం మరకలతో నిండి ఉన్నాయని ఆరోపించారు. ఇరాన్‌లో డిసెంబర్ 28, 2025న టెహ్రాన్‌లోని రెండు మార్కెట్‌లలో ప్రారంభమైన ఈ ప్రదర్శనలు దేశమంతా వ్యాపిస్తున్నాయి. ద్రవ్యోల్బణం, రియాల్ పడిపోవడాన్ని వ్యతిరేకిస్తూ దేశవ్యాప్త ఉద్యమంగా మారాయి, ఖమేనీ నేతృత్వంలోని ప్రభుత్వంపై అసంతృప్తి నానాటికి పెరుగుతోంది. ఇరాన్ ప్రభుత్వ మీడియా మరణాల సంఖ్యపై మౌనం వహించింది, కాని శుక్రవారం మౌనాన్ని వీడినప్పటికీ మరణాలపై ఎలాంటి ప్రకటనల చేయలేదు. కానీ వందల సంఖ్య ప్రజలు గాయపడ్డారని పేర్కొంది. గత నెలలో ఉద్యమం ప్రారంభమైనప్పటి నుంచి మరణించిన వారి సంఖ్య నిరంతరం పెరుగుతోంది. అమెరికాకు చెందిన మానవ హక్కుల కార్యకర్త వార్తా సంస్థ ప్రకారం, ఇరాన్‌లో దేశవ్యాప్త ప్రదర్శనల్లో 65 మందికిపైగా మరణించారు. ఈ ప్రదర్శనలు జనవరి 9న 13వ రోజుకు చేరుకున్నాయి. నివేదిక ప్రకారం, ఈ ప్రదర్శనలు ఇరాన్ 31 రాష్ట్రాల్లోని 180 నగరాల్లోని 512 ప్రదేశాలకు విస్తరించాయి. ఇంటర్నెట్‌ను మూసివేయాలనే నిర్ణయం దేశంలోని ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా సమర్థులైన భద్రతా అధికారులు తీసుకున్నారని దేశ సమాచార సాంకేతిక మంత్రిత్వ శాఖ తెలిపింది. దుబాయ్ విమానాశ్రయం వెబ్‌సైట్ ప్రకారం దుబాయ్–ఇరాన్ మధ్య కనీసం 17 విమానాలు రద్దు అయ్యాయి. ఇరాన్‌లో కొనసాగుతున్న అశాంతి దృష్ట్యా, టర్కిష్ ఎయిర్‌లైన్స్ కూడా ఇరాన్ మీదుగా వెళ్లే అనేక విమానాలను రద్దు చేసింది. టెహ్రాన్‌లో పేరు వెల్లడించడానికి ఇష్టపడని ఒక వైద్యుడు పరిస్థితిపై మాట్లాడుతూ, రాజధానిలోని ఆరు ఆసుపత్రులలో కనీసం 217 మంది నిరసనకారులు మరణించారని, వారిలో ఎక్కువ మంది కాల్పుల వల్లే మరణించారని టైమ్ మ్యాగజైన్‌తో అన్నారు. నిరసనలు తీవ్రమవుతుండటంతో, భద్రతా దళాలు అనేక ప్రాంతాల్లో నిరసనకారులపై నేరుగా కాల్పులు జరిపాయని ఇరాన్ వైద్యుడు టైమ్ మ్యాగజైన్‌కు తెలిపారు. శుక్రవారం ఆసుపత్రుల నుంచి మృతదేహాలను తరలించారు. ఉత్తర టెహ్రాన్‌లోని ఒక పోలీస్ స్టేషన్ వెలుపల మెషిన్ గన్ కాల్పుల్లో అనేక మంది నిరసనకారులు మరణించారు, కనీసం 30 మంది గాయపడ్డారు. ఇరాన్‌లోని నిరసనకారులు టెహ్రాన్‌లోని అల్–రసూల్ మసీదుకు కూడా నిప్పంటించారు. నిరసనకారులకు మరణశిక్ష విధించే అవకాశం ఉందని టెహ్రాన్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ హెచ్చరించారు .

# మంత్రి, ఐఏఎస్ ప్రేమాయణం అంటూ ప్రచారం

మొదటిపేజీ తరువాయి..

ఎంపికైన మహిళా అధికారుల పట్ల ఇలాంటి అసత్య ఆరోపణలు చేయడం వారి ఆత్మగౌరవాన్ని దెబ్బతీయడమేనని, ఇది అత్యంత గర్హనీయమని సంఘం పేర్కొంది. మంత్రి సిఫార్సుతోనే సదరు మహిళా అధికారికి ప్రత్యేక పోస్టింగ్‌లు లభించాయన్న ప్రచారంలో ఏమాత్రం వాస్తవం లేదని ఐఏఎస్ అధికారుల సంఘం స్పష్టం చేసింది. అధికారుల బదిలీలు మరియు పోస్టింగ్‌లు పూర్తిగా పరిపాలనాపరమైన నిర్ణయాలని, వాటికి వ్యక్తిగత సంబంధాలను ఆపాదించడం జర్నలిజం నైతికతకే విరుద్ధమని ఆగ్రహం వ్యక్తం చేసింది. నైతికత లేని ఇలాంటి జర్నలిజం వల్ల సివిల్ సర్వెంట్లకు మరియు సమాజానికి చెడ్డ పేరు వస్తుందని, వెంటనే ఆ కథనాన్ని వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని ఆ చానల్ యాజమాన్యాన్ని డిమాండ్ చేసింది. లేకపోతే చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. కొందరు మంత్రులపై ఇటీవల వస్తున్న ఆరోపణల్ని మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. కుటుంబాలను ఇబ్బందిపెట్టేలా రాతలు రాయొద్దని హితవు పలికారు. మహిళా ఐఏఎస్‌పైనా దుష్ప్రచారం చేయడం దురదృష్టకరమని కోమటిరెడ్డి వ్యాఖ్యానించారు. మంత్రి హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడారు. మహిళా అధికారులపై పలు మీడియా సంస్థల్లో తప్పుడు కథనాలు ప్రసారం కావడంపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



స్పందించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. మహిళా అధికారులపై చెప్పలేని భాషలో కొన్ని ఛానల్స్, సోషల్ మీడియాలో వార్తలు రాయడాన్ని మంత్రి తీవ్రంగా ఖండించారు. మహిళా అధికారులను బదిలీ చేసే అధికారం సీఎంకే ఉంటుందని.. జిల్లా మంత్రులకు చెప్పి ముఖ్యమంత్రి బదిలీ చేయరని స్పష్టం చేశారు. ఎంతో కష్టపడితే ఐఏఎస్, ఐపీఎస్ అవుతారని.. అలాంటి వారిపై అభాండాలు వేయొద్దని హితవుపలికారు. మహిళా అధికారులను మానసికంగా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. రాజకీయాల్లో విమర్శలు, ప్రశంసలు సహజమని.. వాటిని తాము తట్టుకుంటామని.. కానీ ఐఏఎస్ అధికారుల ఫ్యామిలీ ఎలా తట్టుకుంటుందని మంత్రి కోమటి రెడ్డి ప్రశ్నించారు. 'మా మీద వేస్తే మేము, మా కుటుంబసభ్యులు, బంధువులు బాధపడతారు. రాసినవారు మేము చేసినట్లు చూశారా?.. దేవుడు అంటే నాకు నమ్మకం.. నేను తెలిసి ఏ తప్పు చేయను. నా కొడుకు చనిపోయినప్పుడే నేను సగం చనిపోయా. ఇంకా మానసికంగా ఇబ్బంది పెట్టొద్దు. నన్ను అవమానించి ఏం సాధిస్తారు?. నేను తప్పు చేస్తే దేవుడు శిక్షిస్తాడు' అని అన్నారు. ప్రభుత్వాన్ని అప్రదిష్ట పాలు చేయాలనే కుట్ర జరుగుతోందని ఆరోపించారు. తప్పుడు వార్తల మీద విచారణ జరిపించాలని మంత్రి కోమటిరెడ్డి కోరారు. సినిమా టికెట్ల రేట్ల పెంపుపై మంత్రి కొమటిరెడ్డి స్పందిస్తూ.. సినిమా ఇండస్ట్రీ గురించి పట్టించుకోవడం మానేసినట్లు తెలిపారు. సినిమా టికెట్ల ధరల పెంపుపై తన దగ్గరకు రావొద్దని చెప్పానని.. దీంతో ఎవరూ తనను కలవడానికి రావడం లేదని చెప్పారు. పుష్ప సినిమా సందర్భంగా ఓ మహిళ చనిపోవడం బాధాకరమన్నారు. అప్పటి నుంచే టికెట్ల రేట్ల పెంపు కోసం తన దగ్గరకు రావొద్దని చెప్పానని ఆయన అన్నారు. నిన్నటి సినిమాకు టికెట్ల ధరల పెంపు, రేపటి సినిమాకూ టికెట్ రేట్లు పెంచిన విషయం తనకు తెలీదని చెప్పారు. టికెట్ల రేట్ల పెంపుపై తాను సంతకం చేయలేదని స్పష్టం చేశారు. ఆ విషయంలో ఏం జరుగుతుందో తెలీదని మంత్రి కోమటిరెడ్డి వెల్లడించారు.

సంక్రాంతికి సొంతూళ్లకు వెళ్లే వాహనాలతో రోడ్లపై రద్దీ పెరుగుతోందని మంత్రి కోమటిరెడ్డి అన్నారు. బాటిల్ నెక్ ప్లేస్ ఉన్న వద్ద జామ్ ఎక్కువ అవుతోందన్నారు. ఈసారి 12 లక్షల వాహనాలు వెళతాయని అంచనా వేసినట్లు తెలిపారు. ఈరోజు నుంచి ట్రాఫిక్ జామ్ ఉంటుందని.. రద్దీ ఎక్కువ ఉన్నప్పుడు టోల్ ఛార్జీ లేకుండా గేట్ ఎత్తేయాలని చెప్పామని అన్నారు. ప్రత్యామ్నాయ రూట్స్‌లో ప్రయాణికులు వెళ్లాలని సూచించడం జరిగిందన్నారు. ప్రతీ 20 కిలోమీటర్లకు ఒక అంబులెన్స్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎమ్ణ్గ÷న్సీ కోసం ఒక టోల్ ఫ్రీ నంబర్ ఏర్పాటు చేశామన్నారు. ప్రమాదం జరిగితే అవసరమైతే హెలికాప్టర్‌లో హాస్పిటల్‌కు తరలిస్తామని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పేర్కొన్నారు.

**బహిరంగ ప్రకటన**

ఇందు మూలముగా సమస్త జనులకు తెలియజేయునది ఏమనగా, న్యాయపరమైన అభిప్రాయము కొరకు **శ్రీ పునుగోటి అశోక్ రెడ్డి, తండ్రి: కొండా రెడ్డి గారు మేడ్చల్–మల్కాజగిరి జిల్లా, బాచుపల్లి మండలం, బాచుపల్లి గ్రామంలో గల సర్వే నెం. 11 13/ఎ, 14, 14/ఎ, 33 & 34లోని ప్లాట్ నెం. బి–25 & బి–26, పై నిర్మించిన వి.కె. ప్రైడ్ అపార్ట్‌మెంట్‌లోని గ్రౌండ్ ఫ్లోర్‌లో ఉన్న ఫ్లాట్ నెం. జి–4 (ఇంటి నెం. 6–9/బి25/జి4), యొక్క విస్తీర్ణం 1050 చదరపు అడుగులు ఇట్టి ప్లాట్ యొక్క సరిహద్దులు** తూర్పున: పొరుగువారి భూమి, పడమర: 40' రోడ్, ఉత్తరం: ప్లాట్ నెం. బి–24, దక్షిణంలో: ప్లాట్ నెం. బి–27, **మరియు ఫ్లాట్ యొక్క సరిహద్దులు** తూర్పున: ఓపెన్ టు స్కై, పడమర: కారిడార్ & మెట్లు, ఉత్తరం: ఓపెన్ టు స్కై, దక్షిణంలో: ఓపెన్ టు స్కై, కలిగిన ఫ్లాట్‌ను శ్రీ విప్పగుంట్ల అవినాష్ కుమార్, తండ్రి: విప్పగుంట సురేందర్ రావు నుండి కొనుగోలు చేశారు. ఇందుమూలంగా యావద్మంది ప్రజలకు తెలియజేయునది ఏమనగా, దాఖలు చేయబడిన డాక్యుమెంట్లలో (1) 22.12.2018 తేదీతో కలిగిన విక్రయ దస్తావేజు, డాక్యుమెంట్ నెం. 27767/2018, (అమ్మినవారు: శ్రీ కరుటూరి శ్రీధర్ యొక్క డి.ఎ.జి.ఎ.పి.ఎ ప్రతినిధి ఎం/ఎస్ వి.కె. నిర్మాణాల ప్రతినిధి వి. కోమలి, కొన్నవారు: శ్రీమతి కనుమూరి శ్రావణి మరియు శ్రీ కనుమూరి, వి.ఎస్.ఎస్.ఆర్.కె. రాజు) రిజిష్టర్డ్ ఆఫీస్ కుత్బుల్లాపూర్‌లో రిజిస్టర్ అయిన లింకు డాక్యుమెంట్ యొక్క సర్టిఫైడ్ కాపీ ఉన్నది. విచారణలో ఒరిజినలు కనిపించుట లేదని తెలియవచ్చినది. డాక్యుమెంట్లు అక్రమంగా స్వాధీనంలో కలిగియున్న వ్యక్తి/వ్యక్తులతో వ్యవహరించ రాదని సామాన్య ప్రజలు ఇందు మూలముగా హెచ్చరించబడియున్నారు. ఎవరైన వ్యక్తి/వ్యక్తులు పై ఆస్తికి సంబంధించి కనిపించని డాక్యుమెంట్లతో ఏ విధమైన వ్యవహారము నిర్వహించననూ వారి స్వంత బాధ్యతపై చేయవలెను మరియు అట్టి వ్యవహారము గుర్తించబడదు.

సదరు ఆస్తిపై ఎవరికేని, ఏదేని క్లెయిము, ఆసక్తి, ఆక్షేపణ కలిగినచో సదరు దానిని ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 15 దినములలోపుగా దిగువ సంతకం దారుకు తెలియచేయవలెను, లేనిచో సదరు ఆస్తిపై తదుపరి ఎట్టి క్లెయిమూ పరిశీలించబడదు.

**మేరెడ్డి నర్సింహ్మారెడ్డి, అడ్వకేట్**
**ఇంటి నం. 11–13–194/1/4,**
**ప్లాట్ నెం. 5, రోడ్ నెం. 3,**
**గ్రీన్ హిల్స్ కాలనీ, కొత్తపేట,**
**రంగారెడ్డి జిల్లా – 500 035.**
**ఫోన్ నం. 6301426732**

# టీకే లక్ష్మణరావు సంస్మరణ సభ

- జర్నలిస్టుల హక్కుల సాధన కోసం కృషిచేసిన లక్ష్మణరావు
- తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్

వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నివాళులర్పించిన జర్నలిస్టులు



**వరంగల్,10 జనవరి 26(సాక్ష్యం)** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ వ్యవస్థాపక సభ్యులు టికే లక్ష్మణరావు సంస్మరణ సభ శనివారం నగరంలోని సికేఎం కళాశాల మైదానంలో టి డబ్ల్యూజెఎఫ్ వరంగల్ జిల్లా కమిటీ కార్యదర్శి బొట్ల స్వామిదాసు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా లక్ష్మణరావు చిత్రపటానికి పూలమాలలు వేసి, రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిడబ్ల్యూజేఎఫ్ వరంగల్ జిల్లా అధ్యక్షుడు జక్కుల విజయ్ కుమార్ మాట్లాడుతూ లక్ష్మణరావు మృతి జర్నలిస్టు లోకానికి తీరని లోటు అన్నారు. జర్నలిస్టుల సంక్షమానికి, సమస్యల పరిష్కారానికి ఆయన ఎంతో కృషి చేశారని గుర్తు చేశారు. లక్ష్మణరావు ఆశయ సాధన కోసం టి డబ్ల్యూ జె ఎఫ్ సభ్యులు కృషి చేయాలని కోరారు. అనంతరం టి డబ్ల్యూ జేఎఫ్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డాక్టర్ పాలడుగుల సురేందర్ మాట్లాడుతూ లక్ష్మణరావు ఆశయాలు సాధనకు జర్నలిస్టులందరూ తమ హక్కుల సాధన కోసం ఐక్యంగా పోరాడి జర్నలిజం విలువలు కాపాడుతూ హక్కుల సాధనకు నిరంతరం ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టి డబ్ల్యూ జేఎఫ్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షుడు వెల్ది రాజేందర్ సంయుక్త కార్యదర్శి బావండ్లపల్లి కిరణ్ కుమార్ సభ్యులు రాంపెల్లి శ్రీనివాస చారి, జి మొగిలి, కన్నాల రవి, గాదె నవీన్, వి రాజు, చీకటి వంశీ, వారణాసి మోహన్, కోడెపాక శ్రీకాంత్, హనుమకొండ విజయ్ కుమార్, పోలేపాక మధు, కార్తీక్, మహేష్, తదితరులు పాల్గొన్నారు.

# పత్రికారంగానికి లక్ష్మణరావు చేసిన సేవలు మరువలేనివి

- సంతాపసభలో పలువురు వక్తలు







**హైదరాబాద్, జనవరి 10: (సాక్ష్యం):-** పత్రికారంగంలో గొప్ప స్థానం సంపాదించుకుని గ్రామీణ లక్ష్మణుడిగా ముద్ర వేసుకున్న సీనియర్ పాత్రికేయుడు కీర్తి శేషులు టీకే లక్ష్మణ్ రావు మరణం పత్రికా రంగానికి, జర్నలిస్టులకు తీరని లోటని పలువురు సీనియర్ పాత్రికేయులు పేర్కొన్నారు. లక్ష్మణ్ రావు సేవలు ఎనలేనివని, ఆయన జీవితం రాబోయే తరం జర్నలిస్టులకు ఆదర్శం అని కొనియాడారు. శనివారం హైదరాబాద్ చిక్కడపల్లిలోని త్యాగరాయ గానసభ లో తెలంగాణ వర్కిగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్(టీడబ్ల్యూజేఎఫ్) ఆధ్వర్యంలో కీర్తి శేషులు టీకే లక్ష్మణ్ రావు సంతాపసభ జరిగింది. ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య అధ్యక్షతన జరిగిన ఈ సంతాపసభలో సీనియర్ సంపాదకులు సతీష్ చందర్, ఐఎఫ్ డబ్ల్యూజే జాతీయ కార్యదర్శి పులిపలుపుల ఆనందం, ఫెడరేషన్ రాష్ట్ర కో-కన్వీనర్లు బండి విజయ్ కుమార్, తన్నీరు శ్రీనివాస్, కుడితాడు బాపురావు తదితరులు పాల్గొని లక్ష్మణ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సతీష్ చందర్ మాట్లాడుతూ, పాత్రికేయులలో తాను, ఏబీకే ప్రసాద్, సజ్జల రామకృష్ణా రెడ్డి అత్యంత ఇష్టపడే వ్యక్తులలో లక్ష్మణ రావు ప్రధానుడని చెప్పారు. లక్ష్మణ రావు ప్రధాన పత్రికల్లో ఏ హోదాలో ఉన్నా చిన్న పెద్ద బేధం లేకుండా అందరితో స్నేహంగా ఉండేవాడని, తెలుగు బాషపట్ల పట్టు కలిగిన ప్రతిభావంతుడని అన్నారు. వృత్తిలో ఎంత ఒత్తిడి ఉన్నా ఆయనలో చిరునవ్వే కనిపించేదని,అందరినీ నవ్వించేవారని గుర్తు చేశారు. అధ్యక్షులు మామిడి సోమయ్య మాట్లాడుతూ, తాను సాక్ష పత్రికలో లక్ష్మణ రావుతో కలిసి పనిచేస్తున్నప్పుడు ఆయనతో అనేక మంచి విషయాలను పంచుకోవడం జరిగిందని, జర్నలిస్ట్స్ ఫెడరేషన్ స్థాపనలో మాతో కలిసి పనిచేశారని అన్నారు. లక్ష్మణ రావు ఆత్మాభిమానం ఉన్న వ్యక్తి అని, సౌమ్యుడు,నిజాయితీపరుడని, జర్నలిస్టుల్లో అలాంటి వ్యక్తులు అరుదు అని మామిడి సోమయ్య అన్నారు. పులిపలుపుల ఆనందం మాట్లాడుతూ, లక్ష్మణ రావు సేవలను కొనియాడారు. ఈ సంతాపసభలో జర్నలిస్ట్స్ ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు దామెర జగదీశ్వర్,రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నాగరాజు గౌడ్, కుత్బుల్లాపూర్ కార్యదర్శి గోవింద రావు, సంజీవ్ కుమార్, హైదరాబాద్ జిల్లా నాయకులు రవికుమార్, పద్మారావు, నంబి పర్వతాలు, కరుణాకర్ రెడ్డి, బాల్ రాజ్ పటేల్ తదితరులు పాల్గొని లక్ష్మణ రావు చిత్రపటానికి నివాళులర్పించారు.

# “విదేశీ యువతుల సంక్రాంతి సంబరాలు”





**హనుమకొండ, 10 జనవరి 2026 (సాక్ష్యం)** సంక్రాంతి సంబరాలు అంటే తెలుగు ప్రజల సంబరాలే కాదు విదేశీ యువతులు కూడా సంక్రాంతి సంబరాలు జరుపుకోవడంతో పాటు వెరైటీ ముగ్గులు వేసి అందరిని ఆకట్టుకొన్నారు హనుమకొండ జిల్లా కాజీపేటలో సంక్రాంతి సంబురాలు అంతర్జాతీయ స్థాయిలో బాలవికాస ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం ఫాతిమానగర్‌లోని బాలవికాస ట్రైనింగ్ సెంటర్‌లో జరిగిన వేడుకల్లో కెనడాకు చెందిన యువతీ యువకులు పాల్గొని సంక్రాంతి జోష్ తెచ్చారు తెలుగు సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటేలా రంగురంగుల ముగ్గులు వేశారు అంతే కాకుండా సంప్రదాయ భోగి మంటలు, గాలిపటాలు ఎగుర వేయడంతో పాటుపిల్లలు, పెద్దలు కలిసి ఆడిన సంప్రదాయ ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి. తెలుగు సంప్రదాయ వస్త్రధారణలో విదేశీ మహిళలు పాల్గొని సంక్రాంతి పండుగ జరుపుకోవడం పట్ల అందరు సంతోషం వ్యక్తం చేసారుతెలుగు సంస్కృతి, సంప్ర దాయాలను ప్రపంచానికి పరిచయం చేసేలా ఈ కార్యక్రమం నిర్వహించడం పై బాలవికాస సంస్థను అందరు అభిందించారు ఈ సంక్రాంతి వేడుకల్లో సంప్రదాయ తెలుగు వంటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. అరిసెలు, సకినాలు, పొంగలి, గారెలు వంటి పిండి వంటకాలు అతిథులను అలరించాయి. విదేశీ మహిళలు తెలుగు వంటకాల రుచిని ఆసక్తిగా ఆస్వాదించారు.గ్రామీణ సంస్కృతికి ప్రతీకగా గంగిరెద్దుల ఆటలు అందరినీ ఆకట్టుకున్నాయి.గంగిరెద్దుల ఆటల వెనుక ఉన్న తెలుగు సంప్రదాయం, సంక్రాంతితో ఉన్న అనుబంధాన్ని తెలుపుతూ తెలుగు సంస్కృతి, సంప్రదాయాలను చూపించిన ఈ సంక్రాంతి సంబరాల పై విదేశీయులు హర్షం వ్యక్తం చేసారు.

# తెలంగాణ ఉద్యమకారులకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

- తెలంగాణ ఉద్యమకారుల సంక్షమ బోర్డు ఏర్పాటు చేయాలి
- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షుడు గుగులోతు రాములు నాయక్
- తెలంగాణ ఉద్యమకారుల సమస్యలపై అసెంబ్లీలో మాట్లాడాలని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డికి వినతిపత్రం అందజేత



**పాలకుర్తి: జనవరి 10, (సాక్ష్యం):-** ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేసిన ఉద్యమకారులను గుర్తించి వారికోసం ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని, ఈ అంశాన్ని అసెంబ్లీ లో ప్రస్తావనకు తీసుకురావాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జనగామ జిల్లా అధ్యక్షులు గుగులోతు రాములు నాయక్ (దేవ్ సింగ్ ) డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి కి శనివారం క్యాంపు కార్యాలయంలో సన్మానించిన అనంతరం అందజేశారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. గత అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తెలంగాణ ఉద్యమకారులకు అండగా ఉంటామని హామీలతో కూడిన మ్యానిఫెస్టో విడుదల చేసిందని అనంతరం ఎన్నికలలో గెలుపొంది ఇచ్చిన హామీలను విస్మరిస్తుందని అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ అంశంపై గతంలో ఎమ్మెల్యేలు మురళి నాయక్, పొన్నం ప్రభాకర్, సామేల్ లు అసెంబ్లీ లో మాట్లాడారని వినతి పత్రంలో గుర్తు చేశారు. ఉద్యమకారుల సంక్షమ బోర్డ్ ను ఏర్పాటు చేసి వారికి అండగా ఉండాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలం, పింఛను సదుపాయం, గుర్తింపు కార్డుల హామీల కోసం కృషి చేయాలని, ప్రభుత్వ పథకాలలో, ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో తెలంగాణ ఉద్యమకారులకు ముందు ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎడవెల్లి దండయ్య, ఐరోండ్ల మార్కెండేయం, అనుముల అంజిరావు, వంగాల తిరుపతి రెడ్డి, వీరమనేని యాకాంతరావు, గాదెపాక యాకయ్య, ఎడవెల్లి కొంరుమల్లు, సింగ మహేందర్ రాజు, సంగి వెంకన్న,గూడూరు లెనిన్, నలమాస రమేష్, గుంజె సోమరాజు, గాదెపాక మాహిందర్, పులి యాకయ్య, కోట యాకయ్య, గాందారి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# చిన్నపిల్లల కిడ్నాప్ ముఠా అరెస్ట్

- వరంగల్ నగరంలో చిన్నపిల్లల కిడ్నాప్లకు

పాల్పడుతున్న నిందితులను అరెస్ట్ చేసిన కాజీపేట్, టాస్క్ ఫోర్స్ పోలీసులు





**హనుమకొండ, 10 జనవరి 2026 (సాక్ష్యం)** వరంగల్ ప్రాంతంలో చిన్న పిల్లల కిడ్నాప్ కు పాల్పడుతూ అమ్ముతున్న నిందితులను కాజీపేట, టాస్క్ ఫోర్స్ పోలీసులు సంయుక్తంగా వలపన్ని పట్టుకున్నారు వారిలో కొడుపాక నరేష్, ఘువాపూర్,వెల్పుల యాదగిరి, శాంతినగర్ గా గుర్తించారు.ఈ అరెస్ట్ కు సంబంధించి వరంగల్ పోలీస్ కమిషనర్ సన్ ప్రీత్ సింగ్ మీడియా సమావేశం వివరాలు వెల్లడిస్తూ గత డిసెంబర్ నెల 28వ తేదీన తెల్లవారుజామున కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫుట్ పాత్ పైన నిద్రిస్తున్న కన్నా నాయక్ కుమారుడైన 5 నెలల వయసున్న మల్లన్న అనే బాలుడిని గుర్తు తెలియని వ్యక్తులు కిడ్నాప్ చేసిన సంఘటనలో బాలుడి తండ్రి కన్నా నాయక్ ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కాజీపేట పోలీసులు కేసు నమోదు చేశారు. కేసు దర్యాప్తులో భాగంగా కాజీపేట్,టాస్క్ ఫోర్స్ పోలీసులు బృందాలుగా ఏర్పడి విచారించగా నేర స్థలంలో లభించిన ఆధారాలతో పోలీసులు అరెస్ట్ చేసిన నిందితులు ఇద్దరు ఈ రోజు ఉదయం అద్దెకు తీసుకున్న కారులో మళ్ళీ చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేద్దామని ప్రయత్నిస్తున్న సమయంలో అనామానాస్పదంగా కాజీపేట రైల్వే స్టేషన్ బయట ఫూట్ పాత్ వద్ద రెక్కి నిర్వహిస్తున్న ఇద్దరు నిందితులను కాజీపేట పోలీసులు పట్టుకొని విచారించగా వాళ్లు 28 డిసెంబర్, 2025 రోజున కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబు కిడ్నాప్ తో పాటుగా గతంలో నలుగురు చిన్న పిల్లల్ని కిడ్నాప్ చేసినట్టుగా ఒప్పుకున్నారు. ఇట్టి పిల్లలను వీళ్ళు పిల్లలు కలగలేని దంపతులకు అనాధాశ్రమాల నుంచి తీసుకొచ్చి ఇస్తున్నట్టుగా నమ్మబలికి డబ్బులకు అమ్ముకున్నారన్నారు. 28 డిసెంబర్, 2025 న కిడ్నాప్ చేసిన ఐదు నెలల బాబుని జన్నారం మండలం లింగయ్యపల్లీ గ్రామంలో, ఇదే విదంగా గతంలో ఇద్దరు నిందితులు కిడ్నాప్ చేసిన నలుగురు పిల్లల్లో 2025 ఆగస్టు లో వరంగల్ రైల్వే స్టేషన్ లో ప్లాట్ఫాం పైన తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను మంచిర్యాల జిల్లా నస్పూర్ లో, 2023 అక్టోబర్ నెలలో కాజీపేట రైల్వే స్టేషన్ ప్లాట్ఫారం లో తల్లిదండ్రులతో నిద్రిస్తున్న మూడు సంవత్సరాల బాబును జన్నారం మండలంలో, 2025 అక్టోబర్ నెలలో మంచిర్యాల రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిదురిస్తున్నటువంటి 05 నెలల పాపను మంచిర్యాలలో మరియు 2025 జూన్ నెలలో రామగుండం రైల్వే స్టేషన్ ముందు తల్లిదండ్రులతో నిద్రిస్తున్న 10 నెలల పాపను జగిత్యాల జిల్లాలో అమ్మినారు. ఇట్టి నేరస్తుల నేర ఒప్పుకోలు ఆధారంగా కాజీపేటలో అపహరణకు గురైన ఐదు నెలల బాబు మల్లన్నతో పాటుగా మిగతా నలుగురు పిల్లల పిల్లలను రెస్క్యూ చేయడం జరిగింది. అదేవిధంగా ఎలాంటి చట్టబద్ధ ఆధారాలు లేకుండా కొనుగోలు చేసిన దంపతులను కూడా అదుపులోకితీసుకున్నట్లు తెలిపారు.చిన్నపిల్లల కిడ్నాప్లకు పాల్పడుతున్న నిందితులను పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన టాస్కోర్స్, కాజీపేట పోలీస్ స్టేషన్కు చెందిన పోలీస్ అధికారులు, సిబ్బందిని పోలీస్ కమిషనర్ అభినందించి రివార్డులను అందజేసారు. ఈ సమావేశంలో సెంట్రల్ జోన్ డీసీపీ కవిత, టాస్క్ ఫోర్స్, కాజీపేట ఏసీపీ లు మధుసూదన్, ప్రశాంత్ రెడ్డి, కాజీపేట ఇన్స్ స్పెక్టర్ సుధాకర్ రెడ్డి, టాస్క్ ఫోర్స్ అధికారులు సిబ్బంది తో పాటు, జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# నోటీసులకు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు

- ఎమ్మెల్యే ఉత్తమ్ పద్మావతి



**కోదాడ,జనవరి 10 (సాక్ష్యం)** కోదాడ పట్టణంలోని పెద్ద చెరువు పరివాహక ప్రాంతాల్లోని 372 మందికి గ్రీన్ ట్రిబ్యునల్ కోర్టు నోటీసు లు జారి చేయడంతో బాధిత కుటుంబాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం పరామర్శించారు. బిఆర్ఎస్ పార్టీ నాయకులు కోర్టు లో కేసులు వేసి మన కుటుంబాలని ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు.నోటీస్ లకు ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదు... నోటీసులు అందుకున్న బాధితుల తరఫున కోర్టులో లో కౌంటర్ కేసు వేయడం జరుగుతుంది అన్నారు.పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం చేసింది ఏమి లేదన్నారు. మళ్లీ రాబోతున్న మున్సిపల్ ఎన్నికల కోసం మనల్ని మోసం చేయడానికి వస్తున్న వ్యక్తులను నమ్మ వద్దన్నారు. మిమ్మల్ని ఎవరు ఇబ్బందులకు గురిచేసిన మాకు కోదాడ ఎమ్మెల్యే ఉన్నారని చెప్పమంటూ వారికి భరోసా ఇచ్చారు.

# సుధాకర్ జ్యువెలరీ మార్ట్ వర్క్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ప్రారంభం

**కోదాడ జనవరి10( సాక్ష్యం)** పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో సుధాకర్ జ్యువలరీ మార్ట్ వర్క్స్ నూతన సంవత్సర క్యాలెండర్ ను ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి సమక్షంలో శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలందరికీ నూతన సంవత్సరం, సంక్రాంతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు పారసీతయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, యాకూబ్, మాజీ కౌన్సిలర్ లు వీరారెడ్డి, కాంపాటి శ్రీను, తోట శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



# సోమనాథ్ స్వాభిమాన పర్వం సందర్భంగా కాశిబుగ్గ శివాలయంలో ప్రత్యేక పూజలు: ఎర్రబెల్లి ప్రదీప్ రావు”





**వరంగల్ 10 జనవరి 26(సాక్ష్యం)** సోమనాథ్ ఆలయం విధ్వంసాన్ని, భయాన్ని, కాలాన్ని సైతం జయించిన అపూర్వమైన విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తోందని బిజెపి రాష్ట్ర నాయకులు, వరంగల్ అర్బన్ కో-ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు పేర్కొన్నారు. సోమనాథ్ ఆలయంపై జరిగిన దాడులకు వెయ్యేళ్లు పూర్తవుతున్న సందర్భంగా, అలాగే 1951లో జరిగిన ఆలయ పునర్నిర్మాణానికి 75 సంవత్సరాలు (అమృతోత్సవం) పూర్తవుతున్న సందర్భాన్ని పురస్కరించుకొని, భారత ప్రధాని నరేంద్ర మోడీ జనవరి 11న సోమనాథ్ క్షేత్రంలో ప్రారంభించనున్న సహస్ర సంకల్ప యాత్రకు మద్దతుగా దేశవ్యాప్తంగా బిజెపి చేపడుతున్న సోమనాథ్ స్వాభిమాన పర్వ్ కార్యక్రమంలో భాగంగా,వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాశిబుగ్గ శివాలయంలో ఎర్రబెల్లి ప్రదీప్ రావు ప్రత్యేకంగా అర్చన, అభిషేక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎర్రబెల్లి ప్రదీప్ రావు మాట్లాడుతూ, ఎన్నో దాడులు జరిగినప్పటికీ భారత సంస్కృతి, సనాతన ధర్మ అస్తిత్వాన్ని ఎవరు దెబ్బతీయలేకపోయారని, సోమనాథ్ ఆలయం భారతీయుల ఆత్మగౌరవానికి ప్రతీకగా నిలుస్తోందని తెలిపారు. ధర్మం, సంప్రదాయం, ఆచార వ్యవహారాలు తరతరాలకు స్ఫూర్తిగా నిలుస్తాయని, ఈ స్వాభిమాన పర్వ్ ద్వారా యువతలో జాతీయ భావన మరింత బలోపేతం అవుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు గంటా రవికుమార్, మాజీ శాసనసభ్యులు కొండేటి శ్రీధర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రత్నం సతీష్ షా, బిజెపి సీనియర్ నాయకులు సముద్రాల పరమేశ్వర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బాకం హరి శంకర్ మరియు తదితర జిల్లా మరియు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

సాక్ష్యం



## డెయిరీ రంగ అభివృద్ధిలో విశిష్ట సేవలు

హెరిటేజ్ ఛైర్‌పర్సన్ నారా భువనేశ్వరికి అవార్డు

అమరావతి,జనవరి10: భారత డెయిరీ రంగ అభివృద్ధిలో విశిష్ట సేవలకు హెరిటేజ్ ఫుడ్స్ లిమిటెడ్ వైస్ ఛైర్‌పర్సన్, మేనేజింగ్ డైరెక్టర్ నారా భువనేశ్వరికి ప్రతిష్ఠాత్మక 'అవుట్ స్టాండింగ్ డెయిరీ ప్రొఫెషనల్ అవార్డు-2025'ను సౌత్‌జోన్ ప్రదానం చేసింది. డెయిరీ పరిశ్రమ అభివృద్ధిలో ఆమె చూపిన దూరదృష్టి నాయకత్వం, రైతుల సాధికారతకు చేసిన విశేష కృషి, డెయిరీ ఎకోసిస్టంపై ఆమె కల్పించిన సానుకూల ప్రభావాన్ని గుర్తిస్తూ ఈ అవార్డు వరించింది. ఈనెల 9న కేరళలోని కోజికోడ్‌లో కాలికట్ ట్రేడ్ సెంటర్, డాక్టర్ వర్గీస్ కురియన్ నగర్‌లో నిర్వహించిన సదరన్ డెయిరీ అండ్ ఫుడ్ కాన్‌క్లేవ్-2026 ప్రారంభ సమావేశంలో ఆ రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి జె.చించు రాణి చేతుల మీదుగా భువనేశ్వరి ఈ పురస్కారాన్ని అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవడంపై భువనేశ్వరి స్పందించారు. తనకు ఈ గౌరవాన్ని అందించిన ఇండియన్ డెయిరీ అసోసియేషన్‌కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతులకు అంకితం చేస్తున్నట్లు ప్రకటించారు. భారత డెయిరీ రంగం అభివృద్ధి, శ్రేయస్సు కోసం నిరంతరం కృషి చేస్తానని మరోసారి స్పష్టం చేశారు. ఈసందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు.. తన సతీమణి నారా భువనేశ్వరిపై ప్రశంసలు కురిపించారు. ఆమెకు మరో ప్రతిష్ఠాత్మక పురస్కారం లభించడం పట్ల హర్షం వ్యక్తం చేశారాయన. పాడి రైతుల అభ్యున్నతి, మహిళా సాధికారత కోసం ఆమె చేస్తున్న కృషి ఎంతో స్ఫూర్తిదాయకమని కొనియాడారు. ఈ పురస్కారం భువనేశ్వరి సహా ఆమె బృందానికి దక్కాల్సిన సరైన గుర్తింపని సీఎం పేర్కొన్నారు. ఈ గౌరవం వెనుక ఆంధ్రప్రదేశ్‌లోని వేలాది మంది పాడి రైతుల కృషి ఉందన్నారు.

## తిరుమల దర్శనాలను కమర్షియల్ చేసిన ఘనత జగన్‌దే

**దేవుడంటే భయం భక్తి లేని వారంతా ఛైర్మన్లు అయ్యారు**

**జగన్ పాలనపై మండిపడ్డ మంత్రి వాసంశెట్టి సుభాష్**

అమరావతి,జనవరి10: తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామి ఆలయాన్ని వైసీపీ పాలనలో భక్తి కేంద్రం నుంచి వ్యాపార కేంద్రంగా మార్చిన ఘనత ఆ పార్టీకే దక్కుతుందని మంత్రి వాసంశెట్టి సుభాశ్ విమర్శలు గుప్పించారు. శనివారం నాడు మీడియాతో మాట్లాడుతూ.. దేవుడంటే భయం- భక్తి లేని వ్యక్తులను టీటీడీ ఛైర్మన్, సభ్యులుగా నియమించి దర్శనాలను కమర్షియల్‌గా మార్చిన దుస్థితి జగన్ హయాంలోనే జరిగిందని ఆరోపించారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆదేశాలతో వీఐపీ దర్శనాలను గణనీయంగా తగ్గించి సామాన్య భక్తులకు ప్రాధాన్యం ఇచ్చిందని తెలిపారు. ముక్కోటి ఏకాదశి రోజున లక్షలాది మంది భక్తులు వచ్చినా ఎక్కడా అపశృతి జరగకుండా ప్రశాంతంగా ఉత్తర ద్వార దర్శనం నిర్వహించడం కూటమి ప్రభుత్వ పరిపాలనకు నిదర్శమని మంత్రి వాసంశెట్టి వెల్లడించారు. కల్తీ నెయ్యి వ్యవహారానికి సంబంధించి సిట్ విచారణలో బంగారం, నగదు సీజ్ కావడం వైసీపీ పాలనలో జరిగిన అవినీతికి సాక్ష్యమని అన్నారు. తిరుమలలో ఖాళీ బాటిళ్లు పెట్టించి, సాక్షి విలేకరుల ద్వారా అల్లకల్లోలం సృష్టించేందుకు వైసీపీ కుట్ర పన్నిందని మంత్రి ఆగ్రహం వ్యక్తం చేశారు.ద్రాక్షారామం, కపిలేశ్వర ఆలయ ఘటనల్లోనూ శాస్త్రయుక్తంగా జరిగిన పునఃప్రతిష్టలను రాజకీయంగా వాడుకునే ప్రయత్నం వైసీపీ చేసిందని మంత్రి మండిపడ్డారు. తలనీలాల స్కామ్, పరాకామణి దోపిడి వంటి కోట్ల రూపాయల అవినీతి పనులు జగన్ రెడ్డి హయాంలోనే జరిగాయని దుయ్యబట్టారు. కూటమి ప్రభుత్వం వచ్చాక ఆలయాల్లో ఫీడ్ బ్యాక్ వ్యవస్థ, సీసీ కెమెరాలు, జియో ట్యాగింగ్ వంటి చర్యలతో భక్తుల భద్రత, ఆలయ పవిత్రతను కాపాడుతున్నామని మంత్రి వాసంశెట్టి సుభాశ్ పేర్కొన్నారు.

## బ్లో ఔట్ ప్రాంతాన్ని పరిశీలించిన మంత్రి అచ్చన్న

మంటలు అదుపులోకి రావడంతో అధికారుకలు అభినందన

కోనసీమ,జనవరి 10: డా.బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి రావటంపై మంత్రి అచ్చెన్నాయుడు హర్షం వ్యక్తం చేశారు. ఓఎన్జీసీ వేల్‌కు బీఓపీ ఫిక్స్ చేసిన ఓఎన్జీసీ అధికారులను మంత్రి అభినందించారు. ఓఎన్జీసీ



విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని ఆయన తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని మంత్రి స్పష్టం చేశారు. మలికిపురం మండలం ఇరుసుమండ సమీపంలో ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు అధికారులు. కాగా, ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. మరోవైపు మంత్రి అచ్చెన్నాయుడు ఘటనా స్థలాన్ని సందర్శించి, బాధితులకు ప్రభుత్వం అండగా ఉంటుందని ప్రకటించారు.

# మేడారం జాతరలో పక్కాగా వైద్య సౌకర్యం

భక్తులకు తక్షణ సేవలు అందించేలా ప్రణాళిక

జాతరలో భక్తుల సంఖ్యకు అనుగుణంగా మెడికల్ క్యాంపులు

వైద్యాధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశం

హైదరాబాద్,జనవరి10(: మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా



ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షేమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. ఊాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ ? మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు. అయితే.. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు. గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు. చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించా మన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు.

# సోమ్‌నాథ్ చేరుకున్న ప్రధాని మోడీ

సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో ప్రాల్గొననున్న మోడీ

అహ్మదాబాద్,జనవరి10(సాక్ష్యం): ప్రధానమంత్రి నరేంద్ర మోదీ గుజరాత్‌లో మూడు రోజుల పర్యటనలో భాగంగా రాజ్‌కోట్‌లోని హీరసర్ విమానాశ్రయానికి శనివారంనాడు చేరుకున్నారు. రాష్ట్ర మంత్రి కుంవర్జీ బావలియా, రాజ్‌కోట్ మేయర్ తదితరులు ప్రధాని సాదర స్వాగతం పలికారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో సోమనాథ్‌కు ప్రధాని బయలుదేరారు. ప్రధాని తన పర్యటనలో ప్రఖ్యాత సోమనాథ్ ఆలయాన్ని దర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గోనున్నారు. అనంతరం 'సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్' సెలబ్రేషన్స్‌లో పాల్గొంటారు. సోమనాథ్ ఆలయంపై 1026లో గజనీ మహ్మద్ దాడి చేసి విధ్వంసం చేశాడు. పలువురు విదేశీ పాలకులు కూడా ఆలయంపై దాడి చేసి దోచుకున్నారు. అప్పట్నించి ఆలయ పునరుద్ధరణ పనులతో సోమనాథ్ ఆలయం తన వైభవాన్ని చాటుకుంటూనే ఉంది. అయితే మొదటిసారి జరిగిన దురాగతానికి వెయ్యేళ్లు పూర్తి అవుతున్న సందర్భాన్ని పురస్కరించి సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ పేరుతో ఏడాదంతా వివిధ కార్యక్రమాలను తలపెట్టారు. ఈనెల 8 నుంచి 11 వరకూ వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. దేశవ్యాప్తంగా వేలాది మంది సాధువులు ఈ ఉత్సవాల్లో పాల్గొని ఆలయ ఆవరణలో జరిగే 72 గంటల ఓంకార (క్షప) ఉచ్చరణ కార్యక్రమంలో పాల్గోనున్నారు. సాయంత్రం ఉత్సవాల్లో భాగంగా డ్రోన్ షో, మంత్ర పఠనం ప్రత్యేక ఆకర్షణలు కానున్నారు.సర్దార్ పటేల్ సారథ్యంలో 1951లో ఆలయ పునర్మిర్మాణం జరిగి




భక్తుల సందర్శన కోసం తలుపులు తెరుచుకున్నారు. 2026లో 75వ వసంతానికి చేరుకోవడంతో సోమనాథ్ స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. 'భారతీయ నాగరికత అజేయ సంకల్పం, బలానికి గొప్ప నిదర్శనం సోమనాథ్ ఆలయం పునర్నిర్మాణం. మన ఆధ్యాత్మిక సంప్రదాయానికి శక్తివంతమైన చిహ్నం. సంపూర్ణ విశ్వాసం, ఉత్సుకత, భక్తితో యావద్దేశం స్వాభిమాన్ పర్వ్ ఉత్సవాలను జరుపుకొంటోంది' అని మోదీ సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పేర్కొన్నారు.సోమనాథ్ ఉత్సవాల్లో భాగంగా జనవరి 11వ తేదీ ఉదయం 9.45 గంటలకు జరిగే శౌర్యయాత్రలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గోనున్నారు. సోమనాథ్ ఆలయాన్ని శతాబ్దాలుగా కాపాడుకుంటున్న యోధుల సంస్మరణగా ఈ శౌర్యయాత్ర నిర్వహిస్తున్నారు. ధైర్యం, త్యాగం, శౌర్యానికి ప్రతీకలుగా 108 అశ్వాలు ఈ యాత్రలో పాల్గొంటాయి. సాయంత్రం జరిగే ఓంకార మంత్రోచ్ఛరణ కార్యక్రమంలోనూ ప్రధాని పాల్గొంటారు. ఆలయ చరిత్ర, భారతదేశ సమున్నత ఆధ్యాత్మిక విలువలపై జరిగే పబ్లిక్ ప్రోగ్రాంలో ఆయన ప్రసంగిస్తారు.

### హార్వర్డ్ వర్సిటీ కాన్ఫరెన్స్‌కు కేటీఆర్‌కు ఆహ్వానం

హైదరాబాద్,జనవరి 10(సాక్ష్యం): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు మరో అంతర్జాతీయ ఆహ్వానం అందింది. అమెరికాలోని హార్వర్డ్ విశ్వవిద్యాలయంలో జరగబోయే 23వ ఎడిషన్ ఇండియా కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం లభించింది. హైదరాబాద్, తెలంగాణపై అంతర్జాతీయ స్థాయిలో ఆసక్తిని పెంపొందించడంలో కేటీఆర్ కీలక కృషికి గానూ ఈ ఆహ్వానం అందినట్లుగా నిర్వాహకులు తెలిపారు. హార్వర్డ్ యూనివర్సిటీ క్యాంపస్‌లో ఫిబ్రవరి 14, 15వ తేదీల్లో ఈ కాన్ఫరెన్స్ జరగనుంది. ది ఇండియా వి ఇమాజిన్ అనే థీమ్‌తో ఈ సదస్సు నిర్వహించనున్నారు. ఈ సదస్సుకు భారత్, దక్షిణాసియా దేశాలకు చెందిన విద్యార్థులు, ప్రొఫెసర్లు, వ్యాపారవేత్తలు, పాలసీ మేకర్స్, సాంస్కృతిక రంగ నిపుణులు హాజరుకానున్నారు. గతంలో ఈ సదస్సుల్లో నీతా అంబానీ, నితిన్ గడ్కరీ, జైరాం రమేశ్, అజీమ్ ప్రేమ్‌జీ వంటి ప్రముఖులు హాజరై ప్రసంగించారు. తాజాగా కేటీఆర్‌కు కూడా ఈ కాన్ఫరెన్స్‌లో ప్రసంగించాలని ఆహ్వానం అందడం విశేషం.

# ప్రపంచం మెచ్చేలా అమరావతి నిర్మాణం

దీనిని ఎవరూ ఆపలేరు: చంద్రబాబు ధీమా

విజయవాడ,జనవరి10: అమరావతి రాజధాని అభివృద్ధిపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరోసారి ధీమా వ్యక్తం చేశారు. 'ప్రపంచం మెచ్చే అమరావతిని మళ్లీ నిర్మాణం చేస్తాం.. ఎవరూ ఆపలేరు' అని స్పష్టం చేశారు. అమరావతిని 'ప్రజా రాజధాని'గా పేర్కొంటూ, నదీ పరివాహక ప్రాంతంలోనే నగరాలు అభివృద్ధి చెందుతాయని.. విజయవాడ, రాజమహేంద్రవరం, విశాఖపట్నం, చెన్నై, ఢిల్లీ, లండన్ వంటి నగరాలు నదుల ఒడ్డునే ఉన్నాయని చంద్రబాబు చెప్పారు.కొంతమందికి ఇది అర్థం కాదన్న సీఎం చంద్రబాబు.. అసూయలకు, విమర్శలకు హద్దులు ఉండవని వైసీపీ అధ్యక్షుడు జగన్ మీద పరోక్ష విమర్శలు చేశారు. 'మొన్న ఆపారు.. ఏమయ్యారో మీరే చూశారు' అంటూ గత వైసీపీ ప్రభుత్వంలో అమరావతిని ఆపిన ప్రయత్నాలను ఒక కుట్రగా చంద్రబాబు పేర్కొన్నారు. చరిత్ర తెలియని వారు రాజకీయాల్లో ఉండటం దురదృష్టమని వ్యాఖ్యానించారు. అమరావతిని దేవతల రాజధాని నుంచి ప్రజా రాజధానిగా మార్చామని, శంకుస్థాపన నాటి నుంచి ఆలయాలు, మసీదులు, చర్చిల నుంచి పవిత్ర మట్టి, జలాలు తెచ్చి పునీతం చేశామని గుర్తుచేశారు. మరో రెండేళ్లలో అమరావతికి రూపు రావడం, విజయవాడ-గుంటూరు-మంగళగిరి-అమరావతి కలిపి దేశంలోనే గ్లోబల్ సిటీగా మార్చడం లక్ష్యంగా ప్రణాళిక బద్ధంగా ముందుకు సాగుతున్నామని తెలిపారు. ప్రధాని మోదీ వికసిత్ భారత్ కోసం పని చేస్తుంటే, తన సంకల్పం స్వర్ణాంధ్రప్రదేశ్- 2047 నాటికి ప్రపంచంలో మొదటి స్థానంలో ఏపీ ఉంటుందని ఆయన ధీమా చాటారు. 'ఇది అన్‌స్టాపబుల్.. ఎవరూ అడ్డుకోలేరు' అని చంద్రబాబు ఉద్ఘాటించారు. విజయవాడలో జరుగుతున్న సిద్దార్థ అకాడమీ విద్యాసంస్థల స్వర్ణోత్సవాల్లో పాల్గొన్న చంద్రబాబు .. అమరావతి, రాష్ట్రాభివృద్ధి గురించి విద్యార్థులకు వివరించారు.

### బెంగుళూరు వేదికగా జగన్ కుట్రలు: యనమల

అమరావతి,జనవరి10: వైకాపా అధినేత జగన్ బెంగళూరు పర్యటనలపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్నాయని తెదేపా నేత యనమల రామకృష్ణుడు అన్నారు. ఏపీపై కుట్రల అమలుకు ఆయన బెంగళూరులో ఆఫీస్ పెట్టారని ఆరోపించారు. బెంగళూరు జగన్ స్వస్థలం కాదు. కానీ.. అక్కడికి పదేపదే వెళ్లడం వెనుక ఆంతర్యమేంటి? బెంగళూరులోనే జగన్ అక్రమ సంపదను దాచిపెట్టారని ప్రజల్లో అనుమానాలు ఉన్నాయి. అక్రమంగా కూడబెట్టిన సంపదను కాపాడుకునేందుకే బెంగళూరు పర్యటనలు చేపడుతున్నారు. జగతి పబ్లికేషన్స్, భారతి సిమెంట్స్ వంటి సంస్థలు అక్రమ సంపాదనతో పుట్టినవే' అని యనమల ఆరోపించారు.

## రాజ్‌కసిరెడ్డికి అస్వస్థత

విజయవాడ ఆస్పత్రికి తరలింపు

విజయవాడ,జనవరి10: ఏపీ మద్యం కుంభకోణం కేసులో కీలక నిందితుడు రాజ్ కసిరెడ్డి అస్వస్థతకు గురయ్యారు. దీంతో వెంటనే ఆయనను విజయవాడ ప్రభుత్వాస్పత్రికి తరలించారు. మద్యం కుంభకోణం కేసులో ఏ1గా ఉన్న రాజ్ కసిరెడ్డి ప్రస్తుతం విజయవాడ జిల్లా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నారు. అయితే కొద్దిరోజులుగా ఆయన ఆర్థోపెడిక్ సమస్యలతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. వైద్య చికిత్స నిమిత్తం జైలు అధికారులు ఆయనను విజయవాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గతంలో కూడా విచారణల సమయంలో రాజ్ కసిరెడ్డిని అక్కడికి తీసుకెళ్లి వైద్య పరీక్షలు చేయించిన సంగతి తెలిసిందే.ఇక ఇదే కేసులోని మరో నిందితుడు.. మాజీ ఎమ్మెల్యే చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి కూడా వెరికోజ్ వెయిన్స్ సమస్యతో బాధపడుతున్నారు. దీంతో ఆయన్ను చికిత్స కోసం మంగళగిరి ఎయిమ్స్‌కు తరలించారు. ఈ కేసులో ఇద్దరు నిందితులు కూడా విజయవాడ జిల్లా జైలులో రిమాండ్‌లో ఉన్నారు. వారి ఆరోగ్య పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని కోర్టు ఆదేశాల మేరకు వైద్య చికిత్సలు కొనసాగుతున్నాయి. మరోవైపు లిక్కర్ స్కామ్ కేసులో సిట్, ఈడీ మరింత లోతుగా విచారిస్తున్నాయి.

## మహిళా ఐఏఎస్‌పై తప్పుడు కథనాలు తగవు

ఇలాంటి కథనాలతో ఆత్మస్థయిర్యం దెబ్బతీయవద్దు

పిసిసి చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ విమర్శలు

హైదరాబాద్,జనవరి10(సాక్ష్యం): తెలంగాణకు చెందిన మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ మీడియాలో తప్పుడు కథనాలు ప్రసారమవడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు టీపీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. వ్యక్తుల ప్రైవేట్ జీవితాలపై చర్చ చేయడం బాధాకరమని అన్నారు. వాస్తవానికి దూరంగా కథనాలు వస్తున్నాయని ఆగ్రహించారు. ఎంతో కష్టపడితే తప్ప మంత్రులు ఈ స్థాయికి చేరుకోరని.. అలాంటి వారిపై మీడియా సంస్థలు నిరాధారమైన వార్తలను ప్రచురించడం మానేయాలని విజ్ఞప్తి చేశారు. శనివారం గాంధీభవన్‌లో మీడియాతో మహేశ్ కుమార్ గౌడ్ మాట్లాడారు. శ్రీరాముడికి బీజేపీలో సభ్యత్వం ఉందా? అని ప్రశ్నించారు. రాముడి పేరును వాడుకునే హక్కు బీజేపీకి ఎక్కడిదని నిలదీశారు. రాజకీయాల్లోకి దేవుడిని లాగడం మంచిది కాదని హితవు పలికారు. ఓట్ల కోసం దేవుడిని వాడుకోవడం సరికాదని చెప్పుకొచ్చారు మహేశ్ కుమార్ గౌడ్. 'కేసీఆర్ పదేళ్ల పాలనలో తెలంగాణా యువతకు ఎన్ని ఉద్యోగాలు ఇచ్చారో బీఆర్ఎస్ నేతలు శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. మేం రెండేళ్లలో ఎన్ని ఉద్యోగాలు ఇచ్చామో శ్వేతపత్రం విడుదల చేస్తాం. కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. కవిత వ్యవహారంతో కేటీఆర్, హరీశ్‌రావు బాధపడుతున్నారు. కేసీఆర్ కుటుంబ అవినీతి బాగోతంపై కవిత నిజాలు చెబుతున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో 90 శాతం స్థానాలు గెలుస్తాం, పంచాయతీ ఎన్నికల్లో 70 శాతం స్థానాలు గెలిచాం. కంటోన్మెంట్, జూబ్లీహిల్స్ ఉపఎన్నికల్లో గెలిచాం. కాంగ్రెస్ పార్టీని గెలిపించుకోవాలనే తపన ప్రజల్లో కనిపిస్తోందన్నారు. పేర్లు మార్చడం వల్ల ప్రజలకు వచ్చేదేమీ లేదు. పేర్ల మార్పునకు ముందు ఆయా జిల్లాలకు ఏమేం చేశారో చెప్పాలి. ప్రజల దృష్టి మళ్లించేందుకే పేరు మార్పు అంశాన్ని తెరపైకి తెస్తున్నారు' అని మహేశ్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## కరూర్ తొక్కిసలాట ఘటన

### విజయ్ వాహనాన్ని సీజ్ చేసిన సిబిఐ

న్యూఢిల్లీ,జనవరి 10: తమిళనాడులోని కరూర్‌లో తొక్కిసలాట ఘటనకు బాధ్యులను గుర్తించేందుకు చేపట్టిన దర్యాప్తును సీబీఐ వేగవంతం చేసింది. నటుడు, రాజకీయనేత, తమిళగ వెట్రి కళగం అధ్యక్షుడు విజయ్ ప్రచార వాహనాన్ని సీబీఐ సీజ్ చేసింది. ప్రచార వాహనం డ్రైవర్ సైతం సీబీఐ అధికారుల ముందు హాజరయ్యారు. గత ఏడాది సెప్టెంబర్ 27న వేలుసామిపురంలో జరిగిన టీవీకే ర్యాలీలో తొక్కిసలాట చోటుచేసుకుని 41 మంది ప్రాణాలు కోల్పోగా, 100 మందికి పైగా గాయపడ్డారు. ఈ ఘటనపై ఇప్పటికే టీవీకే ఆఫీస్ బేరర్లను న్యూఢిల్లీలోని సీబీఐ హెడ్‌కార్వర్టర్‌లో అధికారులు ప్రశ్నించారు. జనవరి 12న తమ ముందు హాజరుకావాలని విజయ్‌కు సైతం సమన్లు పంపారు. కాగా, కరూర్ తొక్కిసలాట మృతుల కుటుంబాలను విజయ్ అక్టోబర్ 27న మహాబలిపురంలోని ఒక రిసార్ట్‌లో కలుసుకున్నారు. కరూర్ కుటుంబ సభ్యులకు రూ.20 లక్షల చొప్పున సాయం అందిస్తామని, గాయపడిన వారికి రూ.2 లక్షలు సాయం చేస్తామని టీవీకే పలుమార్లు ప్రకటించింది. చెప్పిన విధంగానే 39 కుటుంబాలకు రూ.20 లక్షల చొప్పున మొత్తం 7.8 కోట్లు పంపించినట్టు టీవీకే సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో తెలిపింది. రోవైపు, తొక్కిసలాట ఘటన అనంతరం సెప్టెంబర్ 28న శాంతిభద్రతల విభాగం ఏడీజీపీ డేవిడ్సన్ మాట్లాడుతూ, సమాచారం అందిన వెంటనే సుమారు 10 అంబులెన్స్‌లను అమరావతి ఆసుపత్రి నుంచి వెంటనే రంగంలోకి దింపామన్నారు. ర్యాలీకి 10,000 మంది వస్తారని అంచనా వేసినప్పటికీ సుమారు మూడు రెట్లుగా 27,000 మంది వచ్చారని, ఏడు గంటలు ఆలస్యంగా సభావేదిక వద్దకు విజయ్ రావడం వల్లే జనం చూసేందుకు ఎగబడి తొక్కిసలాట జరిగిందని పోలీసులు ఆరోపించారు.

## ఘనంగా ముగిసిన ఆవకాయ అమరావతి ఉత్సవాలు

### రెండ్రోజుల పాటు ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

విజయవాడ,జనవరి10: విజయవాడలోని పున్నమి ఘాట్‌లో రెండో రోజు ఆవకాయ అమరావతి ఉత్సవాలు ఘనంగా ముగిశాయి. సినిమా, సంస్కృతి, సాహిత్యాల సమ్మేళనంగా కొనసాగిన ఈ ఉత్సవాలు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. కృష్ణానది తీరంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సవ వాతావరణాన్ని మరింత సొగసుగా మార్చాయి. సంగీతం, నృత్య ప్రదర్శనలతో పాటు సినీ సాహిత్యంపై జరిగిన చర్చలు మంచి స్పందన పొందాయి. రెండు రోజుల పాటు జరిగిన ఈ ఉత్సవాలు పున్నమి ఘాట్‌ను కళా, సాంస్కృతిక వేదికగా నిలిపాయి. ఈ కార్యక్రమాలకు వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, విజయవాడ ఎంపీ కేశినేని శివనాథ్, జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీకళ తదితరులు హాజరై కళాకారులను అభినందించారు. కాగా, రాష్ట్ర సంస్కృతి, వంటకాలు, సృజనాత్మక రంగాలను ప్రోత్సహించేలా ఈ ఫెస్టివల్‌లో 28 ప్రత్యేక ఈవెంట్లు, 4 వర్క్‌షాప్‌లు నిర్వహించారు.. ప్రపంచంలో ఫుడ్ అంటే భారతదేశం.. భారతదేశంలో ఫుడ్ అంటే ఆంధ్రప్రదేశ్ గుర్తుకు వచ్చే స్థాయికి మన వంటకాలకు ఖ్యాతి ఉంది అంటూ ఆంధ్ర వంటల గొప్పదనాన్ని సీఎం చంద్రబాబు.. ఈ ఉత్సవాల ఆరంభంలో ప్రత్యేకంగా ప్రస్తావించారు. గత ఐదేళ్లలో రాష్ట్రంలో ఉత్సవాలు, సంబరాలు లేక ప్రజల్లో నవ్వులు కూడా కరువయ్యాయని, కానీ తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక విజయవాడలో నిర్వహించిన విజయవాడ ఉత్సవ్, అమ్మవారి దసరా ఉత్సవాలను ప్రపంచస్థాయిలో నిలబెట్టామని చంద్రబాబు గుర్తుచేశారు. ఒకప్పుడు దసరా అంటే మైసూరు, కలకత్తా గుర్తుకు వచ్చేవి. ఇప్పుడు దసరా అంటే విజయవాడ గుర్తుకు వచ్చేలా ఉత్సవాలు నిర్వహించాం అని చెప్పారు. ఇక, తెలుగు సినీ చరిత్ర గురించి ప్రస్తావించిన సీఎం చంద్రబాబు.. భక్త ప్రహ్లాద నుంచి బాహుబలి వరకు తెలుగు చిత్రసీమ ఎన్నో ప్రయోగాలు చేసింది. ఎన్టీఆర్, ఏఎన్ఆర్, శోభన్‌బాబు వంటి మహానటులు కృష్ణాజిల్లా నుంచే వచ్చి సినిమా రంగానికి దిక్సూచిగా నిలిచారు.. పవన్ కల్యాణ్, బాలకృష్ణ వంటి వారు తెలుగు సినిమాను మరింత ఉన్నత శిఖరాలకు తీసుకెళ్తున్నారు అని కొనియాడారు. కృష్ణాజిల్లా సంపద సృష్టిలో, వ్యాపార చొరవలో ఎప్పుడూ ముందే ఉంటుందని సీఎం ప్రత్యేకంగా ప్రశంసించిన విషయం విదితమే..

## అమరావతిపై సజ్జల వ్యాఖ్యలు దుర్మార్గం

### రాజధాని లేకుండా చేసి..ఇప్పుడు మాట్లాడుతారా మండిపడ్డ మంత్రి నారాయణ

అమరావతి,జనవరి10: అమరావతిపై వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారాయణ కౌంటర్ ఇచ్చారు. శనివారం నాడు ఉండవల్లిలోని సీఎం క్యాంప్ ఆఫీసు వద్ద మీడియాతో మంత్రి మాట్లాడుతూ.. వైసీపీ దృష్టిలో రాష్ట్ర



రాజధాని ఎక్కడో చెప్పాలన్నారు. అమరావతి రాజధాని అని తమకు పూర్తి క్లారిటీ ఉందని.. వైసీపీ కూడా రాజధానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. రివర్ బెడ్‌కు రివర్ బేసిన్‌కు తేడా తెలియకుండా మాట్లాడారని వ్యాఖ్యలు చేశారు. చాలా నగరాలు రివర్ బేసిన్‌లోనే మహా నగరాలుగా అభివృద్ధి చెందాయని మంత్రి తెలిపారు.ల్గ÷తులతో మాట్లాడటానికి ఇష్టపడని నాయకులు ఇప్పుడు లేనిపోని ప్రేమ చూపిస్తారని మంత్రి నారాయణ మండిపడ్డారు. గత ప్రభుత్వ నిర్వాకంతోనే అమరావతి పనులు ఆలస్యంగా ప్రారంభమయ్యాయని విమర్శలు గుప్పించారు. అమరావతి నిర్మాణ పనులకు పారదర్శకంగా టెండర్లు పిలిచామని స్పష్టం చేశారు. రాజధానిపై బురద జల్లే ఉద్దేశంతో అనవసర ఆరోపణలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.తెలంగాణ సెక్రటేరియట్‌లో కేవలం మంత్రులు, వారి శాఖలు, అధికారులు మాత్రమే ఉండేలా నిర్మించారన్నారు. కానీ అమరావతిలో నిర్మించే సెక్రటేరియట్‌లో మంత్రులు, సిబ్బంది, హెచ్‌వోడీలు, ఇతర కార్పొరేషన్లు అన్నీ ఒకేచోట ఉండేలా నిర్మిస్తున్నామని వివరించారు. ప్రజలకు పాలన దగ్గరగా ఉండే విధంగా అన్ని నిర్మాణాలు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. రాజధానిపై మాట్లాడే ముందు జగన్ స్టడీ చేసి మాట్లాడాలని మంత్రి నారాయణ హితవుపలికారు.

# జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి మాట్లాడరు

**నదీ తీరాల్లోనో నాగరికత వెల్లి విరిసింది**

**సింధూ నాగరికత గురించి జగన్ చదివితే మంచిది**

**గొడవలు పడితే నష్టపోయేది తెలుగువారే**

**మీడియాతో ముఖ్యమంత్రి చంద్రబాబు**

అమరావతి,జనవరి 10: నీటి విషయంలో గొడవలు పడితే నష్టపోయేది తెలుగు ప్రజలేనని ముఖ్యమంత్రి చంద్రబాబు వ్యాఖ్యానించారు. రెండు తెలుగురాష్ట్రాలు బాగుండేలా చూడటం తప్పెలా అవుతుందని ప్రశ్నించారు. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్నారు. తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్‌లో సీఎం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. రాయలసీమకు నీరందించామనటానికి పట్టిసీమ ప్రత్యక్ష ఉదాహరణ అని గుర్తుచేశారు. ఆ ప్రాజెక్టు ఫలితంగానే ఉద్యానరంగం అభివృద్ధి చెందిందన్నారు. పూర్తిచేయకుండా 2020లోనే నిలిపివేసిన రాయలసీమ లిఫ్ట్‌తో స్వార్థరాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం మట్టిపనులు చేసి రూ.900కోట్లు బిల్లులు చేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రయోజనాలే తమకు ముఖ్యమని, నీటి విషయంలో రాజీపడేది లేదని మరోసారి స్పష్టం చేశారు. జగన్‌కు నాగరికత తెలిస్తే నదుల గురించి దుష్ప్రచారం చేయరని చంద్రబాబు



అన్నారు. సింధు నాగరకత ఎలా వచ్చిందో అతను తెలుసుకుంటే మంచిదని హితవు పలికారు. దేశ రాజధాని దిల్లీ సహా ప్రధాన నగరాలు ఎక్కువగా నదీ తీరాల వెంబడి ఉండబట్టే అభివృద్ధి చెందాయని తెలిపారు. నదులు ఎక్కడ పుడతాయో, నాగరికత ఎక్కడ మొదలైందో జగన్ కి తెలియదని ముఖ్యమంత్రి ఎద్దేవా చేశారు. ఈ సందర్భంగా ప్రతిపక్ష నేత వైఎస్ జగన్ ఇటీవల చేసిన వ్యాఖ్యలపై స్పందిస్తూ కీలక వ్యాఖ్యలు చేశారు. జగన్ కు కనీసం సింధూ నాగరికత గురించి కూడా అవగాహన లేదని మండిపడ్డారు. నదీగర్భానికి, నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహించారు. దేశ రాజధాని ఢిల్లీ సహా ప్రధాన నగరాలు నదీతీరాల వెంబడి ఉన్నందునే అభివృద్ధి చెందాయని అన్నారు. అంతేకాదు లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలు నదీ పరివాహక ప్రాంతంలోనే ఉన్నట్లు చెప్పుకొచ్చారు. ప్రజలు బుద్ధి చెప్పినా.. రాజధానిపై ఇప్పటికీ విషం చిమ్ముతూనే ఉన్నారని జగన్ పై నిప్పులు చెరిగారు చంద్రబాబు. లండన్ సహా ప్రపంచంలోని ప్రముఖ నగరాలూ నదీతీర ప్రాంతాల్లోనే ఉన్నాయని వివరించారు. నదీ గర్భానికి.. నదీ పరివాహక ప్రాంతానికి తేడా తెలియకుండా వైకాపా నేతలు మాట్లాడుతున్నారని మండిపడ్డారు. ప్రజలు బుద్ధి చెప్పినా రాజధానిపై విషం చిమ్మటం మానట్లేదని ఆగ్రహం వ్యక్తం చేసారు. వచ్చే రెండేళ్లలో రాష్ట్రంలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు. నీటిని సద్వినియోగ చేసుకుంటున్నాం కాబట్టే రాయలసీమలో హార్టికల్చర్ అభివృద్ధి చెందిందన్నారు. దేశంలోనే ఉద్యాన రంగంలో మొదటి స్థానంలో ఉన్నాం.. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్ వన్ స్థానానికి వెళ్తామని పేర్కొన్నారు.ఏపీలో రానున్న రెండేళ్లలో నీటి కొరత లేకుండా ప్రణాళికలు రూపొందించాం. దేశంలోనే ఉద్యానవన రంగంలో అగ్రస్థానంలో ఉన్నాం. రానున్న పదేళ్లలో ప్రపంచంలోనే నెంబర్-1గా నిలుస్తాం. దేశంలో ప్రతి రాష్ట్రం మనల్ని చూసి నేర్చుకునేలా ముందుకు సాగుతాం. నీటి విషయంలో గొడవలకు పోతే నష్టపోయేది తెలుగు ప్రజలే. రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు బాగుండాలనుకోవడం తప్పా?. మిగులు జలాలను సద్వినియోగం చేసుకుంటే రాష్ట్రాలు సుభిక్షంగా ఉంటాయన్న విషయం ఆయనకి అర్థం కావడం లేదు. రాయలసీమకు నీరు అందించామన దానికి పట్టిసీమే ప్రత్యక్ష ఉదాహరణ. పట్టిసీమ ద్వారా రాయలసీమపై మాకున్న చిత్తశుద్ధిని చాటుకున్నాం. అందుకే ప్రజలు మా పాలన కోరుకున్నారు. పట్టిసీమ వల్లే రాయలసీమలో ఉద్యానరంగం అభివృద్ధి పూర్తి చేయకుండా 2020లోనే నిలిపివేశారు. రాయలసీమ లిఫ్ట్ పేరుతో స్వార్థ రాజకీయాలు చేస్తున్నారు. కేవలం మట్టి పనులు చేసి రూ.900 కోట్లు బిల్లులు క్లయిమ్ చేసుకున్నారంటే ఆ ప్రభుత్వంలో దోపిడి ఏ విధంగా జరిగిందన్న విషయం ప్రజలు గమనించారు. రాయలసీమను రత్నాల సీమగా మార్చే సత్తా మాకుంది. తెలంగాణతో మాకు ఉన్న సమస్యలు పరిష్కరించుకుంటాం. రాజకీయాల కోసం సెంటిమెంట్లు రెచ్చగొట్టం' అని సీఎం చంద్రబాబు చెప్పారు.

# వైద్యులు బిజీగా ఉన్నా...పేదలను విస్మరించరాదు

### ఒక్కరోజైనా గ్రామాలకు తరలి సేవలు అందించాలి

### రంగరాయ మెడికల్ కాలేజీ పూర్వ విద్యార్థులతో పవన్

కాకినాడ,జనవరి10: వైద్యులు ఎంత బిజీగా ఉన్నప్పటికీ, కనీసం నెలలో ఒక్క రోజైనా గ్రామీణ, గిరిజన ప్రాంతాలకు వెళ్లి నిరుపేదలకు సేవ



అందించాలని వైద్య విద్యార్థులనుద్దేశించి ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ కోరారు. వైద్య వృత్తి కేవలం ఒక ఉద్యోగం కాదని, అది మానవత్వంతో కూడిన దైవ కార్యమని పవన్ అన్నారు. పవన్ కల్యాణ్ శనివారం కాకినాడలో రంగరాయ మెడికల్ కాలేజ్ లో పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో పాల్గొని పలు కీలక వ్యాఖ్యలు చేశారు. పూర్వ విద్యార్థులు రూ.10.11కోట్లతో నూతన భవనాన్ని నిర్మించడానికి ముందుకు రావడం ఎంతో అభినందించాల్సిన విషయం అన్నారు. ప్రతి కళాశాల పూర్వ విద్యార్థులు ఇలా ఆలోచిస్తే ఏ కళాశాలా ప్రైవేటు పరం కాదని, యువతలో విశాల దృక్పథం రావాలని ఆకాంక్షించారు డిప్యూటీ సీఎం పవన్. విద్యావంతులు కులమతాలకు అతీతంగా సమాజం గురించి ఆలోచించాలని, ఇరుకు మనస్తత్వాలు అభివృద్ధికి ఆకటంగా మారుతాయని పవన్ కల్యాణ్ అన్నారు. అరకు ప్రాంతంలో సికిల్ సెల్ అనీమియా బాధితుల కోసం దాతల సహకారంతో బ్లడ్ బ్యాంక్ నిర్మిస్తున్నామని వెల్లడించారు.ఇదే సందర్భంగా రాంకోసలో ఆధునికీకరణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వైద్యులతో పవన్ ముఖాముఖి నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల ప్రజలకు వైద్య సేవలు అందించాలని కోరారు. వైద్య నిపుణులు తమ సేవలు విస్తరించాలని సూచించారు. విద్యావంతులు కులమతాలకు అతీతంగా ఆలోచించాలని డిప్యూటీ సీఎం కోరారు. కళాశాల అభివృద్ధికి పూర్వ విద్యార్థులు ఎంతో కృషి చేస్తున్నారంటూ పవన్ ప్రశంసించారు.

వైద్యులు మానవతాదృక్పథంతో ప్రజా సేవ చేయాలని సూచించారు. డాక్టర్లు.. ఎంత బిజీగా ఉన్నా నెలలో ఒకసారైనా గిరిజన ప్రాంతాలకు వెళ్లాలన్నారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గం పరిధిలోని గొల్లప్రోలు హౌసింగ్ కాలనీ వద్ద నూతనంగా నిర్మించిన బ్రిడ్జిని శనివారం ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ పరిశీలించారు. సుద్దగడ్డ కాలువపై నిర్మించిన వంతెన పనుల నాణ్యతను పరిశీలించి.. అధికారుల నుంచి వివరాలు తెలుసుకున్నారు. సుద్దగడ్డ కాలువపై పవన్ ఆదేశాలతో రూ.3.05 కోట్ల అంచనా వ్యయంతో రోడ్లు భవనాల శాఖ ఈ వంతెన నిర్మించింది.

2024 సెప్టెంబర్‌లో ఉప ముఖ్యమంత్రి పిఠాపురం పర్యటనలో భాగంగా హౌసింగ్ కాలనీ సందర్శనకు వచ్చిన సందర్భంలో వరద ముంపులో ఉంది. పడవపై వెళ్లి కాలనీవాసుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలువకు వరద వచ్చిన ప్రతిసారి ముంపునకు గురవుతోందని, రాకపోకలకు ఇబ్బంది పడుతున్నామని హౌసింగ్ కాలనీ వాసులు చెప్పారు. ఆ సందర్భంలో కాలువపై బ్రిడ్జి నిర్మాణానికి ఉప ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఆ మేరకు కార్యాచరణ రూపొందించి హామీ నెరవేర్చారు.

## పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం

న్యూఢిల్లీ,జనవరి10: రాజధాని అమరావతి నిర్మాణం, నదుల అనుసంధానం, రాయలసీమ ప్రాంతీయ సమగ్రాభివృద్ధికి నిధులు కేటాయించాలని కేంద్ర ప్రభుత్వాన్ని ఏపీ ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ కోరారు. కేంద్ర ప్రీ బడ్జెట్ భేటీలో ఈ మేరకు పలు ప్రతిపాదనలను కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌కు అందజేశారు. విశాఖపట్నం ఆర్థిక ప్రాంతీయ అభివృద్ధి కేంద్రానికి కేంద్ర బడ్జెట్‌లో రూ.5 వేల కోట్లు కేటాయించాలి. నదుల అనుసంధానానికి చేయూత ఇవ్వడంతో పాటు, పోలవరం -నల్లమల సాగర్ లింకు ప్రాజెక్టుకు ఆర్థికసాయం చేయండని కోరారు. పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుకు వచ్చే బడ్జెట్‌లోనే నిధులు కేటాయించాలి. రాజస్థాన్‌లో 11 నదులను అనుసంధానం చేసే రూ.40 వేల కోట్ల ప్రాజెక్టును కేంద్రం చేపట్టింది. అదే తరహాలో.. కరవు పీడిత ప్రాంతాలకు తాగునీరు, పారిశ్రామిక అవసరాలను తీర్చేందుకు రూ.58,700 కోట్ల ప్రాథమిక అంచనాలతో చేపట్టే... పోలవరం -నల్లమల సాగర్ లింక్ ప్రాజెక్టుకు కేంద్రం తోడ్పాటు అందించాలని పయ్యావుల కేశవ్ కేంద్రానికి విజ్ఞప్తి చేశారు.రాష్ట్రానికి అత్యధిక స్థాయిలో రెవెన్యూ గ్రాంటులు మంజూరు చేయాలి. సాస్కి, పూర్వోదయ పథకాల కింద నిధులు కేటాయించాలని అన్నారు. ఏప్రిల్ 1 నుంచి 16వ ఆర్థిక సంఘం సిఫార్సులు అమల్లోకి వస్తున్నందున అత్యధిక రెవెన్యూ గ్రాంట్లతో పాటు, భారీ మొత్తంలో పన్నుల పంపిణీ చేయాలి. సాస్కి పథకం కింద రాష్ట్రాల్లో మూల ధన పెట్టుబడులకు ప్రత్యేక సాయం చేయాలన్న కేంద్రం నిర్ణయం శుభ పరిణామం. ఈ పథకం కింద వచ్చే ఏడాది కూడా అధిక కేటాయింపులు కొనసాగించాలి. విద్య, ఆరోగ్యం, వ్యవసాయం, జీవనోపాధి కల్పించే ప్రాజెక్టులకు అనుగుణంగా పూర్వోదయ మార్గదర్శక సూత్రాలను అమలు చేయాలి. వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక అభివృద్ధి ప్యాకేజీని అమలు చేయాలని రాష్ట్ర విభజన చట్టంలో సూచించారు. దీనిలో భాగంగా.. రాయలసీమ హార్టికల్చర్ అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయాలి. వచ్చే మూడేళ్లలో రూ.41 వేల కోట్లతో రాయలసీమ ప్రాంతంలో సమగ్ర అభివృద్ధి ప్రణాళికలు అమలు చేయడం వల్ల అది అంతర్జాతీయ హార్టి కల్చర్ కేంద్రంగా మారుతుందన్నారు.

# అదుపులోకి వచ్చిన బ్లో ఔట్,, పూర్తిగా ఆగిపోయిన మంటలు

### స్వదేశీ పరిజ్ఞానంతోనే అదుపుచేసిన ఓఎన్‌జిసి.. ఊపిరి పీల్చుకున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు

కోనసీమ,జనవరి 10: డా.బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఇరుసుమండ వద్ద బ్లోఔట్ మంటలు అదుపులోకి వచ్చాయి. దీంతో అధికారులు, ప్రజలు ఊపిరి పీల్చుకున్నారు. ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం శకలాలను పూర్తిగా తొలగించిందని.. పూర్తి దేశీయ పరిజ్ఞానంతోనే ఓఎన్జీసీ సిబ్బంది మంటలార్పిందని తెలిపారు. అతి తక్కువ సమయంలోనే ప్రమాదాన్ని నియంత్రించి, ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించామని తెలిపారు. కష్ట సమయంలో సమర్థవంతంగా పనిచేసిన అధికారుల కృషి అభినందనీయమని కొనియాడారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపడతామని తెలిపారు. ఈనెల 5న ఓఎన్జీసీ యాజమాన్యంలోని మోరి-5 బావిలో గ్యాస్ లీక్ కారణంగా పెద్దఎత్తున మంటలు చెలరేగాయి. దాదాపు 20 మీటర్ల ఎత్తున భారీ



అగ్నికీలలు ఎగిసిపడటంతో స్థానికులు తీవ్ర భయాందోళనకు గురయ్యారు. మంటల నేపథ్యంలో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామాలకు చెందిన సుమారు 500- 600 మందిని సురక్షిత ప్రాంతాలకు తరలించారు. ఈ ప్రమాదంలో ఎటువంటి ప్రాణనష్టం జరగలేదు. అలాగే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వయంగా పరిస్థితిని సమీక్షించారు. జిల్లా అధికారులు, ఓఎన్జీసీని సమన్వయం చేసి మంటలను అదుపు చేయాలని ఆదేశించారు. ఈ మేరకు మంటలను అధికారులు అదుపులోకి తెచ్చారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు ఈరోజు (జనవరి 10) ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి. బ్లోఔట్ పూర్తిగా అదుపులోకి వచ్చింది. బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఓఎన్జీసీ నిపుణులు సంబరాలు చేసుకున్నారు. బ్లోఔట్ ప్రాంతంలో స్వీట్స్ తినిపించుకుని సంతోషం వ్యక్తం చేశారు. అలాగే బ్లోఔట్ అదుపులోకి రావటంతో ఇరుసుమండ, లక్కవరం, గుబ్బలపాలెం గ్రామ ప్రజలంతా ఊపిరి పీల్చుకున్నారు. ఇకపై ఓఎన్జీసీ కార్యకలాపాలు పూర్తిగా నిలిపివేయాలని స్థానిక గ్రామాల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.ఓఎన్జీసీ విపత్తు నిర్వహణా బృందం, ఢిల్లీ, ముంబై నుంచి వచ్చిన నిపుణులు, స్థానిక అగ్నిమాపక దళాలు కలిసి మంటలను అదుపులోకి తీసుకొచ్చేందుకు ఎంతో కృషి చేశారు. నీటి గొడుగు, కూలెంట్ ద్రవాలు, డెబ్రిస్ తొలగింపు వంటి చర్యలతో మంటల తీవ్రత తగ్గించారు. చివరకు శనివారం ఉదయానికి మంటలు పూర్తిగా తగ్గుముఖం పట్టాయి.

## సంక్రాంతి ముగ్గులు తెలుగు వారి సాంప్రదాయానికి, పండుగ శోభకు ప్రతికలు

– గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య రాజు







**చౌటుప్పల్ జనవరి 10 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని ట్రినిటీ విద్యాసంస్థలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు నిర్వహించారు. అనంతరం విద్యార్థులకు రంగోలి పోటీలను నిర్వహించారు. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చౌటుప్పల్ మండల చైర్మన్ వెన్ రెడ్డి సంధ్య రాజు పాల్గొని తన చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సంక్రాంతి ముగ్గులు (రంగోలి) తెలుగు వారి సాంప్రదాయానికి, పండుగ శోభకు ప్రతీకలు అని అన్నారు. భోగి నుండి కనుమ వరకు ఇళ్ల ముందు వేసే రంగురంగుల చుక్కల ముగ్గులు, గొబ్బెమ్మలు, పూల అలంకరణలు సిరిసంపదలను, ఆహ్లాదాన్ని సూచిస్తాయని తెలిపారు. ఇవి రైతులకు కొత్త పంట వచ్చిన ఆనందాన్ని, కుటుంబ ఐక్యతను మరియు ప్రకృతికి కృతజ్ఞతను తెలుపుతాయని అన్నారు. ఇలా ఇంత చక్కటి కార్యక్రమాన్ని విద్యార్థులతో ముందస్తుగా నిర్వహించిన ట్రినిటీ విద్యాసంస్థల ప్రిన్సిపల్ ఉజ్జిని మంజుల, చైర్మన్ కే వి బి కృష్ణారావును ఈ సందర్భంగా అభినందించారు.హౌ అనంతరం రంగోలిలో విజేతలుగా నిలిచిన విద్యార్థినిలకు బహుమతులను అందజేశారు. ఇట్టి కార్యక్రమంలో విద్యాసంస్థల అధ్యాపకులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## తెలంగాణ షెడ్యూల్డ్ కులాల

### ఆధ్యాయన కేంద్రంలో ఉచిత శిక్షణ దరఖాస్తులకు ఆహ్వానం

**హనుమకొండ, 10 జనవరి 2026 (సాక్ష్యం)** ఉమ్మడి వరంగల్ జిల్లాలోని డిగ్రీ పూర్తి చేసిన ఎస్సీ, ఎస్టీ, బి.సి, మైనారిటీ మరియు దివ్యాంగుల నిరుద్యోగులకు తెలంగాణ షెడ్యూల్డ్ కులాల ఆధ్యాయన కేంద్రం ద్వారా 5 మాసాల పాటు వివిధ రాష్ట్ర స్థాయి పోటీ పరీక్షలతో పాటు, ఆర్.ఆర్.బి, బ్యాంకింగ్ మరియు స్టాఫ్ సెలక్షన్ కమిషన్ వంటి పోటీ పరీక్షలకు ఉచిత శిక్షణకు దరఖాస్తు చేసుకొనుటకు 09.01.2026 నుంచి 30.01.2026 వరకు http://tsstudycircle.co.in/ వెబ్ సైట్ నందు వార్షిక ఆదాయం 3 లక్షల వరకు ఉన్నటువంటి వారు ఆన్ లైన్ లో మాత్రమే దరఖాస్తు చేసుకోవలయును. అర్హులైన వారికి 08.02.2026 (ఆదివారం) న తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ క్యాస్ట్ స్టడీ సర్కిల్ హైదరాబాద్ వారిచే హన్మకొండలో ఉదయం 11 నుండి మధ్యాహ్నం 1 వరకు పరీక్ష నిర్వహించబడుతుంది. ప్రవేశ పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు 20.02.2026 నుంచి 19.07.2026 వరకు ఆర్టిసి కాలనీ వడ్డేపల్లి, హన్మకొండ నందు గల స్టడీ సర్కిల్ లో తరగతులు నిర్వహించబడుతాయి. శిక్షణ కాలమలో ఉచిత భోజన, వసతితో పాటు అనుభవం కలిగిన అధ్యాపకులచే శిక్షణ ఇవ్వడం జరుగుతుంది. ఇంతకు ముందు ఏదేని ప్రభుత్వ సంక్షమ శాఖ ద్వారా శిక్షణ పొందిన వారు అనర్హులు. పూర్తి వివరములకు http://tsstudycircle.co.in/ లో చూడగలరు.ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలి అని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి సంస్థ హన్మకొండ జిల్లా అధికారి బి.నిర్మల గారు షెడ్యూల్డ్ కులాల అధ్యయన కేంద్రం ఉమ్మడి వరంగల్ జిల్లా గౌరవ సంచాలకులు డా.కె.జగన్ మోహన్ తెలిపారూ

## విశాల భారతి హై స్కూల్‌లో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు










**చౌటుప్పల్ జనవరి 10 (సాక్ష్యం)** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూషన్స్ వారి ఆధ్వర్యంలో నిర్వహించే విశాల భారతి హై స్కూల్ నందు శనివారం ముందస్తు సంక్రాంతి సంబరాలు అంబరాన్ని అంటాయి. విశాల భారతి విశాలమైన ఆవరణంలో గ్రామీణ వాతావరణం, సంస్కృతి, సంప్రదాయాలు ఉట్టిపడేలా, సంక్రాంతి సంబరాలు నిర్వహించడం జరిగింది. విద్యార్థులకు భోగి పళ్ళు పోయడం, హరిదాసు సంకీర్తనలు, భోగి మంటలు చుట్టూ విద్యార్థులు చేరి ఆడడం వంటి కోలాహలం వాతావరణం లో విద్యార్థులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశాల భారతి హై స్కూల్ కరస్పాండెంట్ వీసం చైతన్య క్రాంతి వర్ధన్ రెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోడెల ఆంజనేయులు, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యం: ఎమ్మెల్యే వేముల



**చిట్యాల జనవరి 10(సాక్ష్యం);** కాంగ్రెస్ పార్టీతోనే అభివృద్ధి సాధ్యమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు.రానున్న మున్సిపల్ ఎన్నికల్లో భాగంగా శనివారం చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో విస్తృత స్థాయి ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న సంక్షమ పథకాలను ప్రజలకు వివరిస్తూ చిట్యాల మున్సిపాలిటీని మరింత అభివృద్ధి చేస్తానని అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షమ పథకాలు అందించడానికి కృషి చేస్తున్నామని రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు.ఈ కా ర్య క్ర మం లో మున్సిపాలిటీ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పోకల దేవదాస్, పందిరి శ్రీనివాస్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గుడిపాటి లక్ష్మ నరసింహ, పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య, సర్పంచ్ ల ఫోరం అధ్యక్షులు కాటం వెంకటేశం,నాయకులు మారగొని ఆంజనేయులు గౌడ్,వనమా వెంకటేశ్వర్లు, ఎద్దులపూరి కృష్ణ, ఏనుగు రఘుమా రెడ్డి, జనగాం రవీందర్ గౌడ్, గుండెబోయిన సైదులు, గంట్ల శ్రీనివాస్ రెడ్డి, దాసరి నరసింహ, శ్రవణ్ రెడ్డి, సల్ల రాజు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ గాయత్రి కళాశాలలో ఘనంగా ముందస్తు సంక్రాంతి సంబరాలు

– విద్యార్థులకు రంగోలి పోటీలు













**చౌటుప్పల్ జనవరి 10 (సాక్ష్యం )** చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని శ్రీ గాయత్రి కళాశాల ఆధ్వర్యంలో వి వి ఆర్ ఫంక్షన్ హాల్ లో ముందస్తుగా సంక్రాంతి సంబరాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలకు రంగోలి పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల కరస్పాండెంట్ భీమిడి సుభాష్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు.అనంతరం విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ.. ఈ పండుగ మన సంస్కృతికి, సాంప్రదాయానికి నిదర్శనం. ముగ్గులు మన జీవితాల్లో శు భాన్ని, సిరులను, ఆనందాన్ని తెస్తాయి అన్నారు. ఈ పోటీలో విద్యార్థినులు ప్రతి ఒక్కరూ తమ సృజనాత్మకతను, కళానైపుణ్యాన్ని, సాంప్రదాయాన్ని పండుగ స్ఫూర్తిని ప్రదర్శించారు., తాము వేసే ముగ్గులలో గెలిచినా, ఓడినా మనం ఏం నేర్చుకున్నాం అన్నదే ముఖ్యం అని అన్నారు.చౌటుప్పల్ లో కళాశాల స్థాపించి 10 సంవత్సరాలు పూర్తి చేసుకున్నామని,కళాశాల లో చదివిన ఎందరో విద్యార్థిని, విద్యార్థులు డాక్టర్స్ , ఇంజనీర్లు,అకౌంటెంట్లు,గాను వివిధ రంగాలలో సేవలు అందించడం ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు . శ్రీ గాయత్రి కాలేజీ అంటే ఉత్తమ విద్య మరియు క్రమశిక్షణకు మారుపేరుగా నిలిచిందని తెలిపారు. ఎలాంటి లాభాపేక్ష లేకుండా సేవభావం తో కాలేజీని నడుపుతున్నామని,రాబోయే వార్షిక పరీక్షలు జాతీయ స్థాయి పరీక్షలు ఐన నీట్ , జె ఈ ఈ లో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి అని విద్యార్థులకు సూచించారు. అనంతరం కళాశాల చైర్మన్ బండారు మయూర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశ భవిష్యత్ మొత్తం విద్యార్థులు,యువత చేతులలో ఉ న్నదని విద్య వల్ల విద్యార్థుల జీవితాన్ని మార్చుకోవచ్చునని చదువులో రాణిస్తే గౌరవం డబ్బు వాటంతట అవే వస్తాయని తెలిపారు. సమయం బంగారం లాంటిదని ఒక్క నిమిషం కూడ వృధా చేయవద్దని, చెడు వ్యసనాలకు బానిసలు చెయ్యి జీవితాలను అంతం చేసుకోవద్దు అని విద్యార్థులకు సూచించారు. జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలంటే కష్టపడి, ఇష్టపడి చదవడం ఒకటే మార్గమని, సమాజానికి ఉత్తమమైన సేవలందిస్తూ మీకు, మీ తల్లిదండ్రులకు కళాశాలకు మంచి పేరు తీసుకుని రావాలని తెలిపారు. అనంతరం విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థినీ విద్యార్థులు సాంప్రదాయ దుస్తులలో కార్యక్రమానికి విచ్చేసి సందడి చేశారు. భోగి మంటలు వేసి ఆటపాటలతో ,నృత్యాలతో కన్నుల విందు చేశారు. ఈ కార్యక్రమంలో శ్రీ గాయత్రి జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దయాకర్ , డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ ఆంజనేయులు,జూనియర్ కాలేజీ, డిగ్రీ కాలేజీ అధ్యాపకులు, కళాశాల సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## ఓపియం హస్క్ విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్

– 54 వేల విలువ గల తొమ్మిది కిలోల ఓపియం హస్క్, మొబైల్ స్వాధీనం



**చిట్యాల జనవరి10(సాక్ష్యం);** అక్రమంగా ఓపియం హస్క్ అనే మాదకద్రవ్యాన్ని లారీ డ్రైవర్లకు విక్రయిస్తున్న నిందితున్ని అరెస్టు చేసినట్లు నల్గొండ డీఎస్పీ కే శివరాం రెడ్డి తెలిపారు. శనివారం చిట్యాల పట్టణ కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నల్గొండ జిల్లా చిట్యాల పట్టణ శివారులో జాతీయ రహదారి 65 పై ఉన్న దూన్ పంజాబీ దాబా లో ఉత్తరాఖండ్ రాష్ట్రంలోని డెహ్రాడూన్ కు చెందిన దాబా యజమాని గుర్నిత్ సింగ్ గత కొంతకాలంగా నిషేధిత మాదకద్రవ్యమైన ఓపియం పాపి హస్క్ ఉందని దానిని దాబాలోని కస్టమర్లకు విక్రయించేందుకు ప్రయత్నిస్తున్నాడని వచ్చిన సమాచారం మేరకు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ సిబ్బందితో కలిసి శుక్రవారం రాత్రి సుమారు 10 గంటలకు దాబాకు వెళ్లి యజమాని గుర్నిత్ సింగ్ నిషేధిత ఓపియం పాపి హస్క్ ను వాహనదారులకు విక్రయిస్తుండగా పట్టుబడి చేశారు. అనంతరం ఎస్సై మామిడి రవికుమార్ దాబా యజమానిని విచారించగా సులభంగా డబ్బు సంపాదించేందుకు గాను లారీ డ్రైవర్ల నుండి తాను ఓపిఎం పాపి హస్కును ఒక్క కిలో రూ.1800 కొనుగోలు చేసి దానిని తిరిగి కిలో రూ.6000 చొప్పున వాహన దారులకు విక్రయిస్తున్నట్లు ఒప్పుకున్నాడు. కొద్దిరోజుల క్రితం 10 కిలోల ఓపియం పాపి హస్క్ కొనుగోలు చేసి అందులో సుమారు ఒక కిలో కస్టమర్లకు విక్రయించి మిగిలిన 9 కిలోల ఓపియం పాపి హస్కును దాబా లోని తన గదిలో దాచి పెట్టినట్లు తెలిపారు. దాబా యజమాని నుండి 54000 రూపాయల నగదు, 9 కిలోల ఓపియం పాపి హస్క్, ఒక స్మార్ట్ ఫోన్ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. నల్గొండ డిఎస్పి కే శివరాంరెడ్డి పర్యవేక్షణలో నార్కెట్పల్లి సీఐ కే నాగరాజు ఆధ్వర్యంలో ఎస్సై ఎం రవికుమార్ స్టేషన్ సిబ్బంది లు చేసిన పనికి డీఎస్పీ వారిని అభినందించారు. ఈ సమావేశంలో నార్కట్పల్లి సీఐ కైకూరు నాగరాజు చిట్యాల ఎస్ఐ మామిడి రవికుమార్ మునుగోడు ఎస్సై ఇరుగు రవి తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ రహదారిపై ట్రాఫిక్ అంతరాయం లేకుండా ప్రత్యేక చర్యలు: ఎస్పీ శరత్ చంద్ర పవర్





**చిట్యాల జనవరి 10 (సాక్ష్యం);** సంక్రాంతి పండుగ సందర్భంగా స్వగ్రామాలకు వెళ్లే ప్రయాణికులు, పర్యాటకుల రాకపోకలతో నేషనల్ హైవే రహదారులపై ట్రాఫిక్ రద్దీ అధికంగా ఉండే అవకాశం ఉన్నందున, ఎలాంటి అవాంతరాలు కలగకుండా జిల్లా పోలీస్ శాఖ సమగ్ర కార్యాచరణ అమలు చేస్తోందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, ఐపీఎస్ తెలిపారు.ఈ సందర్భంగా చిట్యాలలో జాతీయ రహదారి 65 పై ట్రాఫిక్ ను పరిశీలించి మాట్లాడారు.జిల్లా పరిధిలోని నేషనల్ హైవే వెంబడి ట్రాఫిక్ సజావుగా కొనసాగేందుకు అదనపు ట్రాఫిక్ పోలీసులు, క్యూఆర్టీ బృందాలు, హైవే పెట్రోలింగ్ వాహనాలను మోహరించామని తెలిపారు. ముఖ్యంగా ప్రమాదాలకు ఆస్కారం ఉన్న ప్రాంతాలు, జంక్షన్లు, టోల్ ప్లాజాలు, ధాబాలు, హోటళ్ల వద్ద ప్రత్యేకంగా బందోబస్తు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.డ్రోన్ కెమెరాలతో నిరంతర పర్యవేక్షణ నేషనల్ హైవే పై ట్రాఫిక్ పరిస్థితిని రియల్ టైమ్‌లో పర్యవేక్షంచేందుకు డ్రోన్ కెమెరాలను వినియోగిస్తున్నామని జిల్లా ఎస్పీ గారు తెలిపారు.డ్రోన్‌ల ద్వారా రద్దీ ఎక్కువగా ఉన్న ప్రాంతాలను గుర్తించి, అక్కడికి వెంటనే ట్రాఫిక్ సిబ్బందిని పంపి ట్రాఫిక్‌ను నియంత్రిస్తున్నామని పేర్కొన్నారు. అక్రమ పార్కింగ్, రాంగ్ రూట్ డ్రైవింగ్, రోడ్డుపై వాహనాలు నిలిపివేయడం వంటి ఉల్లంఘనలను డ్రోన్ పర్యవేక్షణ ద్వారా గుర్తించి తక్షణ చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.భారీ వాహనాల రాకపోకలను సమయానుసారం నియంత్రించడం, అవసరమైన చోట ట్రాఫిక్ డైవర్షన్లు ఏర్పాటు చేయడం, వాహనాలు చెడిపోతే వెంటనే రోడ్డుపై నుంచి తొలగించేందుకు క్రేన్‌లు సిద్ధంగా ఉంచడం జరిగిందన్నారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారు, అతివేగంగా డ్రైవింగ్ చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు ఏవైనా అత్యవసర పరిస్థితుల్లో వెంటనే పోలీస్ హెల్ప్‌లైన్ 100 నంబర్ సంప్రదించాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. ఎస్పీ వెంట నల్లగొండ డిఎస్పి శివరాం రెడ్డి, సిఐ నాగరాజు, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ రాము, చిట్యాల ఎస్సై రవి కుమార్,నార్కట్ పల్లి ఎస్ ఐ విష్ణు, తదితరులున్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇంటింటి ప్రచారం



**చిట్యాల జనవరి 10 (సాక్ష్యం);** చిట్యాల మున్సిపాలిటీ 8వ వార్డులో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యం లో విస్తృతంగా ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా వార్డు ఇంచార్జ్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు,గుడిపాటి లక్ష్మనరసింహ ఆధ్వర్యంలో ఇంటింటికి వెళ్లి ప్రజలను కలుసుకుంటూ, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజాహిత కార్యక్రమాలు, సంక్షమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటిని ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి వాటికి పరిష్కారం చూపడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని రాబోయే మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను భారీ మెజారిటీతో గెలిపించి,చిట్యాల మున్సిపాలిటీలో సమగ్ర అభివృద్ధికి సహకరించాలని ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో పాటి మాధవరెడ్డి,కోనేటి యాదగిరి,అద్దెల లింగారెడ్డి,కుక్కల మోహన్,జిట్టా రవి,బోయ నరసింహ,జిట్ట మల్లేష్,బోయ నరేష్,రుద్రారపు లింగయ్య,జాకి నాగరాజు,జిట్ట శ్రీకాంత్,జిట్ట కిరణ్,జిట్టా సాయి,బోడ రాకేష్,ఎండి ముఖన్, జిట్ట చిన్న సాయి,రుద్రారపు నరసింహ,బోయ సురేష్, శ్రవణ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు





**ఉప్పల్, జనవరి 10 (సాక్ష్యం)..** బోడుప్పల్ లోని కిరణ్ ఇంటర్నేషనల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీఎస్ఐఆర్...ఐఐసిటి డైరెక్టర్ డా. డి. శ్రీనివాస రెడ్డి, ప్రత్యేక అతిథిగా టాలీవుడ్ సినీ నటి, క్లాసికల్ డాన్సర్, స్పీకర్ ఆశ్రిత వేముగంటి నందూరి విచ్చేశారు. పాఠశాల వ్యవస్థాపకులు కేవల్ చంద్, కిరణ్, నిర్వాహకులు రితేష్ , రూపేష్, ప్రధానోపాధ్యాయురాలు కస్తూరి రెడ్డి, హెచ్ఎం తనుశ్రీ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా మొదట విద్యార్థినీ విద్యార్థులు భగవద్గీత శ్లోకాలను ఆలపించారు. చక్కటి నాట్య ప్రదర్శనలతో, నాటకాలతో అందరినీ అలరించారు. అతిథులు విద్యార్థుల ప్రతిభను ప్రశంసిస్తూ, స్ఫూర్తిదాయకమైన విషయాలను అందజేశారు. ఈ పాఠశాలలో 10 వసంతాలు, ఐదు వసంతాలు పూర్తి చేసుకున్న ఉపాధ్యాయులకు పురస్కారాలు అందజేశారు.

# సంచలన నిర్ణయం తీసుకున్న పవన్ కళ్యాణ్..

## మున్సిపల్ ఎన్నికల బరిలో జనసేన పార్టీ..



**హైదరాబాద్ జనవరి 10 (సాక్ష్యం);** తెలంగాణ మున్సిపల్ ఎన్నికల బరిలోకి జనసేన పార్టీ సంచలన ఎంట్రీ ఇచ్చింది. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య సాగుతున్న త్రిముఖ పోరులో పవన్ కల్యాణ్ నేతృత్వంలోని జనసేన ఒంటరిగా పోటీ చేయాలని నిర్ణయించుకుంది. పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేసేందుకు బూత్ స్థాయి కమిటీలను ఏర్పాటు చేస్తామని.. త్వరలోనే ఎన్నికల కార్యాచరణ ప్రకటిస్తామని జనసేన అధిష్టానం స్పష్టం చేసింది. సర్పంచ్ ఎన్నికల ఫలితాల తర్వాత జరుగుతున్న ఈ పురపాలక ఎన్నికలు అన్ని పార్టీలకు ప్రతిష్టాత్మకంగా మారాయి.తెలంగాణ రాజకీయ ముఖచిత్రం ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల వేడితో రసవత్తరంగా మారింది. అధికార కాంగ్రెస్ పార్టీ, ప్రతిపక్ష బీఆర్ఎస్, బీజేపీల మధ్య సాగుతున్న త్రిముఖ పోరులోకి ఇప్పుడు జనసేన పార్టీ సంచలన ఎంట్రీ ఇచ్చింది. ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల ఫలితాల ఉత్సాహంతో పార్టీలన్నీ పురపాలక ఎన్నికలకు సిద్ధమవుతున్న వేళ.. పవన్ కల్యాణ్ నాయకత్వంలోని జనసేన ఒంటరిగా బరిలోకి దిగుతున్నట్లు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో చర్చనీయాంశమైంది. తెలంగాణలో పార్టీని క్షేత్రస్థాయి నుంచి బలోపేతం చేయడమే లక్ష్యంగా జనసేన అధిష్టానం ఈ నిర్ణయం తీసుకుంది. గత ఎన్నికల్లో బీజేపీతో కలిసి సాగిన జనసేన.. ఈసారి త్వరలో తెలంగాణలో నిర్వహించనున్న మున్సిపల్ ఎన్నికల్లో సొంతంగా పోటీ చేయాలని భావిస్తోంది. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు గాను బూత్ స్థాయి నుండి కమిటీలను ఏర్పాటు చేయాలని నిర్ణయించింది. జనవరి 10వ తేదీన విడుదల చేసిన ప్రకటనలో.. జనసైనికులు, వీరమహిళలు ఎన్నికల ప్రచారానికి సమరోత్సాహంతో సిద్ధం కావాలని పార్టీ పిలుపునిచ్చింది. జనసేన పోటీ వల్ల ప్రధానంగా పట్టణ ప్రాంతాల్లో ఓట్లు చీలిపోయే అవకాశం ఉంది. ఇది అధికార కాంగ్రెస్ లేదా ప్రతిపక్ష బీజేపీ, బీఆర్ఎస్‌లలో ఏ పార్టీకి నష్టం కలిగిస్తుందనేది ఇప్పుడు రాజకీయ విశ్లేషకులకు అంతుచిక్కని ప్రశ్నగా మారింది.మున్సిపల్ ఎన్నికలు పార్టీ గుర్తుపై జరుగుతాయి కాబట్టి.. ఇది ప్రతి పార్టీకి ప్రతిష్టాత్మకమైన అంశంగా చెప్పుకోవచ్చు. సర్పంచ్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు దక్కించుకున్న కాంగ్రెస్.. అదే ఊపును కొనసాగించాలని భావిస్తోంది. ప్రభుత్వ పథకాలు, రుణమాఫీ వంటి అంశాలను ప్రజల్లోకి తీసుకెళ్లి పట్టణ ఓటర్లను ఆకట్టుకోవాలని చూస్తోంది. సర్పంచ్ ఎన్నికల్లో రెండో స్థానంలో నిలిచిన బీఆర్ఎస్, మున్సిపల్ ఎన్నికల ద్వారా తమ పట్టును మళ్ళీ నిరూపించుకోవాలని వ్యూహాలు రచిస్తోంది. ముఖ్యంగా జీహెచ్ఎంసీ పరిసర ప్రాంతాల్లోని మున్సిపాలిటీలపై గులాబీ పార్టీ భారీ ఆశలు పెట్టుకుంది.ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత తెలంగాణలో కూడా జనసేన పట్ల యువతలో ఆసక్తి పెరిగింది. ఈ ఆదరణను ఓట్లుగా మార్చుకునేందుకు పవన్ కల్యాణ్ పకడ్బందీ కార్యాచరణను సిద్ధం చేస్తున్నారు. పార్టీ కమిటీల ఏర్పాటు ద్వారా కార్యకర్తల్లో నూతనోత్సాహం నింపడమే కాకుండా.. త్వరలో ప్రకటించబోయే ఎన్నికల మ్యానిఫెస్టోపై కూడా అందరి కళ్ళు ఉన్నాయి. మొత్తానికి జనసేన రాకతో తెలంగాణ మున్సిపల్ ఎన్నికలు కేవలం మూడు పార్టీల మధ్య కాకుండా చతుర్ముఖ పోరుగా మారే సూచనలు కనిపిస్తున్నాయి.

# స్థానిక మహిళలతో కలిసి ముగ్గేసిన ఎమ్మెల్యే మల్లారెడ్డి



**హైదరాబాద్ జనవరి 11,(సాక్ష్యం న్యూస్ )** సంక్రాంతి పండుగ వేళ మేడ్చల్ నియోజకవర్గం పూడూరులో పండుగ శోభ ఉట్టిపడింది. కిష్టాపూర్ డివిజన్ పరిధిలోని కేఎల్ఆర్ ప్రాంతంలో బీఆర్ఎస్ నాయకుడు ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ముగ్గుల పోటీల్లో ఎమ్మెల్యే మల్లారెడ్డి ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. అతిథిగా రావడమే కాకుండా.. స్వయంగా ముగ్గు వేసి మహిళలను ఉత్సాహపరిచారు. తనదైన పంచ్ డైలాగులతో అందరినీ అలరించే మల్లారెడ్డి.. సంప్రదాయ ముగ్గులు వేయడంలోనూ తన ప్రతిభను చాటుకుని అందరినీ ఆశ్చర్యపరిచారు.సంక్రాంతి పండుగ వేళ మేడ్చల్ నియోజకవర్గంలో పండుగ వాతావరణం నెలకొంది. పూడూరు–కిష్టాపూర్ డివిజన్‌లోని కేఎల్ఆర్ ప్రాంతంలో నిర్వహించిన ముగ్గుల పోటీలు స్థానికులలో కొత్త ఉత్సాహాన్ని నింపాయి. బీఆర్ఎస్ నాయకుడు ఆకిటి నవీన్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకకు మేడ్చల్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి మల్లారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.

**ముగ్గుల పోటీల్లో ఎమ్మెల్యే సందడి..**

సాధారణంగా రాజకీయ సభల్లో తనదైన శైలిలో ప్రసంగించే మల్లారెడ్డి.. ఈ ముగ్గుల పోటీల్లో భిన్నంగా కనిపించారు. కేవలం అతిథిగా వచ్చి విజేతలను ప్రకటించడమే కాకుండా.. స్వయంగా రంగంలోకి దిగి ముగ్గు వేశారు. మహిళలతో కలిసి ఆయన ముగ్గులు వేయడం చూసి అక్కడి వారంతా ఆశ్చర్యపోయారు. ఈ పోటీల్లో పాల్గొన్న స్థానిక మహిళలు రంగురంగుల చుక్కల ముగ్గులు, సంప్రదాయ నమూనాలతో ప్రాంగణాన్ని అలంకరించారు. ఎమ్మెల్యే స్వయంగా తమతో కలిసి ముగ్గులు వేయడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేశారు.మల్లారెడ్డి అంటేనే ఒక ప్రత్యేకమైన సందడి. ఆయన ఎక్కడ ఉన్నా తన మాటలతో.. నవ్వులతో ఆ ప్రాంతాన్ని ఉల్లాసంగా మారుస్తారు. ఆయన రాజకీయ ప్రసంగాల్లో తరచుగా వాడే 'పాలమ్మిన, పూలమ్మిన' డైలాగులు సోషల్ మీడియాలో ఎంతటి ఆదరణ పొందాయో అందరికీ తెలిసిందే. కష్టపడి పైకి వచ్చిన వ్యక్తిగా ఆయన తన గతాన్ని గర్వంగా చెప్పుకుంటారు. అదే ఉత్సాహాన్ని ఇక్కడ ముగ్గుల పోటీల్లో కూడా ప్రదర్శించారు. తనపై వచ్చే సెటైర్లను కూడా సరదాగా తీసుకునే మల్లారెడ్డి.. స్థానిక కమ్యూనిటీతో మమేకమవ్వడంలో ఎప్పుడూ ముందుంటారు.సంక్రాంతికి ముందే గ్రామాల్లో పండుగ శోభ మొదలైందని ఈ పోటీలు నిరూపించాయి. కేవలం మహిళలే కాకుండా పిల్లలు, వృద్ధులు సైతం ఈ వేడుకల్లో పాల్గొని ఆనందంగా గడిపారు. సంప్రదాయ రంగుల వినియోగం, పాతకాలపు ముగ్గుల నమూనాలు తెలుగు సంస్కృతిని ప్రతిబింబించాయి. భారీగా జనం తరలివచ్చినప్పటికీ.. పోలీసులు, స్థానిక సంస్థల సమన్వయంతో కార్యక్రమం ఎలాంటి ఆటంకాలు లేకుండా సురక్షితంగా ముగిసింది. ఇలా మల్లారెడ్డి మాదిరిగా ప్రజాప్రతినిధులు సామాన్యులతో కలిసి పండుగలు జరుపుకోవడం వల్ల.. ప్రజల్లో ధైర్యం, సంతోషం పెరుగుతాయని ఈ కార్యక్రమం నిరూపించింది.

# ప్రపంచ పర్యావరణ సంస్థకు 'ఉత్తమ జాతీయ సేవా పురస్కారం



**హైదరాబాద్ జనవరి 10 (సాక్ష్యం);** 'హైదరాబాద్: గత 14 సంవత్సరాలుగా తెలుగు రాష్ట్రాలతో పాటు భారతదేశ వ్యాప్తంగా పర్యావరణ పరిరక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న 'ప్రపంచ పర్యావరణ సంస్థ' (World Environment Organization)కు అరుదైన గౌరవం దక్కింది. అమెరికా కేంద్రంగా పనిచేస్తున్న 'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్' (MATA) ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో జరిగిన 'సేవా దివాస్' కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థకు "ఉత్తమ జాతీయ సేవా పురస్కారం" (Best National Service Award) ప్రధానం చేశారు.గల్లీ నుండి ఢిల్లీ దాకా పర్యావరణ పరిరక్షణే లక్ష్యంగా, వేలాది ర్యాలీలు, అవగాహన సదస్సులతో లక్షలాది మంది విద్యార్థులు మరియు ప్రజలను చైతన్యపరుస్తున్న ఏకైక సంస్థగా గుర్తించి ఈ అవార్డును అందజేశారు. ఈ పురస్కారాన్ని సంస్థ జాతీయ కార్యదర్శి సాగర్, జాతీయ యువజన విభాగం కార్యదర్శి సుమేర్ , కార్యక్రమ కోఆర్డినేటర్లు రోహిత్ రెడ్డి మరియు శివ స్వీకరించారు.ఈ సందర్భంగా డాక్టర్ భద్ర గారు మాట్లాడుతూ...దేశ విదేశాల్లో ఉన్న తెలుగువారు అన్ని రంగాలలో ముందు వరుసలో ఉండాలని ఆకాంక్షించారు. తమ సంస్థ ఆవిర్భావం నుంచి తెలుగు జాతి సంస్కృతి కోసం, తెలుగువారి ఐక్యత కోసం మరియు భవిష్యత్తు తరాల మనుగడ కోసం నిరంతరం పనిచేస్తోందని తెలిపారు. కులం, మతం, ప్రాంతం, లింగ భేదం లేకుండా సర్వ మానవాళి సంక్షేమం కోసం, భూమి మీద ఉన్న సమస్త జీవజాతి రక్షణ కోసం తమ సంస్థ కృషి చేస్తోందని, ఇప్పటికే వందలాది అవార్డులు స్వీకరించడం జరిగిందని పేర్కొన్నారు. ప్లాస్టిక్ రహిత మరియు కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం 'మన అమెరికన్ తెలుగు అసోసియేషన్'తో కలిసి సంయుక్తంగా పనిచేస్తామని తెలిపారు.'మాటా' (MATA) అధ్యక్షులు కిరణ్ గారు మాట్లాడుతూ...ప్రపంచంలో ఏ సంస్థ చేయలేని విధంగా, ఎటువంటి ప్రతిఫలం ఆశించకుండా కాలుష్యం మీద యుద్ధం చేస్తున్న ప్రపంచ పర్యావరణ సంస్థ సేవలు గొప్పవని కొనియాడారు. ప్రతి వ్యక్తి పర్యావరణ పరిరక్షణను ఒక నిరంతర కార్యక్రమంగా చేపట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో 'మాటా' బృందం మరియు ప్రపంచ పర్యావరణ సంస్థ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు ప్రముఖులు సంస్థ సేవలను అభినందించారు.

# శబరిమల అయ్యప్ప స్వామి శోభాయాత్రకు తెలంగాణ వాసుల ఎంపిక

## – ఏబిఏపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు అలంగడ్ యోగం ట్రస్ట్ పోషకుడు డా పుల్లం రాజు



**ఖమ్మం, మధుశ్రీ నలుబోల, జనవరి 10: (సాక్ష్యం)** కేరళ రాష్ట్ర లోని శబరిమల అయ్యప్ప స్వామివారి ఆభరణాల శోభాయాత్ర కు అలంగడ్ యోగం ట్రస్ట్ యోగం పెట్ట పురప్పడ్ శోభాయాత్ర ఈనెల పదకొండవ తేదీ ఆదివారం అలువాలోని మణప్పురం మహాదేవుని ఆలయం నుండి ప్రారంభమై ఎరుమేలి పెటతుళ్లి కి నాందిగా ఆలంగాడ్ యోగం పెట్టా కెటాల్ మీదుగా ఎరుమలీ చేరుకుంటుందని అఖిల భారతీయ అయ్యప్పధర్మ ప్రచారసభ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ టి వి పుల్లంరాజు తెలిపారు. ఈ కార్యక్రమానికి తెలంగాణ నుండి 25 మంది సభ్యులను ఎంపిక చేసి ఆహ్వానం పంపినట్లు తెలిపారు. శబరిమల అయ్యప్ప స్వామి ఆలయానికి భక్తులు కానుకలను ఊరేగింపుగా తీసుకొని వెళ్ళు ఆచారాన్ని పెట్ట పురప్పుడ్ అంటారు.అయ్యప్ప తండ్రి శివునికి ప్రాతినిధ్యం వహిస్తున్న ఆలంగాడ్ యోగం ట్రస్ట్, అయ్యప్ప తల్లి అయిన విష్ణుమూర్తి ని మోహిని గా సూచిస్తూ అంబలపూజ యోగం తో పాటు పెట్ట తల్లల్ ఆచారాన్ని నిర్వహిస్తుందని తెలిపారు. అయ్యప్ప ఆలంగాడ్ మరియు అంబలపూజ నుండి యోధుల సహాయంతో రాక్షస రాజు అయిన ఉదయనన్ ను ఓడించిన యుద్ధాన్ని పెట్టపురప్పడ్ గుర్తు చేస్తుంది. ఈ కార్యక్రమం లో అలంగాడ్ యోగం సభ్యులు తెల్లని ధోతి ధరించి వీభూది చందనం పూసుకొని అయ్యప్ప చిహ్నం తో కూడిన గొలక ( శ్రీ ధర్మశాస్త యొక్క వెండి ప్రతిరూపం) మరియు నీలి రంగు జెండా ను తీసుకొని వెళతారు. ఈ ఊరేగింపు కు అంబలపూజ యోగం నాయకత్వం వహిస్తుంది. తరువాత ఆలంగాడ్ యోగం యుద్ధం లో జరిగిన సంఘటన క్రమాన్ని సూచిస్తుంది అయ్యప్ప స్వామి పుట్టి పెరిగిన లిపందల రాజ్యం కుటుంబీకులు ద్వారా పెట్ట తుల్లల్ ఆచారాన్ని నిర్వహించడానికి అలంగాడ్ మరియు అంబలపూజ యోగాలు అధికారం పొందాయి. ఆలంగాడ్ యోగం యొక్క పెట్ట పురప్పుడు శబరిమల యాత్రలో ముఖ్యమైన భాగం .భక్తి మరియు యుద్ధ సాంప్రదాయాలాలను కలిగి యుద్ధం సూచిస్తూ అలంగాడ్ యోగం పేట పురప్పుడు శబరిమల యాత్రలో అంతర్ భాగం గా ఉంది. ఇది శబరిమల ప్రధాన ఆలయం తో ముడిపడి ఉన్న గొప్ప సంస్కృతి. ఇంతటి మహాత్కార్యంలో పాల్గొనే అవకాశం తెలంగాణ వాసులకు దక్కడం అదృష్టం అన్నారు.

# ముప్పికుంటలో జరిగే ధార్మిక సభను జయప్రదం చేయండి

## – తెలంగాణ ముస్లీం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షుడు మౌలానా షేక్ ముజాహిద్



**ఖమ్మం, జనవరి10 :(సాక్ష్యం)** ఈనెల 11నబోనకల్లు మండలం ముష్టికుంట్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన మసీదు ప్రారంభోత్సవ సందర్భంగా జరిగే ధార్మిక సభను మధిర నియోజకవర్గ ముస్లింలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయగలరని తెలంగాణ ముస్లిం ఐక్య సంఘం రాష్ట్ర అధ్యక్షలు మౌలానా షేక్ ముజాహి కోరారు.ధార్మిక సభ ఆహ్వాన సంఘ సమావేశంమధిర జామియా మసీదులో జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ముష్టి కుంట వేదికగా జరిగే ముస్లిం ధార్మిక సభలో ఆధ్యాత్మిక గురువులు పాల్గొని ప్రసంగిస్తారని,ఈ సభలో ఖురాన్,ప్రవక్త ముహమ్మద్ బోధనలను ఎలా అనుసరించాలి,శాంతి, సౌభ్రాతృత్వం,నీతివంతమైన జీవితం గడిపేలా ప్రసంగం ఉంటుందని,మనిషి నూతన జీవితానికి ఈ సభ ఒక వేదిక కాబోతుందన్నారు.ధార్మిక సభకు మహారాష్ట్రకు చెందిన గురువులు హజరత్ మౌలానా రిజ్వానుద్దీన్ సాహెబ్, ఆంధ్ర ప్రదేశ్ చెందిన మరో గురువులు హజరత్ మౌలానా అబ్దుల్ ముస్తాన్ సాహెబ్ నద్వి పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు. ఈ సభలో వేలాదిగా పాల్గొని జయప్రదం చేయగలరని కోరారు.ఈ సమావేశంలో ముస్లిం ఐక్య సంఘం తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షలు జనాబ్ షేక్ హుస్సేన్ సాహెబ్,ప్రధాన కార్యదర్శి జనాబ్ షేక్ మొహమ్మద్ గౌసుద్దీన్, జాయింట్ సెక్రెటరీ సయ్యద్ కరీం,మధిర మండల కమిటీ అధ్యక్షలు జనాబ్ షేక్ గాలిబ్ సాహెబ్, బోనకల్ మండల అధ్యక్షలు షేక్ మహబూబ్ పాషా,మధిర టౌన్ కమిటీ అధ్యక్షలు జనాబ్ సయ్యద్ రషీద్, గౌరవ సలహాదారు జనాబ్ వాలే బాజీ, పెద్దలు జనాబ్ షేక్ మహబూబ్ సుభాని తదితరులు పాల్గొన్నారు.

# విద్యకు విజ్ఞాన యాత్ర..

## – ఎలకుర్తి పాఠశాల విద్యార్థుల అనుభవ ప్రయాణం




**మెదక్ జిల్లా, టేక్మాల్, జనవరి 11,(సాక్ష్యం న్యూస్ ):-** పుస్తక విద్యకే పరిమితం కాకుండా, ప్రత్యక్ష అనుభవాల ద్వారా జ్ఞానం పొందే దిశగా ఎలకుర్తి ప్రాథమిక ఉన్నత పాఠశాల విద్యార్థినీ--విద్యార్థులు 53 మంది శనివారం రాత్రి ప్రత్యేక విద్యా ప్రదర్శన యాత్రకు టూరిస్ట్ బస్ లో బయలుదేరారు. ఈ యాత్రలో భాగంగా విద్యార్థులు భద్రాద్రి, పశ్చిమ గోదావరి జిల్లా పాపికొండలు, వరంగల్, లక్నవరం, మేడారం వంటి రాష్ట్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక, చారిత్రక, ప్రకృతి సౌందర్య కేంద్రాలను దర్శించనున్నారు.

**చరిత్ర--సంస్కృతి--ప్రకృతి సమ్మేళనం**

రామాయణ ఘట్టాలకు సాక్షిగా నిలిచిన భద్రాద్రి (భద్రాచలం) విద్యార్థులకు భారతీయ సంస్కృతి, భక్తి సంప్రదాయాలపై అవగాహన కలిగించనుంది. గోదావరి నది ఒడ్డున విస్తరించిన పాపికొండలు ప్రకృతి పరిరక్షణ, పర్యావరణ ప్రాధాన్యతను తెలియజేయనున్నాయి. కాకతీయుల రాజధానిగా పేరొందిన వరంగల్ లోని చారిత్రక కట్టడాలు విద్యార్థులకు శిల్పకళా వైభవాన్ని పరిచయం చేయనున్నాయి.అటవీ ప్రాంతంలో విస్తరించిన లక్నవరం సరస్సు ద్వారా జలవనరుల విలువను అవగాహన చేసుకునే అవకాశం లభించనుంది. ప్రపంచ ప్రసిద్ధి గాంచిన మేడారం సమ్మక్క--సారలమ్మ జాతర క్షేత్రం గిరిజన సంస్కృతి, సంప్రదాయాలపై అవగాహన పెంపొందించనుంది.

**ఉపాధ్యాయుల పర్యవేక్షణలో యాత్ర**

విద్యార్థుల భద్రత, మార్గనిర్దేశం కోసం ఈ యాత్రకు ఉపాధ్యాయులు రమేష్, గోపాల్, శేఖర్, నరేష్, నరేష్ తో పాటుటీచర్లు శ్రీవిద్య, అరుణ, మాలతి హాజరయ్యారు.

**సమగ్ర విద్య దిశగా**

ఈ విద్యా యాత్ర విద్యార్థుల్లో చరిత్రపై ఆసక్తి, సంస్కృతి పట్ల గౌరవం, పర్యావరణంపై బాధ్యత పెంపొందించడంలో కీలకంగా నిలుస్తుందని పాఠశాల బృందం తెలిపింది. పుస్తకాలకే పరిమితం కాని విద్యే భవిష్యత్తుకు బలమైన పునాది అన్న భావనకు ఈ యాత్ర నిలువెత్తు నిదర్శనంగా నిలిచింది.

**టూర్ వెళ్లిన విద్యార్థిని విద్యార్థులు**

లిఖిత, నిహారిక, రాసజ్ఞ, ప్రవల్లిక, అమ్రా,అర్చన, మానస, సుప్రియ, సుప్రియ, స్పందన, సంధ్య,ప్రసన్న ఉమశ్రీ,భానుమతి,శ్రీలత, మానస, సౌమ్య, హరికృష్ణ, నాగరాజు, శ్రీహరి, దిలీప్, మహేష్, జశ్వంత్, ఎవన్, ప్రణవ్ కుమార్, సాత్విక్, పృథ్వీ రాజ్, వరుణ్, శివకార్తీక్ గౌడ్, సాయినిహాల్, ఏశ్వంత్,కళ్యాణ్,శివచరణ్ గౌడ్, సతీష్ కుమార్, ఆంజనేయులు, మనోజ్, వేణు, ప్రసన్న, మధు ప్రియా, అర్చన, విష్ణు ప్రియా, శ్రీజ,సుప్రజ, రాధిక, అలంక్రిత, అబెద్ హుసేన్,

# వాడిని చెప్పుతో కొడతా.. ఆగ్రహం వ్యక్తం చేసిన జగ్గారెడ్డి..

**హైదరాబాద్ జనవరి 11,(సాక్ష్యం న్యూస్ )** మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిపై సోషల్ మీడియాలో జరుగుతున్న దుష్ప్రచారాన్ని కాంగ్రెస్ నేత జగ్గారెడ్డి తీవ్రంగా ఖండించారు. అంచెలంచెలుగా ఎదిగిన కోమటిరెడ్డి వ్యక్తిత్వాన్ని దెబ్బతీయడం దుర్మార్గమని... ఇలాంటి కుట్రల వెనుక ఉన్న వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని ఆయన హెచ్చరించారు. తనపై వస్తున్న అసత్య వార్తలపై మంత్రి కోమటిరెడ్డి సైతం తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. కుమారుడిని కోల్పోయి ప్రజాసేవలో ఉన్న తనకు ఇటువంటి అవమానాలు ఎదురవ్వడం బాధాకరమని.. దీనిపై సమగ్ర దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రిని కోరనున్నట్లు ఇప్పటికే పేర్కొన్నారు.తెలంగాణ రాజకీయాల్లో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని లక్ష్యంగా చేసుకుని సోషల్ మీడియాలో జరుగుతున్న ప్రచారం ఇప్పుడు పెను సంచలనంగా మారింది. ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి తీవ్రస్థాయిలో స్పందించారు. వ్యక్తిత్వానికి సంబంధించిన రాజకీయాలు సరికాదని.. కోమటిరెడ్డి వంటి నాయకులపై తప్పుడు కథనాలు ప్రసారం చేయడం హేయమైన చర్య అని ఆయన మండిపడ్డారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి రాజకీయ ప్రస్థానం ఎంతో కష్టంతో కూడుకున్నదని జగ్గారెడ్డి గుర్తు చేశారు. విద్యార్థి నాయకుడి స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదిగి మంత్రి అయ్యారని.. ఆయన చరిత్రపై బురద జల్లడం తగదని హెచ్చరించారు. ఇలాంటి అసత్య ప్రచారాల వెనుక ఉన్న వ్యక్తులు ఎవరో బయటకు రావాలని ఆయన సవాలు విసిరారు. తెర వెనుక ఉండి కుట్రలు చేసే వారిని వదిలిపెట్టే ప్రసక్తే లేదని.. వాడెవడో తెలిస్తే చెప్పుతో కొడతామంటూ తనదైన శైలిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మహిళా అధికారులను ఈ వివాదాల్లోకి లాగడం అత్యంత దుర్మార్గమని.. ఇది కేవలం రాజకీయ కక్ష సాధింపు చర్యేనని ఆయన అభిప్రాయపడ్డారు. తనపై వస్తున్న కథనాలపై మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ఇప్పటికే స్పందిస్తూ కన్నీటి పర్యంతమయ్యారు. రాజకీయం కోసం తన వ్యక్తిగత జీవితాన్ని బలి చేయడం పట్ల ఆయన తీవ్ర అసహనం వ్యక్తం చేశారు.తన ఏకైక కుమారుడిని కోల్పోయిన తర్వాత కూడా కేవలం ప్రజాసేవ చేయాలనే ఉద్దేశంతోనే రాజకీయాల్లో కొనసాగుతున్నానని ఆయన తెలిపారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా ఎంతోమందికి సేవ చేస్తున్న తనకు ఇలాంటి అవమానాలు ఎదురవ్వడం బాధాకరమని అన్నారు. ప్రస్తుత సోషల్ మీడియా వేధింపులు చూస్తుంటే.. తన కుమారుడు చనిపోయినప్పుడే రాజకీయాల నుండి తప్పుకుంటే బాగుండేదని అనిపిస్తోందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఒత్తిడి కారణంగా ఎవరైనా ఆత్మహత్య చేసుకునే పరిస్థితి వస్తోందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ అసత్య ప్రచారాలపై ప్రభుత్వం తరఫున సమగ్ర దర్యాప్తు జరిపించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరారు. తప్పు చేసిన వారు ఎంతటి వారైనా శిక్షించాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయాల్లో విమర్శలు ప్రతి విమర్శలు సహజమే కానీ.. కుటుంబ సభ్యులను, వ్యక్తిగత గౌరవానికి భంగం కలిగించేలా ప్రవర్తించడం ప్రజాస్వామ్యానికే గొడ్డలి పెట్టు అని కాంగ్రెస్ శ్రేణులు పేర్కొంటున్నాయి.

# చెన్నారావుపేటలో బయటపడిన ఏవో దందా

- సోషల్ మీడియాలో వైరల్ అయిన అధికారి ఆడియో సంభాషణ
- "క్షమించండి.. మళ్లీ జరగదు" అంటూ సర్పంచ్కు రిక్వెస్ట్





వరంగల్ 10 జనవరి26 (సాక్ష్యం) రంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం పదహారు చింతల తండ గ్రామంలోయూరియా కొరత మధ్య అగ్రికల్చర్ ఆఫీసర్ (ఏఓ) టోకెన్లను అక్రమంగా విక్రయించాడన్న ఆరోపణలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రైతులకు కేటాయించాల్సిన యూరియా టోకెన్లు దళారుల చేతుల్లో ప్రత్యక్షమవ్వడంతో అధికారుల పాత్రపై అనుమానాలు బలపడుతున్నాయి. ఈ వ్యవహారానికి సంబంధించిన ఆడియో సంభాషణలు సోషల్ మీడియాలో వైరల్ కావడం కలకలం రేపింది. ప్రభుత్వ సూచనల మేరకు గ్రామ పంచాయతీల వద్ద రైతులు టోకెన్లు రాయించుకున్నప్పటికీ, జనవరి 6న పెద్ద సంఖ్యలో టోకెన్లు రైతులకు కాకుండా ఇతరులకు కేటాయించబడ్డాయని స్థానిక రైతులు ఆరోపిస్తున్నారు. ముఖ్యంగా ఏఈవో సంతకంతో పెద్ద మొత్తంలో టోకెన్లు వెలుగులోకి రావడం అనుమానాలకు తావిస్తోంది.

**సర్పంచ్-ఏఓ ఆడియో వైరల్**

ఈ అంశాన్ని రైతులు గ్రామ సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగా, సర్పంచ్ మండల ఏఓకు ఫోన్ చేసి వివరణ కోరారు. "రైతులకు ఎందుకు అన్యాయం చేస్తున్నారు? టోకెన్లు డబ్బులకు అమ్మారా?" అని ప్రశ్నించగా, ఏఓ తన తప్పును అంగీకరిస్తూ "నాకు తెలియకుండా తప్పు జరిగిపోయింది. నన్ను క్షమించండి.. మళ్లీ రిపీట్ కాకుండా చూస్తాను, దండం పెడతా" అంటూ బ్రతిమాలినట్లు ఆ ఆడియోలో వినిపిస్తోంది. అయితే, అధికారికంగా సర్పంచ్ వివరణ కోరినప్పుడు మాత్రం "టోకెన్లు ఎలా మిస్ అయ్యాయో తెలియదు" అంటూ ఏఓ చాకచక్యంగా తప్పించుకున్నాడని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో ఏఓ. స్వయంగా ఈ అక్రమానికి పాల్పడ్డాడా? లేక ఏఈవోలతో కలిసి వ్యవహారం నడిపించాడా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

**రైతుల ఆవేదన**

యాసంగి పంటల సమయంలో యూరియా కొరత తీవ్రమైందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతు వేదికల వద్ద గంటల తరబడి పడిగాపులు కాస్తున్నా సరైన సరఫరా లేక ఇబ్బందులు పడుతున్నామని చెబుతున్నారు. ఇలాంటి సమయంలో టోకెన్ల అక్రమ విక్రయం జరగడం వల్ల అసలైన రైతులు నష్టపోతున్నారని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. సర్పంచ్ రైతులకు న్యాయం చేస్తానని భరోసా ఇచ్చిన నేపథ్యంలో, ఈ ఆరోపణలపై మండల, జిల్లా స్థాయి అధికారులు సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. యూరియా కొరతతో ఇప్పటికే కష్టాల్లో ఉన్న రైతాంగానికి ఈ ఘటన మరింత ఆందోళన కలిగిస్తోంది.

# సంస్కృతి సంప్రదాయాలను గౌరవించాలి

- ఘనంగా తొగర్రాయిలో చిన్న సమ్మక్క సారలమ్మ జాతర
- వనదేవతల ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలి - కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి









కోదాడ జనవరి 10, (సాక్ష్యం) అనాది కాలము నుండి వస్తున్న సంస్కృతి సాంప్రదాయాలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి అన్నారు.కోదాడ మండలం తొగర్రాయి గ్రామంలో నిర్వహించిన సమ్మక్క- సారక్క జాతర లో ముఖ్య అతిధిగా ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి, అమ్మవార్ల ఆశీస్సులతో నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, సమృద్ధి వర్షాలతో రైతులు సుభిక్షంగా ఉండాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు.అన్నదానం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ప్రారంభించారు. పూజారి గౌని సైదమ్మ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ని ఘనంగా సన్మానించి, గాజులు ప్రసాదాలు అందజేశారు. గృహ జ్యోతి ద్వారా ఎంతో మంది నిరుపేదలకు మేలు జరుగుతుందని కోదాడ ఎమ్మెల్యే నలమాద ఉత్తమ్ పద్మావతి రెడ్డి అన్నారు. అనంతరం గృహ జ్యోతి లబ్ధిదారులకు రాష్ట్ర విద్యుత్, ఆర్థిక, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క రాసిన పత్రాన్ని లబ్ధిదారుకు అందజేశారు. ప్రజా ప్రభుత్వం ఇచ్చిన మాట మేరకు ఆరు హామీలను అమలు చేస్తుందని, గృహ జ్యోతి పథకం ద్వారా 200 యూనిట్ల ఉచిత కరెంట్ ను అందజేస్తుందని,ఇప్పటివరకు రాష్ట్రంలోని 52.83 లక్షల కుటుంబాలకు చెందిన 3600 కోట్ల రూపాయలను విద్యుత్ బిల్లును లబ్ధిదారుల తరఫున ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు చెల్లించిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ లిక్కి వెంకటయ్య - గుర్వమ్మ, మండల నాయకులు వర ప్రసాద్ రెడ్డి, సీతారాంరెడ్డి, శ్రీనివాసరెడ్డి, గ్రామ పార్టీ అధ్యక్షులు జడ వెంకటేష్, మదన్, మాజీ ప్రెసిడెంట్ వెంకన్న,సులోచనరావు, వార్డు సభ్యులు సంధ్య, వీరయ్య,వినోద్,కిషోర్, ఏ.శ్రీను సులోచన,పి వెంకన్న, , బి వేలాద్రి,కే కొండలు,బి వెంకన్న,టి ఏసుకొండలు,పార్టీ నాయకులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# 3 హాస్పిటళ్లు.. 30 మెడికల్ క్యాంపులు

- మేడారంలో వైద్య సేవల కోసం ఏర్పాటు
- జాతరకు వెళ్లే రూట్లలో మరో 42 క్యాంపులు
- 35 అంబులెన్సులు.. 3,199 మంది సిబ్బందితో వైద్య సేవలు..
- "ఏర్పాట్లపై అధికారులతో వైద్యారోగ్య శాఖామంత్రి దామోదర్ రాజనర్సింహ సమీక్ష"







మేడారం, 10 జనవరి 2026 (సాక్ష్యం) మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరకు వచ్చే కోట్లాది మంది భక్తులకు వైద్యపరంగా ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా పకడ్బందీ చర్యలు చేపట్టాలని ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులను మంత్రి దామోదర్ రాజనర్సింహ ఆదేశించారు. చిన్నపాటి అనారోగ్య సమస్య వచ్చినా తక్షణం స్పందించి వైద్యం అందించేలా యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ మేరకు శనివారం ఆరోగ్యశాఖ ఉన్నతాధికారులతో మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జాతర ఏర్పాట్లపై పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రూపొందించిన ప్రణాళికను మంత్రి పరిశీలించారు. ఇప్పటికే లక్షల మంది భక్తులు ముందస్తుగానే జాతరకు వెళ్తున్నారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే గద్దెల వద్ద, జంపన్న వాగు సమీపంలో, ఆర్టీసీ బస్ స్టాండ్ వద్ద 3 వైద్య శిబిరాలను ప్రారంభించామని అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల సంఖ్య పెరుగుతున్నందున జాతర పరిసరాలలో మరిన్ని మెడికల్ క్యాంపులను ముందస్తుగానే ప్రారంభించాలని అధికారులకు మంత్రి సూచించారు. భక్తులు మేడారం బయలుదేరిన దగ్గరి నుంచి.. అమ్మవార్లను దర్శించుకుని క్షమంగా ఇళ్లకు చేరేంత వరకు వైద్య సేవలు అందుబాటులో ఉండాలని స్పష్టం చేశారు. మేడారం చేరుకునే అన్ని రూట్లలోనూ మెడికల్ క్యాంపులు ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు.

**50 పడకల ప్రధాన హాస్పిటల్**

జాతరలో అత్యవసర వైద్య సేవల కోసం మేడారంలోని టీటీడీ కల్యాణ మండపంలో 50 పడకలతో కూడిన ప్రధాన హాస్పిటల్ (శ్రీ సమ్మక్క సారలమ్మ వైద్యశాల) ఏర్పాటు చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. దీనికి అదనంగా జంపన్న వాగు, ఇంగ్లీష్ మీడియం స్కూల్ వద్ద 6 పడకల సామర్థ్యంతో రెండు మినీ హాస్పిటళ్లు, జాతర పరిసరాల్లో 30 మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

**ఎనిమిది రూట్లలో క్యాంపులు**

వివిధ జిల్లాల నుంచి భక్తులు వచ్చే 8 ప్రధాన రూట్లలో, ఎక్కడా వైద్య సేవలకు లోటు రాకూడదని మంత్రి సూచించారు. ఇందుకోసం 42 ఎన్-రూట్ (జుఅ-తీశీబ్వ) మెడికల్ క్యాంపులను ఏర్పాటు చేశారు. ముఖ్యంగా హనుమకొండ - మేడారం రూట్‌లో అత్యధికంగా 9 క్యాంపులు, ఛత్తీస్‌గఢ్ నుంచి వచ్చే భక్తుల కోసం 6 క్యాంపులు, భద్రాచలం రూట్‌లో 5 క్యాంపులు ఏర్పాటు చేసినట్లు అధికారులు వెల్లడించారు.

**3,199 మందితో వైద్య సైన్యం**

గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని ఈసారి భారీగా వైద్య సిబ్బందిని మోహరించాలని మంత్రి ఆదేశించారు. పూర్వ వరంగల్, ఖమ్మం జిల్లాల నుంచి మొత్తం 3,199 మంది సిబ్బందిని విధుల్లోకి తీసుకున్నామని అధికారులు తెలిపారు. ఇందులో 72 మంది స్పెషలిస్టులు, 42 మంది లేడీ డాక్టర్లతో కలిపి 544 మంది వైద్యులు విధుల్లో ఉంటారు. వీరికి తోడుగా 2,150 మంది పారామెడికల్ సిబ్బంది (నర్సులు, ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు) షిఫ్టుల వారీగా 24 గంటల పాటు సేవలు అందించనున్నారు.

**అత్యవసర సేవలకు 35 అంబులెన్సులు**

గుండెపోటు, ప్రమాదాల వంటి అత్యవసర సమయాల్లో గోల్డెన్ అవర్లో చికిత్స అందించేలా 35 అంబులెన్సులను సిద్ధం చేశామని ధికారులు తెలిపారు. మెరుగైన వైద్యం అవసరమైతే పేషెంట్లను ములుగు ప్రభుత్వ జనరల్ హాస్పిటల్‌కు, వరంగల్ ఎంజీఎంలకు తరలించాలని మంత్రి సూచించారు. ఈ రెండు హాస్పిటళ్లలో నెల రోజుల పాటు డాక్టర్లు, సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలని మంత్రి ఆదేశించారు.

**మందుల కొరత రాకూడదు**

చిన్నపిల్లల మందుల దగ్గరి నుంచి పాముకాటు విరుగుడు ఇంజెక్షన్ల వరకు 248 రకాల మందులు, సర్జికల్ సామాగ్రిని ద్వారా ముందస్తుగానే సిద్ధం చేసినట్లు అధికారులు మంత్రికి వివరించారు. భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే జనవరి 25వ తేదీ నుంచి అన్ని వైద్య శిబిరాలు పూర్తిస్థాయిలో పనిచేసేలా ప్రణాళిక రూపొందించామన్నారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన మంత్రి, క్షేత్రస్థాయిలో నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించారు. తక్షణమే మేడారం వెళ్లి క్షేత్రస్థాయిలో ఏర్పాట్లను పరిశీలించాలని పబ్లిక్ హెల్త్ డైరెక్టర్ రవీందర్అబశ్రీశ్రీ నాయక్‌ను మంత్రి ఆదేశించారు.

## ఘనంగా బులియన్ మర్చంట్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుక





కోదాడ జనవరి 10( సాక్ష్యం) కోదాడ పట్టణంలో బులియన్ మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షుడు సుందరి వెంకటేశ్వర్లు జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మిత్రులు, వ్యాపారవర్గ ప్రతినిధులు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై శుభాకాంక్షలు తెలిపారు. కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో సాగింది. ఈ కార్యక్రమంలో గోల్డ్ షాప్ యాజమానులు నలమాద సాయి, నవీన్ కుమార్, వెంకటేశ్వరరావు, గణేష్, శ్రీనివాసరావు, సైదులు, పాయలి రమేష్, కోట మధు, వెంకన్న, బుడిగం రాజేష్, కాశి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అండగా ఉంటుంది: ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి





కోదాడ జనవరి 10 (సాక్ష్యం) కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి శనివారం తెలిపారు. పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ్ లక్ష్మ, సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఆమె పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా 207 మంది లబ్ధిదారులకు కళ్యాణ్ లక్ష్మ, షాదీ ముబారక్ పథకాల కింద మొత్తం రూ.2,01,23,316 విలువైన చెక్కులను పంపిణీ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 397 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద రూ.1,28,22,000 రూపాయల చెక్కులు అందజేశామని వెల్లడించారు.ప్రభుత్వ సంక్షమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా కృషి చేస్తున్నామని, ప్రజల సంక్షమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ప్రజా పతినిధులు నాయకులు పాల్గొన్నారు.

## తేజ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ఫెస్ట్

- ముఖ్య అతిథిగా డా జాస్తి సుబ్బారావు




కోదాడ జనవరి 10 (సాక్ష్యం) శనివారం నాడు తేజ ఫార్మసీ కళాశాలలో ఫార్మసీ ఫెస్ట్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ వైద్యులు డా. జాస్తి సుబ్బారావు హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫార్మా రంగంలో భారతదేశం అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతోందని, ఫార్మసీ విద్యార్థులు తమ సబ్జెక్టులపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు.తేజ ఫార్మసీ కళాశాలలో చదివిన అనేక మంది విద్యార్థులు ప్రస్తుతం ప్రముఖ ఫార్మా కంపెనీలలో ఉన్నత స్థాయిలో స్థిరపడటం గర్వకారణమని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యార్థులు వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని కోరారు. చదువుతో పాటు విద్యార్థులు సామాజిక అంశాలపై అవగాహన పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు.35 సంవత్సరాలకు పైగా ప్రైవేట్ విద్యా సంస్థలను స్థాపించి, తక్కువ ఫీజులతో సేవా దృక్పథంతో నాణ్యమైన విద్యను అందిస్తున్న తేజ ఫార్మసీ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డిని డా. జాస్తి సుబ్బారావు ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో తేజ ఫార్మసీ కళాశాల చైర్మన్ పందిరి నాగిరెడ్డి, ప్రిన్సిపాల్ పి. యాదగిరి రెడ్డి, ఎంఎస్ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్, అధ్యాపకులు కవిత, సాహితి, సల్మా, వీరకుమారి, అంజుమ్, అమ్రీన్, నిఖత్, మణి, సిబ్బంది ప్రవీణ్, అరుణ, జి. నాగేశ్వరరావు, బి. నాగేశ్వరరావు, నాలుగో సంవత్సరం విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## బీఆర్ఎస్ హయాంలోనే మున్సిపాలిటీ అభివృద్ధి: మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి



చిట్యాల జనవరి 10 (సాక్ష్యం); చిట్యాల మున్సిపాలిటీని గత బిఆర్ఎస్ ప్రభుత్వం లోనే అభివృద్ధి చేశామని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండేళ్లు అవుతున్న అభివృద్ధి చేసింది ఏమీ లేదని నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు.చిట్యాల పట్టణ కేంద్రంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు వస్తేనే కాంగ్రెస్ నాయకులకు అభివృధి గుర్తొస్తోందనీ ఎన్నికల సమయంలో మాత్రమే శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలతో హడావుడి చేయడం వారికి అలవాటుగా మారిందనీ విమర్శించారు. బిఆర్ఎస్ హయాంలో నేను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో 25 కోట్లతో పట్టణంలో సిసి రోడ్లు డ్రైనేజిల నిర్మాణం చేశామని మేము మంజూరు చేసిన పనులకు నేడు కాంగ్రెస్ ప్రజా ప్రతినిధులు శంకుస్థాపనలు చేశారనీ ఇక్కడి ఎమ్మెల్యే, ఎంపీ చిట్యాల పట్టణంలో ఎన్ని నిధులు మంజూరు చేశారో ప్రజల ముందు ఉంచాలనీ డిమాండ్ చేశారు.మున్సిపాలిటీ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించి మద్దతుగా నిలవాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి చేపూరి రవీందర్, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కూరెళ్ళ లింగస్వామి,మెండే సైదులు, కన్నెబోయిన బలరాం,బొబ్బలి శివ శంకర్ రెడ్డి,మందడి జనార్దన్ రెడ్డి, కన్నబోయిన శ్రీశైలం, చిత్రగంటి ప్రవీణ్,ఆగు అశోక్, కందాటి రమేష్ రెడ్డి, అప్సర్, రావుల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న మోగుదాల రమేష్ గౌడ్



చౌటుప్పల్ జనవరి 10 (సాక్ష్యం ) చౌటుప్పల్ మున్సిపాలిటీ 19వ వార్డుకు చెందిన మహమ్మద్ షర్ఫుద్దీన్ ఇటీవల అనారోగ్యంతో మరణించగా వారి కుటుంబాన్ని చౌటుప్పల్ మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్ శనివారం పరామర్శించారు. అనంతరం వారి కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో 19వ వార్డుకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముస్లిం మత పెద్దలు, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# అనుష్క శర్మ విధ్వంసం..

మహిళా క్రికెట్ ప్రపంచంలో ఒక కొత్త స్టార్ ఉదయించింది. ఉమెన్స్ ప్రీమియర్ లీగ్ రెండో మ్యాచ్‌లో యూపీ వారియర్స్‌తో జరిగిన పోరులో గుజరాత్ జెయింట్స్ యువ సంచలనం అనుష్క శర్మ తన బ్యాట్‌తో గర్జించింది. తొలి మ్యాచ్‌లోనే ఏమాత్రం బెదురు లేకుండా ప్రత్యర్థి బౌలర్లపై విరుచుకుపడిన ఈ 22 ఏళ్ల కుట్టి, స్టేడియాన్ని హోరెత్తించింది. టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న యూపీ వారియర్స్ నిర్ణయం తప్పని నిరూపిస్తూ, గుజరాత్ బ్యాటర్లు పరుగుల వరద పారించారు. ముఖ్యంగా అనుష్క శర్మ ఇన్నింగ్స్ ఈ మ్యాచ్‌కే హైలైట్‌గా నిలిచింది. మధ్యప్రదేశ్ రాష్ట్రానికి చెందిన ఈ ఆల్‌రౌండర్, మూడో నంబర్‌లో బ్యాటింగ్‌కు వచ్చి గ్రౌండ్ నలుమూలలా షాట్లు ఆడింది. కేవలం 30 బంతుల్లోనే 44 పరుగులు సాధించి డెబ్యూ మ్యాచ్‌ను చిరస్మరణీయం చేసుకుంది. ఇందులో



ఏకంగా 7 ఫోర్లు ఉన్నాయి. ఆమె స్ట్రైక్ రేట్ 146.66గా ఉండటం విశేషం. స్టార్ ప్లేయర్ యాష్ గార్డనర్‌తో కలిసి మూడో వికెట్‌కు ఏకంగా 103 పరుగుల భాగస్వామ్యాన్ని నెలకొల్పి, గుజరాత్ జట్టు స్కోరును 200 దాటించడంలో కీలక పాత్ర పోషించింది. అనుష్క మెరుపు ఇన్నింగ్స్ పుణ్యమా అని గుజరాత్ జెయింట్స్ నిర్ణీత ఓవర్లలో 207 పరుగుల భారీ స్కోరు సాధించింది. మెగా వేలంలో అనుష్క శర్మ కోసం రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు, గుజరాత్ జెయింట్స్ మధ్య హోరాహోరీ పోరు జరిగింది. చివరికి 45 లక్షల రూపాయలకు గుజరాత్ జెయింట్స్ ఆమెను సొంతం చేసుకుంది. తన బేస్ ప్రైస్ కంటే 4.5 రెట్లు ఎక్కువ ధర పలికిన అనుష్క, తనపై యాజమాన్యం పెట్టుకున్న నమ్మకాన్ని మొదటి మ్యాచ్‌లోనే నిలబెట్టుకుంది. అండర్-19 లెవల్ నుంచే తన ఆటతీరుతో అందరి దృష్టిని ఆకర్షించిన ఈమె, ఇప్పుడు పెద్దల లీగ్‌లోనూ తన సత్తా చాటుతోంది. అనుష్క శర్మ కేవలం డబ్ల్యూపీఎల్‌లో మాత్రమే కాదు.. దేశవాళీ క్రికెట్‌లోనూ అదరగొడుతోంది. ఇటీవల జరిగిన సీనియర్ మహిళల ఇంటర్ జోనల్ ట్రోఫీలో సెంట్రల్ జోన్ తరపున ఆడి 155 పరుగులు చేయడమే కాకుండా 7 వికెట్లు కూడా పడగొట్టింది. అలాగే సీనియర్ టీ20 ట్రోఫీలో మధ్యప్రదేశ్ తరపున 207 పరుగులు చేసి సెలెక్టర్ల దృష్టిలో పడింది. బ్యాటింగ్‌తో పాటు బౌలింగ్‌లోనూ రాణించగల సామర్థ్యం ఉండటంతో ఆమె భారత మహిళా జట్టులోనూ త్వరలోనే చోటు దక్కించుకునే అవకాశం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.

# గుజరాత్ జెయింట్స్ శుభారంభం

2026 మహిళల ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్ జెయింట్స్ శుభారంభం చేసింది. ఈ లీగ్‌లో భాగంగా శనివారం నవీ ముంబయి వేదికగా యూపీ వారియర్స్ జట్టుతో జరిగిన మ్యాచ్‌లో గుజరాత్ 10 పరుగుల తేడాతో నెగ్గింది. 208 భారీ ఛేదనలో యూపీ ఓవర్లన్నీ ఆడి 8 వికెట్లకు 197 పరుగులకే పరిమితమైంది. లిచీఫీల్డ్ (78 పరుగులు) పోరాడింది. చివర్లో ఆశ శోభన (27 పరుగులు) మెరుపులు మెరిపించిన ఫలితం లేదు. గుజరాత్ బౌలర్లలో రేణుకా సింగ్ ఠాకూర్, సోఫీ డివైన్, వేర్‌హమ్ తలో 2, గార్డ్‌నర్, గైక్వాడ్ చెరో 1 వికెట్ పడగొట్టారు. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ నిర్ణీత 20 ఓవర్లలో 4 వికెట్ల నష్టానికి 207 పరుగులు చేసింది. గుజరాత్ జెయింట్స్ బ్యాటర్లు ఆరంభం నుంచే యూపీ బౌలర్లపై విరుచుకుపడ్డారు. గుజరాత్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ కేవలం 41 బంతుల్లో 6 ఫోర్లు, 3 సిక్సర్లతో 65 పరుగులు చేసి జట్టును ముందుండి నడిపించారు. అనుష్క శర్మ అరంగేట్రం మ్యాచ్‌లోనే 30 బంతుల్లో 7 ఫోర్లతో 44 పరుగులు చేసి ఆశ్చర్యపరిచారు. సోఫీ డివైన్ మెరుపు ఆరంభాన్నిస్తూ 20 బంతుల్లోనే 38 పరుగులు జోడించారు. చివరిలో జార్జియా వేర్‌హామ్ (27), భారతి ఫుల్‌మాలీ (14) వేగంగా ఆడటంతో గుజరాత్ 200 పరుగుల మార్కును దాటింది. యూపీ బౌలర్లలో సోఫీ ఎక్లెస్టోన్ 2.. శిఖా పాండే, డాటిన్ చెరో వికెట్ తీశారు. భారీ లక్ష్యంతో బరిలోకి దిగిన యూపీ వారియర్స్‌కు ఓపెనర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ అద్భుతమైన ఇన్నింగ్స్‌తో ఆశలు రేకెత్తించారు. లిచ్‌ఫీల్డ్ కేవలం 40 బంతుల్లో 8 ఫోర్లు, 5 సిక్సర్లతో 78 పరుగులు చేసి పెవిలియన్ చేరారు. కెప్టెన్ మెగ్ లానింగ్ (30), శ్వేతా షెరావత్, ఆశా శోభన రాణించినప్పటికీ.. గుజరాత్ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌తో లక్ష్యానికి 11 పరుగుల దూరంలో నిలిచిపోయారు. గుజరాత్ బౌలర్లలో జార్జియా వేర్‌హామ్, సోఫీ డివైన్, రేణుకా సింగ్ ఠాకూర్ తలో రెండు వికెట్లు తీశారు.

# అనుష్క శర్మ చాలా ప్రత్యేకమైన క్రీడాకారిణి

### గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్

డబ్ల్యూపీఎల్ 2026లో భాగంగా యూపీ వారియర్స్‌తో జరిగిన హై-స్కోరింగ్ మ్యాచ్‌లో 10 పరుగుల తేడాతో గెలిచిన తర్వాత గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ తన ఆనందాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయం జట్టులో ఎంతో ఆత్మవిశ్వాసాన్ని నింపిందని ఆమె పేర్కొన్నారు. మ్యాచ్ అనంతరం గుజరాత్ జెయింట్స్ కెప్టెన్ ఆష్లే గార్డ్‌నర్ మాట్లాడుతూ.. "ఈ మైదానంలో పరుగులు ఎంత వేగంగా వస్తాయో ఈ మ్యాచ్ నిరూపించింది. 11 ఓవర్లు ముగిసే సమయానికే, మేము కనీసం 200 పరుగులు సాధించాలని నిర్ణయించుకున్నాం. ఫోబ్ లిచ్‌ఫీల్డ్ బ్యాటింగ్ చేస్తున్న తీరు చూస్తుంటే అది తప్పనిసరి అనిపించింది. మేము బ్యాటింగ్, బౌలింగ్ రెండింటిలోనూ మంచి ప్రదర్శన చేశాం, కానీ మా ఫీల్డింగ్ అద్భుతంగా సాగింది. అదే చివరికి మ్యాచ్ ఫలితంలో తేడా చూపింది" అని గార్డ్‌నర్ విశ్లేషించారు. అరంగేట్ర



మ్యాచ్‌లోనే మెరిసిన యువ ప్లేయర్ అనుష్క శర్మ గురించి గార్డ్‌నర్ ప్రత్యేకంగా మాట్లాడారు. "అనుష్క చాలా ప్రత్యేకమైన క్రీడాకారిణి. ఇప్పటి వరకు ఆమెను కేవలం నెట్స్‌లో మాత్రమే చూశాను. కానీ మైదానంలో ఆమెతో కలిసి బ్యాటింగ్ చేయడం చాలా సంతోషాన్ని ఇచ్చింది. ఆమె ఆటను చాలా సింపుల్‌గా ఉంచుతుంది, అలాగే మైదానంలో అన్ని వైపులా షాట్లు ఆడగలదు. అంత చిన్న వయసులో అంత ధైర్యంగా ఆడటం నన్ను ఆకట్టుకుంది" అని కొనియాడారు. యూపీ బ్యాటర్ ఫోబ్ లిచ్‌ఫీల్డ్ విధ్వంసాన్ని ఆపడం తమకు సవాల్‌గా మారిందని గార్డ్‌నర్ అంగీకరించారు. "లిచ్‌ఫీల్డ్ ప్రమాదకరమైన ప్లేయర్. ఆమెను ఆపడానికి మేము తీవ్రంగా ప్రయత్నించాం. జార్జియా వేర్‌హామ్ అద్భుతంగా బౌలింగ్ చేసింది. లిచ్‌ఫీల్డ్ వికెట్ పడగానే మ్యాచ్ మా వైపు మలుపు తిరిగింది. మా బౌలింగ్‌లో మంచి డెప్త్ ఉంది, ఎవరికి బంతి ఇచ్చినా వికెట్ తీస్తారనే నమ్మకం నాకుంది" అని ధీమా వ్యక్తం చేశారు.



# నేటినుండి భారత్ న్యూజిలాండ్ వన్డే సిరీస్

టీ20 ప్రపంచ కప్ ప్రారంభానికి ముందు, భారత క్రికెట్ జట్టు న్యూజిలాండ్‌తో స్వదేశంలో తమ సన్నద్ధతను పరీక్షించుకోనుంది. రెండు జట్ల మధ్య మూడు వన్డేల సిరీస్ జరగనుంది, ఆ తర్వాత మ్యాచ్‌లు ఉంటాయి. రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ వంటి సీనియర్ ఆటగాళ్లు ఉండటంతో ఈ సిరీస్ ప్రత్యేకంగా మారింది. విజయ్ హజారే ట్రోఫీలో అద్భుతమైన ఫామ్‌ను ప్రదర్శించిన తర్వాత, ఈ స్టార్ ఆటగాళ్లు అంతర్జాతీయ వేదికపై కూడా తమ సత్తా చాటుతారని అభిమానులు ఆశిస్తున్నారు. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. భారత్, న్యూజిలాండ్ మధ్య తొలి వన్డే జనవరి 11, ఆదివారం నాడు జరగనుంది. ఈ మ్యాచ్ సిరీస్‌ను ప్రారంభిస్తుంది. రెండు జట్లు విజయంతో ప్రారంభించాలని చూస్తున్నాయి. మ్యాచ్ భారత కాలమానం ప్రకారం మధ్యాహ్నం 1:30 గంటలకు ప్రారంభమవుతుంది. టాస్ అరగంట ముందు అంటే మధ్యాహ్నం 1:00 గంటలకు వేస్తారు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగే తొలి వన్డే మ్యాచ్‌ను స్టార్ స్పోర్ట్స్ నెట్‌వర్క్‌లో ప్రత్యక్షంగా ప్రసారం చేస్తారు. అభిమానులు స్టార్ స్పోర్ట్స్ 1 ఛానెల్‌లో ఈ మ్యాచ్‌ను ప్రత్యక్షంగా చూడవచ్చు. భారత్, న్యూజిలాండ్ మధ్య జరిగిన ఇటీవలి వన్డే మ్యాచ్‌ల గురించి మాట్లాడితే, టీమ్ ఇండియాదే పైచేయిగా ఉంది. గత ఐదు వన్డే మ్యాచ్‌లలో భారత్ అన్ని మ్యాచ్‌లను గెలిచింది, కొన్ని విజయాలు కూడా పెద్ద తేడాతో నమోదయ్యాయి. ఇది భారత జట్టు ఆత్మవిశ్వాసాన్ని ఖచ్చితంగా పెంచుతుంది.

రెండు జట్ల స్క్వాడ్‌లు

భారత్ జట్టు ఇదే – శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), శ్రేయస్ అయ్యర్ (వైస్-కెప్టెన్), యశస్వి జైస్వాల్, విరాట్ కోహ్లీ, నితీష్ కుమార్ రెడ్డి, రిషబ్ పంత్, అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, రవీంద్ర జడేజా, కుల్దీప్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ప్రసిద్ధ్ కృష్ణ, కెఎల్ రాహుల్, రోహిత్ శర్మ, వాషింగ్టన్ సుందర్.

న్యూజిలాండ్ టీం– మైఖేల్ బ్రాస్‌వెల్ (కెప్టెన్), ఆదిత్య అశోక్, జోష్ క్లార్క్సన్, డెవాన్ కాన్వే, జాక్ ఫౌల్క్స్, మిచెల్ హే, నిక్ కెల్లీ, డారిల్ మిచెల్, హెన్రీ నికోల్స్, జేడెన్ లెనోక్స్, గ్లెన్ ఫిలిప్స్, మైఖేల్ రే, విల్ యంగ్, కైల్ జేమీసన్, క్రిస్టియన్ క్లార్క్.

# చరిత్ర సృష్టించిన హర్మన్‌ప్రీత్

ముంబయి ఇండియన్స్ కెప్టెన్ హర్మన్‌ప్రీత్ కౌర్ చరిత్ర సృష్టించింది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో అత్యధిక పరుగులు బాదిన భారత క్రికెటర్‌గా నిలిచింది. తాజాగా రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో జరిగిన మ్యాచ్‌లో 20 పరుగులు చేసిన హర్మన్ ఈ రికార్డు



సాధించింది. ఈ క్రమంలోనే యంగ్ బ్యాటర్ షఫాలీ వర్మను హర్మన్ అధిగమించింది. నవీ ముంబయి వేదికగా ముంబయి– ఆర్సీబీ మ్యాచ్‌తో ఈ ఎడిషన్ డబ్ల్యూపీఎల్ షురూ అయ్యింది. ఈ మ్యాచ్‌లో ముంబయి తొలుత బ్యాటింగ్‌కు దిగింది. ఇందులో హర్మన్ దూకుడుగా ఆడే క్రమంలో 20 పరుగులకు పెవిలియన్ చేరింది. అయితే అంతకంటే ముందే 15 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద హర్మన్ ఈ ఘనత అందుకుంది. దీంతో హర్మన్ (871 పరుగులు) డబ్ల్యూపీఎల్‌లో అత్యధిక పరుగుల సాధించిన భారత క్రికెటర్‌గా నిలిచింది. ఆమె తర్వాత ఢిల్లీ క్యాపిటల్స్ బ్యాటర్ షఫాలీ వర్మ (865 పరుగులు) రెండో స్థానంలో కొనసాగుతోంది. కాగా, 2023లో డబ్ల్యూపీఎల్ ప్రారంభమైంది. ఇందులో హర్మన్ ఇప్పటిదాకా 28 మ్యాచ్‌ల్లో 39.59 సగటుతో 871 పరుగులు చేసింది. ఇందులో 8 హాఫ్ సెంచరీలు నమోదు చేసింది. 95 పరుగులు అత్యధిక స్కోర్‌గా ఉంది. అటు షఫాలీ వర్మ 27 మ్యాచ్‌ల్లో 36 సగటుతో 865 పరుగులు చేసింది. ఇందులో ఆరు హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే ఓవరాల్‌గా ఈ టోర్నీలో అత్యధిక పరుగులు చేసిన లిస్ట్‌లో నాట్ సీవర్ టాప్‌లో ఉంది. ఆమె 30 మ్యాచ్‌ల్లో 1031 పరుగులు చేసింది. అలాగే ఈ టోర్నీలో ఇప్పటిదాకా 1000 రన్స్ మార్క్ అందుకున్న ఏకైక క్రికెటర్ కూడా నాట్ సీవరే. ఇదే మ్యాచ్‌లో ఆర్సీబీ బౌలర్ లారెన్ బెల్ కూడా అరుదైన ఘనత సాధించింది. బుల్లెట్ లాంటి బంతులతో ప్రత్యర్థిని ఇబ్బంది పెట్టడంలో సక్సెస్ అయ్యింది. ఆమె నాలుగు ఓవర్ల స్పెల్‌లో 3.50 ఎకనామీతో 14 పరుగులే ఇచ్చి 1 వికెట్ తీసుకుంది. ఇందులో ఒక మెయిడెన్ కూడా ఉండడం విశేషం. అలాగే తన స్పెల్‌లో ఏకంగా 19 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది. ఈ క్రమంలోనే లారెల్ అద్భుత ఘతన అందుకుంది. మహిళల ప్రీమియర్ లీగ్ చరిత్రలో ఒక ఇన్నింగ్స్‌లో అత్యధిక డాట్ బాల్స్ వేసిన రెండో బౌలర్‌గా నిలిచింది. అయితే ఈ రికార్డు షబ్నిమ్ ఇస్మాయిల్ పేరిట ఉంది. ముంబయి ఇండియన్స్ తరపున ఇస్మాయిల్ సింగిల్ ఇన్నింగ్స్‌లో 20 బంతులను డాట్ బాల్స్‌గా మలిచింది. ఇక మ్యాచ్‌విషయానికొస్తే, ఆర్సీబీ ఉత్కంఠ విజయం అందుకుంది. 155 పరుగుల లక్ష్యన్ని ఆర్సీబీ 7 వికెట్ల నష్టానికి ఓవర్లన్నీ (20) ఆడి అందుకుంది. ముఖ్యంగా ఆఖరి ఓవర్లో 18 పరుగులు చేయాల్సిన దశలో నదైన్ డి క్లెర్క్ (63లి పరుగులు) అద్భుతంగా పోరాడింది. తొలి రెండు బంతులు డాట్ ఆడినా, ఆ తర్వాత నాలుగు బంతులకు వరుసగా 6,4,6,4 బాది ఆర్సీబీకి అద్భుతమైన విజయం అందించింది. అంతకుముందు బ్యాటింగ్ చేసిన ముంబయి 20 ఓవర్లలో 154–6 స్కోర్ చేసింది. సజీవన్ సజన (45 పరుగులు, 25 బంతుల్లో), నికొలే కేరీ (40 పరుగులు) రాణించారు.



# కీలక రికార్డ్స్‌పై హిట్‌మ్యాన్ కన్ను

2025 ఏడాదిని ఘనంగా ముగించిన టీమ్ఇండియా స్టార్ బ్యాటర్ రోహిత్ శర్మ కొత్త సంవత్సరంలో బరిలో దిగేందుకు రెడీ అయ్యాడు. మరో రెండు రోజుల్లో ప్రారంభం కానున్న న్యూజిలాండ్ వన్డే సిరీస్‌లో హిట్‌మ్యాన్ ఆడనున్నాడు. జనవరి 11న వడోదర వేదికగా తొలి మ్యాచ్ జరగనుంది. ఈ నేపథ్యంలో రోహిత్ శర్మ తాజాగా వడోదరకు చేరుకున్నాడు.

అయితే కొత్త ఏడాదిలో హిట్‌మ్యాన్ పలు రికార్డులు అందుకునే ఛాన్స్ ఉంది. అందులో ఒకట్రెండు ఘనతలు ఈ సిరీస్‌లోనే సాధించే అవకాశం ఉంది. రోహిత్ శర్మ ఇప్పటిదాకా 279 వన్డే మ్యాచ్‌ల్లో 49.21 సగటుతో 11516 పరుగులు చేశాడు. మరో 484 రన్స్ చేస్తే వన్డేల్లో 12వేల పరుగుల క్లబ్‌లో చేరతాడు. దీంతో ఈ మైలురాయి అందుకున్న భారత మూడో క్రికెటర్‌గా రోహిత్ అరుదైన ఘనత ఖాతాలో వేసుకుంటాడు. భారత్ నుంచి ఇప్పటిదాకా దిగ్గజం సచిన్ తెందుల్కర్, విరాట్ కోహ్లీ ఇద్దరే వన్డేల్లో ఈ మార్క్ అందుకున్నారు. ఓవరాల్‌గా ఏడో బ్యాటర్‌గా నిలుస్తాడు. అలాగే మరో 224 పరుగులు చేస్తే, పాకిస్థాన్ మాజీ క్రికెటర్ ఇంజమామ్ ఉల్ హక్ (11739 పరుగులు)ను అధిగమిస్తాడు. ఇంకో 63 పరుగులు చేస్తే సౌతాఫ్రికా దిగ్గజం జాక్ కలిస్ (11579 పరుగులు) ను దాటేస్తాడు. ఈ ఇద్దరినీ ఇదే సిరీస్‌లో దాటేసే అవకాశం ఉంది. ఇంటర్నేషనల్ వన్డే కెరీర్‌లో హిట్‌మ్యాన్ ఇప్పటిదాకా 96సార్లు 50ం స్కోర్లు నమోదు చేశాడు. ఇందులో 33 సెంచరీలు, 61 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. అయితే మరో ఆరు 50ం స్కోర్లు నమోదు చేస్తే, వన్డే కెరీర్‌లో 100సార్లు 50ం స్కోర్లు చేసిన బ్యాటర్‌గా అరుదైన రికార్డు సాధిస్తాడు. వన్డే కెరీర్‌లో రోహిత్ శర్మ ఇప్పటిదాకా 355 సిక్స్‌లు బాదాడు. ప్రస్తుతం వన్డేల్లో అత్యధిక సిక్స్‌లు బాదిన బ్యాటర్‌గా రోహిత్ అగ్రస్థానంలో కొనసాగుతున్నాడు.

అయితే మరో 45 సిక్స్‌లు బాదితే వన్డేల్లో 400 సిక్స్‌ల మార్క్ అందుకున్న తొలి క్రికెటర్‌గా నిలుస్తాడు. 18ఏళ్ల సుదీర్ఘ ఇంటర్నేషనల్ కెరీర్‌లో రోహిత్ ఇప్పటిదాకా మూడు ఫార్మాట్లలో కలిపి 50 శతకాలు నమోదు చేశాడు. మరో ఈ లిస్ట్‌లో పదో స్థానంలో ఉన్నాడు. క్రికెట్‌లో దిగ్గజాలు బ్రియన్ లారా (53), మహేల జయవర్దనే (54), హాషీమ్ ఆమ్లా (55)కు మరో 5 సెంచరీల దూరంలో ఉన్నాడు. ఈ ఏడాది ఇంకో 6 శతకాలు బాదితే వీళ్లను అధిగమించి ఏడో స్థానానికి దూసుకెళ్లే ఛాన్స్ ఉంది.

భారత్ వన్డే జట్టు: శుభ్‌మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్), శ్రేయస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), వాషింగ్టన్ సుందర్, రవీంద్ర జడేజా, మహ్మద్ సిరాజ్, హర్షిత్ రాణా, ప్రసిద్ధ్ కృష్ణ, కుల్దీప్ యాదవ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), నితీశ్ కుమార్, అర్షదీప్ సింగ్, యశస్వీ జైస్వాల్



# నారి నారి నడుమ మురారి' లో పెర్ఫార్మెన్స్ కి స్కోప్ వుండే మంచి క్యారెక్టర్ చేశాను

## ఇది అందరూ ఎంజాయ్ చేసే ఫన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్: హీరోయిన్ సంయుక్త

**చార్మింగ్ స్టార్ శర్వా, రామ్ అబ్బరాజు దర్శకత్వంలో నటిస్తున్న హోల్సమ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ 'నారి నారి నడుమ మురారి'. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై అడ్వెంచర్స్ ఇంటర్నేషనల్ ప్రై. లిమిటెడ్‌తో కలిసి అనిల్ సుంకర, రామబ్రహ్మం సుంకర నిర్మించిన ఈ చిత్రంలో సంయుక్త, సాక్షి వైద్య కథానాయికలుగా నటిస్తున్నారు. ఇప్పటికే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. జనవరి 14న ఈ చిత్రం థియేటర్లలోకి రానుంది. ఈ సందర్భంగా సంయుక్త విలేకరుల సమావేశంలో సినిమా విశేషాలు పంచుకున్నారు.**

**సంక్రాంతికి రావడం ఎలా అనిపిస్తుంది ?**
సంక్రాంతికి రావడం చాలా ఆనందంగా ఉంది. సంక్రాంతి చాలా పెద్ద పండుగ. సంక్రాంతికి వచ్చే ప్రతి సినిమాకి మంచి ఆదరణ ఉంటుంది. ఇది చాలా క్లీన్ కామెడీ ఎంటర్టైనర్. పండుగకి పర్ఫెక్ట్ మూవీ.

-డైరెక్టర్ గారు ఈ కథ చెప్పినప్పుడు నాకు చాలా నచ్చింది. వెరీ బ్యూటిఫుల్ స్టోరీ. నాకు కామెడీ సినిమా చేయడం చాలా ఇష్టం. షూటింగ్ కూడా చాలా ఫన్ గా ఉంటుంది.

**ఇందులో మీ క్యారెక్టర్ ఎలా ఉండబోతుంది?**
-ఇందులో నా క్యారెక్టర్ కి చాలా ఇంపార్టెన్స్ ఉంటుంది. ఇద్దరు హీరోయిన్స్ ఉన్నప్పుడు ఆడియన్స్ సహజంగా ట్రయాంగిల్ లవ్ స్టోరీ అనుకుంటారు. కానీ ఇది అలా కాదు. డైరెక్టర్ గారు చాలా యూనిక్ పాయింట్ తో ఈ కథ రాశారు. అది మీరు స్క్రీన్ మీద చూడాలి.

-డైరెక్టర్ గారు నాకు చాలా మంచి క్యారెక్టర్ ఇచ్చారు. ఇందులో చాలా మంచి సిచువేషన్ కామెడీ ఉంటుంది. ఈ సినిమాకి నేనే డబ్బింగ్ చెప్పాను. చాలా ఎంజాయ్ చేశాను.

-ఈ సినిమా సైన్ చేసినప్పుడు ఎంత ఎక్సైట్ మెంట్ వుందో, పూర్తయిన తర్వాత కూడా అదే ఎక్సైట్మెంట్ కలిగింది. డబ్బింగ్ లో సినిమా చూసా. చాలా అద్భుతంగా ఉంది.

**శర్వా గారితో నటించడం ఎలా అనిపించింది ?**
-శర్వానంద్ గారు చాలా అద్భుతమైన టైమింగ్ ఉన్న హీరో. చాలా సపోర్టివ్, హెల్ప్ ఫుల్ గా ఉంటారు. ఆయనతో పనిచేయడం చాలా మంచి ఎక్స్పీరియన్స్.

-ఇందులో నరేష్ గారు, సత్య గారి పాత్రలు కూడా అందరినీ అలరిస్తాయి.

**డైరెక్టర్ రామ్ అబ్బరాజు గురించి?**
-డైరెక్టర్ చాలా కూల్ గా ఉంటారు. ఇంత కాంపిటీషన్లో సినిమా వస్తున్న ఆయనకు ఎలాంటి ఒత్తిడి ఉండదు. ఎప్పుడు చాలా కాన్ఫిడెంట్ గా ఉంటారు. ఆయన కోపంలో ఉన్నట్లు ఎప్పుడు చూడలేదు. చాలా క్లారిటీ వున్న డైరెక్టర్.

**అనిల్ గారి నిర్మాణంలో పని చేయడం ఎలా అనిపించింది?**
-అనిల్ గారికి సినిమా అంటే చాలా పాషన్. సినిమాకి ఆయనే మెయిన్ పిల్లర్. అందర్నీ సపోర్ట్ చేస్తారు. ఆయన కోసం చాలా పెద్ద సక్సెస్ కావాలని కోరుకుంటు న్నాను.

**సాక్షి వైద్య గురించి?**
-మా మధ్య మంచి కాంబినేషన్ సీన్లు ఉన్నాయి. తనంటే నాకు చాలా గౌరవం. తను ప్రతి సీన్ కి ప్రిపేర్ అయ్యే విధానం చాలా బాగుంటుంది. చాలా హార్డ్ వర్క్ చేస్తుంది

**మీరు ఎలాంటి పాత్రలు చేయాలను కుంటారు?**
-ఇప్పుడు వరకు వైవిధ్యమైన పాత్రలు చేశాను. నా ప్రతి సినిమాకి వైవిధ్యం ఉంటుంది. నాకు అన్ని రకాల పాత్రలు చేయాలని ఉంటుంది. బయోపిక్స్ చేయాలని కూడా ఉంది. అలాగే కామెడీ క్యారెక్టర్స్ కూడా చేయాలనే ఉంది.

**2025 లో మీకు మంచి ఎక్స్పీరియన్స్ ఇచ్చిన సినిమా?**
-పూరి జగన్నాథ్ గారితో వర్క్ చేశాను. అది ఫెంటాస్టిక్ ఫిలిం. ఎంత చెప్పినా తక్కువే. యాక్టింగ్ షూటింగ్ ప్రాసెస్ ని చాలా ఎంజాయ్ చేశాను.

**మీరు ఉంటే సినిమా హిట్ అనే బ్రాండ్ వస్తుంది?**
-మనం ఆడియన్స్ కోసం సినిమా చేస్తాము. కంటెంట్ ఉంటే ఆడియన్స్ కచ్చితంగా చూస్తారు.

**సంక్రాంతి పండుగ ఎలా జరుపు కుంటారు?**
-ఎక్కడున్నా అక్కడ ప్రతి పండుగ జరుపుకోవడం అనేది నాకు అలవాటు. అందరూ కూడా మంచి పిండి వంటకాలు మా ఇంటికి పంపిస్తారని కోరుకుంటున్నాను (నవ్వుతూ).

బ్లాక్ గోల్డ్ ఎప్పుడు వస్తుంది?,
-ఫిబ్రవరిలో షూటింగ్ పూర్తి కావచ్చు. సినిమా చాలా బాగా వస్తోంది



# చెప్పారు..ఎలాంటి సీన్స్ తొలగించారు?

**-ఇందులో ఒక చిన్న ఎంటర్టైన్మెంట్ బ్లాక్ ని కట్ చేశాము. అది కథకి కాస్త అడ్డుపడుతోంది. అందుకే కట్ చేయడం చేయాల్సి వచ్చింది.**

**చిరంజీవి గారు ఈ సినిమాని అనుకున్న బడ్జెట్ లోనే చేశారని చెప్పారు కదా మీ ప్లానింగ్ ఎలా ఉంటుంది?**
-ప్రీ ప్రొడక్షన్, సినిమా జరుగుతున్నప్పుడు ఎక్కడ ఖర్చు పెట్టాలి ఎక్కడ తగ్గించుకోవాలి, వర్కింగ్ డేస్ ఎన్ని ఇవన్నీ కూడా ప్రొడ్యూసర్స్ కంటే నేనే ఎక్కువ కేర్ తీసుకుంటాను. ప్రతిరోజు బడ్జెట్ నాకు వాట్సాప్ లో వస్తూ ఉంటుంది. నేను సొంత ప్రొడ్యూసర్ లాగా ఫీల్ అయి సినిమా చేస్తుంటాను. ప్రొడ్యూసర్ తన లైఫ్ ని ఫణంగా పెట్టి సినిమా చేస్తారు. ఒక పది రూపాయలు సంపాదించకపోయిన పర్లేదు కానీ బయటకు వచ్చే సమయానికి సేఫ్ గా ఉండాలి. ప్రొడ్యూసర్ హ్యాపీగా ఉంటే చాలు. లక్కీగా నేను చేసిన నిర్మాతలు అందరికీ రిలీజ్ ముందు రిలీజ్ తర్వాత చాలా హ్యాపీ.



**చిరంజీవి గారితో వర్క్ చేయడం ఎలా అనిపించింది ?**
-నేను చిన్నప్పటి నుంచి చిరంజీవి గారి పాటలు కి డాన్స్ చేస్తూ పెరిగాను.ఆయన్ని డైరెక్ట్ చేస్తున్నప్పుడు నా ఫీలింగ్ ని మాటల్లో చెప్పలేను. ఒక్కసారిగా నా బాల్యంలోకి వెళ్ళిపోయాను. చిరంజీవి గారు వెంకటేష్ గారు అంటే నాకు చాలా గౌరవం. మా ముగ్గురు చాలా మంచి అనుబంధం ఉంది. చాలా పాజిటివ్ ఈ సినిమాని చేయడం జరిగింది. ఖచ్చితం చిరంజీవి గారు, వెంకటేష్ గారితో ఒక ఫుల్ లెంత్ సినిమా చేయడానికి ప్రయత్నిస్తాను.

**ఈ సినిమా, సంక్రాంతికి వస్తున్నాం సినిమాని బీట్ చేస్తుందని అనుకుంటున్నారా?**
-అది ప్రేక్షకులు డిసైడ్ చేయాలి. ఆ సినిమా కంటే అద్భుతంగా ఆడాలని నేను మనసారా కోరుకుంటున్నాను. అయితే సినిమాకి అన్ని వైపుల నుంచి వస్తున్న హైప్ చూస్తుంటే కచ్చితంగా ఒక పెద్ద ఓపెనింగ్ లాగా కనిపిస్తోంది. కచ్చితంగా ఇలాంటి సినిమా కోసం ఆడియన్స్ ఎదురుచూస్తున్నారు. సంక్రాంతి వస్తున్నాం సినిమాని ఇది బీట్ చేయాలని కోరుకుంటున్నాను.

**మీరు చేయబోయే కొత్త సినిమా గురించి?**
-ఇంకా ఏది అనుకోలేదు. నేను సినిమా తర్వాత ఎప్పుడు కూడా విశ్రాంతి తీసుకున్నది లేదు. ఈ సినిమా తర్వాత ఒక రెండు వారాలు రిలాక్స్ అవ్వాలని అనుకుంటున్నాను.

**నాగార్జున గారితో ఎప్పుడు సినిమా చేస్తున్నారు?**
-అందరూ అదే అడుగుతున్నారు. నేను కూడా అదే నేను అదే ఫీల్ అవుతున్నాను. ఆయనతో కూడా సినిమా చేయాలని కోరుకుంటున్నాను. ఆ సినిమా చేస్తే నలుగురు అగ్ర కథానాయకులతో సినిమా చేసిన రికార్డు నాకే ఉండిపోతుంది.

# సూపర్ స్టార్ మహేష్ బాబు లాంచ్ చేసిన అశ్విని దత్ ప్రజెంట్స్, జయ కృష్ణ ఘట్టమనేని, రాషా తడాని, అజయ్ భూపతి, పి కిరణ్, చందమామ కథలు 'శ్రీనివాస మంగాపురం' పవర్ ఫుల్ ఫస్ట్ లుక్

ఘట్టమనేని కుటుంబం నుంచి సరికొత్త స్టార్ తనదైన ముద్ర వేయడానికి సిద్ధంగా ఉన్నారు. సూపర్ స్టార్ కృష్ణ మనవడు జయ కృష్ణ ఘట్టమనేని సినిమాల్లోకి అడుగుపెడుతున్నారు. అతని మొదటి చిత్రం 'శ్రీనివాస మంగాపురం'కు RX 100, మంగళవారం లాంటి మరపురాని సినిమాని అందించిన అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నారు. ఈ చిత్రాన్ని వైజయంతి మూవీస్ అశ్విని దత్ సమర్పిస్తున్నారు. చందమామ కథలు బ్యానర్ పై పి. కిరణ్ నిర్మించారు. ఈ చిత్రం టైటిల్, ప్రీ-లుక్ పోస్టర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. ఈరోజు సూపర్ స్టార్ మహేష్ బాబు తన అన్న కొడుకైన జయ కృష్ణ తొలి చిత్రం పవర్ ఫుల్ ఫస్ట్ లుక్‌ను లాంచ్ చేశారు. ఫస్ట్ లుక్‌లో జయ కృష్ణ దుమ్ము దూళి ఎగసే రగ్గడ్ బ్యాక్ డ్రాప్ లో హై స్పీడ్‌లో బైక్ నడుపుతూ కనిపించారు. ఒక చేత్తో బైక్‌ను గట్టిగా పట్టుకుని, మరో చేత్తో



గన్ టార్గెట్ గా పెట్టిన విధానం హై-స్టేక్స్ చేజ్‌ను సూచిస్తోంది. చుట్టూ మోషన్ బ్లర్, అతని కళ్లలో కనిపించే ఫోకస్..మొత్తం లుక్‌కు పవర్, ఇంటెన్సిటీని యాడ్ చేస్తోంది. ఈ సినిమాను టీమ్ "డెబ్యూ ఆఫ్ ది ఇయర్ 2026"గా బ్రాండ్ చేస్తోంది. మొత్తంమీద ఫస్ట్ లుక్ ఒక గ్రిప్పింగ్, హై-ఆక్టేన్ యాక్షన్ డ్రామాని ప్రామిస్ చేస్తోంది. షూటింగ్ ప్రారంభానికి ముందు జయ కృష్ణ తన పాత్ర కోసం ఇంటెన్స్ ప్రిపరేషన్ చేశారు. ఈ చిత్రంలో బాలీవుడ్ నటి రాషా తడాని టాలీవుడ్ అరంగేట్రం చేస్తున్నారు. టాలీవుడ్‌లో అద్భుతమైన స్టార్ లాంచ్‌లకు చిరునామాగా నిలిచిన అశ్వినీ దత్, ఈసారి జయ కృష్ణ ఘట్టమనేని రూపంలో మరో కొత్త స్టార్‌ను పరిచయం చేస్తున్నారు. ఈ చిత్రానికి టాప్ టెక్నికల్ టీం పని చేస్తోంది. జివి ప్రకాష్ కుమార్ సంగీతం సమకూరుస్తుండగా, జయకృష్ణ ISC కెమెరామెన్‌గా వ్యవహరిస్తు న్నారు. మాధవ్ కుమార్ గుల్లపాటి ఎడిటర్. సాహి సురేష్ ప్రొడక్షన్ డిజైనర్. రియల్ సతీష్ ఫైట్ మాస్టర్.



# MBU, SVISలో 100% స్పోర్ట్స్ స్కాలర్‌షిప్‌లను ప్రకటించిన విష్ణు మంచు..

## భారతదేశ భవిష్యత్ ఒలింపియన్లను నిర్మించే దిశగా ముందడుగు

భారతదేశంలో క్రీడా ప్రతిభను పెంపొందించే లక్ష్యంతో మా (MAA-మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్) అధ్యక్షుడు, డైనమిక్ స్టార్ విష్ణు మంచు ఈరోజు (శనివారం) మోహన్ బాబు విశ్వవిద్యాలయం (MBU), శ్రీ విద్యానికేతన్ ఇంటర్నేషనల్ స్కూల్ (SVIS)లలో 100% స్పోర్ట్స్ స్కాలర్‌షిప్‌లను ప్రకటించారు. 2026-27 విద్యా సంవత్సరం నుండి ప్రారంభమయ్యే ఈ కార్యక్రమం అసాధారణ సామర్థ్యం ఉన్న యువ అథ్లెట్లకు పూర్తి మద్దతును అందించడం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ ప్రతిష్టాత్మక స్కాలర్‌షిప్ కార్యక్రమం మూడు ప్రధాన క్రీడా విభాగాలతో -క్రికెట్, బాస్కెట్‌బాల్, బ్యాడ్మింటన్ లతో ప్రారంభమవుతుంది. ఈ ప్రకటనతో ఎంపిక చేయబడిన విద్యార్థులు విద్యావేత్తలు, ప్రొఫెషనల్ కోచింగ్, పోషకాహారం, శిక్షణ సౌకర్యాలు, వసతిని కవర్ చేస్తూ పూర్తి మద్దతు పొందుతారు. ఈ సంస్థలు భారతదేశం, విదేశాల నుండి అగ్రశ్రేణి కోచ్‌లతో పని చేయనున్నాయి. అథ్లెట్లకు ప్రపంచ స్థాయి మార్గదర్శకత్వాన్ని నిర్ధారిస్తాయి. భారతదేశ క్రీడా భవిష్యత్తుకు గణనీయమైన రీతిలో దోహదపడే లోతైన ఆలోచన, వ్యక్తిగత కల నుండి ఈ మిషన్ ఉద్భవించిందని విష్ణు మంచు వెల్లడించారు. 2036 ఒలింపిక్స్‌కు ఆతిథ్యం ఇవ్వడానికి భారతదేశం సిద్ధమవుతూ ఆ సమయానికి ఎంబియు ఒలింపియన్లను తయారు చేయాలని విష్ణు మంచు భావిస్తున్నారు. ఈ దీర్ఘకాలిక ఆలోచనలో అట్టడుగు స్థాయి క్రీడలను అభివృద్ధి చేయడంలో, అర్హులైన యువతకు ప్రపంచవ్యాప్తంగా ప్రకాశించే వేదికను అందించడంలో ఆయన నిబద్ధతను ప్రతిబింబిస్తుంది. ఈ కార్యక్రమం గురించి ఆయన మాట్లాడుతూ .. 'ఆర్థిక అడ్డంకులు, మార్గదర్శకత్వం లేకపోవడం లేదా మౌలిక సదుపాయాల లేమి కారణంగా చాలా మంది ప్రతిభావంతులైన పిల్లలు అవకాశాలను కోల్పోతున్నారు. ఈ స్కాలర్‌షిప్ కార్యక్రమం అటువంటి అడ్డంకులన్నింటినీ తొలగించి, యువ అథ్లెట్లు అభివృద్ధి చెందగల నిర్మాణాత్మక పర్యావరణ వ్యవస్థను సృష్టించడానికి ఈ కార్యక్రమం రూపొందించబడింది' అని అన్నారు. ఆసక్తిగల అభ్యర్థులు, తల్లిదండ్రులు మరిన్ని వివరాల కోసం sports@mbu.asia వద్ద సంప్రదించవచ్చు.

# నారీనారీ నడుమ మురారీ వీడియో సాంగ్ విడుదల

**ఇద్దరు భామలతో కలిసి శర్వానంద్ ఈ సంక్రాంతికి సందడి చేయనున్నారు. ఆయన ప్రధానపాత్రలో రామ్ అబ్బరాజు తెరకెక్కించిన చిత్రం 'నారీ నారీ నడుమ మురారి' జనవరి 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ నేపథ్యంలో తాజాగా 'ఈ నారీ ఆ నారీ నడుమనే మురారి..' అంటూ సాగే వీడియో సాంగ్‌ను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పాటకు రామజోగయ్య శాస్త్రి లిరిక్స్ అందించగా.. అరవింద్ ఆలపించారు. ఈ సినిమాలో శర్వానంద్‌కు జోడిగా సంయుక్త, సాక్షి వైద్య కనిపించనున్నారు.**




# సంక్రాంతికి అమెజాన్‌లో దండోరా రిలీజ్

తెలంగాణ పల్లెటూరి నేపథ్యం, కుల వివక్ష వంటి సున్నితమైన సామాజిక అంశంతో తెరకెక్కిన 'దండోరా' చిత్రం ఇటీవల ప్రేక్షకుల ముందుకు వచ్చి మంచి విజయాన్ని అందుకున్న విషయం తెలిసిందే. ప్రమోషనల్ కంటెంట్‌తో మంచి బజ్ క్రియేట్ చేసిన ఈ సినిమాపై, విడుదలకి ముందు నటుడు శివాజీ చేసిన వ్యాఖ్యలు మరింత ఆసక్తిని పెంచాయి. అయితే థియేటర్‌లలో అలరించిన ఈ చిత్రం తాజాగా ఓటీటీలోకి రాబోతుంది. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియోలో ఈ చిత్రం జనవరి 14 నుంచి తెలుగుతో పాటు తమిళం, హిందీ, మలయాళం, కన్నడ భాషల్లో స్ట్రీమింగ్ కాబోతుంది. శివాజీ, నవదీప్, నందు, రవికృష్ణ, మనికా చిక్కాల, మౌనికా రెడ్డి, బిందు మాధవి, రాధ్య, అదితి భావరాజు తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించగా.. మురళీకాంత్ దర్శకత్వం వహించాడు. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తెలంగాణలోని తుళ్లూరు అనే గ్రామం చుట్టూ ఈ కథ తిరుగుతుంది. ఆ ఊరిలో కుల వివక్ష వేళ్లూనుకుపోయి ఉంటుంది. ఎంతలా అంటే, తక్కువ కులానికి చెందిన వారు మరణిస్తే వారి అంత్యక్రియలు కూడా ఊరికి దూరంగా, ఎవరికీ కనిపించని చోట నిర్వహించాల్సి ఉంటుంది. ఈ క్రమంలో అగ్ర కులానికి చెందిన రైతు శివాజీ (శివాజీ) హఠాత్తుగా మరణిస్తాడు. అయితే కొన్ని కారణాల వల్ల ఆయన శవాన్ని అగ్రకుల స్మశాన వాటికలో దహనం చేయడానికి వీల్లేదని ఆ కుల పెద్దలు అడ్డుతగులుతారు. దీంతో తన తండ్రికి గౌరవప్రదమైన అంత్యక్రియలు నిర్వహించాలని కొడుకు విష్ణు (నందు), కూతురు సుజాత (మనికా చిక్కాల), ఊరి సర్పంచ్ (నవదీప్) కలిసి పోరాటం మొదలుపెడతారు. అయితే సొంత కులమే శివాజీని ఎందుకు వెలివేసింది? తక్కువ కులానికి చెందిన రవి (రవికృష్ణ) హత్యకు, ఈ కుల రాజకీయాలకు సంబంధం ఏంటి? వేశ్య శ్రీలత (బిందుమాధవి) పాత్ర శివాజీ జీవితాన్ని ఎలా మార్చింది? చివరికి శివాజీ అంత్యక్రియలు సజావుగా సాగాయా లేదా? అనేదే మిగతా కథ.




Editor, Printed, Published and Owned by Sudheer Kumar, Printed at Ratna Graphics , # 2-3-703/7, Thirumala Nagar Colony, Opposite : Police Line , Amberpet, Hyderabad-500013, Published At H.NO. 6-3-553/G2, ClassicCourt Anexa, opp: NKM Grand, Erramanzil Colony, Somajiguda, Hyderabad-500038, T.S. E-Mail: info.southindiatimes@gmail.com. ,Contact :9000657700. RNI NO. APTEL/2012/46756